మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :187 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 9-10-2026 పేజీలు 15 వేల 5/-

తప్పిస్తారా..

తప్పుకొంటారా!?

జ్ఞానేశ్‌ను తప్పించకపోతే ప్రజలే మిమ్మల్ని తప్పిస్తారు

'ఓట్ బచావో.. దేశ్ బచావో'లో ప్రధాని మోదీకి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక



న్యూఢిల్లీ, అక్టోబరు 8 మీడియా టుడే

"ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు ఇకపై బీజేపీ ప్రభుత్వాన్ని ఎంతమాత్రం రక్షించలేవు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెంటనే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తప్పించాలి. లేకపోతే, ప్రధాని మోదీ తన గద్దెను ఖాళీ చేయాలి. అలా చేయకపోతే ప్రజలే ఆయనను గద్దె దించుతారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని దొడ్డిదారిన అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ఉద్యమంలో భాగంగా విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేతలు ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, ఇండియా కూటమి నేతలు గురువారం మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అందులో పాల్గొన్న సీఎం రేవంత్.. రాజ్‌ఘాట్ వద్ద నివాళుల అనంతరం విలేకరులతో మాట్లాడారు. 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ఉద్యమం కాంగ్రెస్ పార్టీ కోసమో, ఇండియా కూటమి కోసమో కాదని, దేశంలోని సామాన్యుల హక్కుల పరిరక్షణ ఉద్యమమని చెప్పారు. "2014లో మోదీ ప్రధాని అయినప్పుడు దేశంలో 81 కోట్ల ఓట్లు ఉన్నాయి. 2019 నాటికి 91 కోట్లకు, 2024 నాటికి 97 కోట్లకు చేరాయి. కానీ, 2029 ఎన్నికలనాటికి ఏకంగా 13 కోట్ల ఓట్లు తొలగిస్తున్నారు. జనాభా పెరిగితే ఓట్లు పెరగాలి. కానీ, ఇలా తగ్గించడం ఏమిటి?" అని నిలదీశారు. ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించుకున్నామని, ప్రజల సగటు ఆయుర్దాయం పెరిగిందని, అయినా, దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఓట్లు ఎందుకు తగ్గాయో ప్రధాని మోదీ దేశ ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే వారి ఓట్లను టార్గెట్ చేసి తొలగిస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ వాట్సాప్, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నవారే వారి లక్ష్యమని మండిపడ్డారు. కేవలం మోదీజీకి అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ఓటు హక్కు ఉండేలా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.

ఓటు హక్కును గుంజుకునే కుట్ర

సంపన్నులు, పేదలనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని, ఇప్పటి వరకూ ఎన్నిసార్లు 'సర్' జరిగినా పేదల ఓట్లకు ముప్పు కలగలేదని, ఇప్పుడు అణగారిన వర్గాల నుంచి ఓటు హక్కును గుంజుకునేందుకు ప్రధాని మోదీ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. "ఎన్నికల సంఘం తప్పులను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులతో దాడులు చేయించడం, ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన నేతలను ఎన్నికల సంఘం కలవకపోవడం వెనక పెద్ద కుట్ర దాగి ఉంది. కులం, మతం, ప్రాంతం, భాషల పేరుతో దేశ ప్రజలను విభజించి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఓటు ఉన్న వాళ్లు, లేనివాళ్లు అనే రెండు వర్గాలుగా దేశ ప్రజలను విభజిస్తున్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్నవాళ్లు ఒకవైపు, వ్యతిరేకంగా ఉన్న పేదలు మరో వైపు అన్నట్లు పరిస్థితులను మోదీ, జ్ఞానేష్ కుమార్ మార్చారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చే దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, మైనారిటీ ఓటర్లను లక్ష్యంగా చేసుకొని తొలగిస్తున్నారని ఆరోపించారు.

గోదారి-కావేరిని

కలపండి!

ప్రధానికి చంద్రబాబు అభ్యర్థన

పుష్కరాలకు ప్రత్యేక నిధులివ్వండి

మౌలిక వసతుల ప్రాజెక్టులకు సహకరించండి

విశాఖకు మెట్రో రైలు ఇవ్వండి

పాతికేళ్ల పాలనా ప్రస్థానంపై శుభాకాంక్షలు

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ

పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు



న్యూఢిల్లీ, అక్టోబరు 8 : మీడియా టుడే

గోదావరి-కావేరి నదుల అనుసంధానానికి కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్రం చొరవ, రాష్ట్రాల సమన్వయంతో ఈ నదుల అనుసంధానం జరిగితే దక్షిణాదిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సమృద్ధిగా నీరు అందుతుందన్నారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ప్రధాని నివాసంలో ఆయనతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రాభివృద్ధికి చెందిన వివిధ కీలక ప్రాజెక్టులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వ్యవసాయ, నీటిపారుదల వంటి అంశాలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు తాజా నివేదికతో పాటు గోదావరి- కావేరి నదుల అనుసంధానం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రధానికి సీఎం వివరించారు. దేశవ్యాప్తంగా రహదారుల నెట్‌వర్క్, పవర్‌గ్రిడ్ వంటివి ఎన్‌డీఏ ప్రభుత్వాల హయాంలోనే జరిగాయని.. ఇప్పుడు నదుల అనుసంధాన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తే వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు రాష్ట్రంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, పుష్కరాల కోసం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా... దేశ విదేశాల నుంచి సైతం గోదావరి పుష్కరాలకు భక్తులు తరలి వస్తారని సీఎం వివరించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్ర సహకారం అందించాలని ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతిలో చేపడుతున్న ఔటర్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై ప్రధాని మోదీతో చర్చించారు. విశాఖ మెట్రోను మంజూరు చేయాలని కోరారు. బీచ్ రోడ్డు నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్రంలో అందరికీ అభివృద్ధి ఫలాలు సమానంగా అందేలా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ గురించి ప్రధానికి తెలిపారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు. కరువు నష్టాన్ని తగ్గించేందుకు రాష్ట్రప్రభుత్వ పరంగా తీసుకుంటున్న చర్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల మదనపల్లె కేంద్రంగా ప్రారంభించిన గ్లోబల్ హార్టికల్చర్ హబ్ లక్ష్యాలను కూడా వివరించారు. అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని తెలిపారు.

అరెస్ట్ అధికారాలకు కత్తెర

రిఫండ్స్, రిజిస్ట్రేషన్లు మరింత సులభం జీఎస్‌టీ ప్రక్రియలో కీలక సంస్కరణలు

రేట్లు మాత్రం యథాతథం బకాయిలు రూ.10,000 మించితేనే డిమాండ్ నోటీసులు

న్యూఢిల్లీ: సేవల పన్ను (జీఎస్‌టీ) ప్రక్రియ మరింత సులభం కానుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన గురువారం జరిగిన జీఎస్‌టీ మండలి 57వ సమావేశం అనేక సంస్కరణలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని సీతారామన్ చెప్పారు. ఈ సమావేశంలో వినియోగదారులకు మేలు చేసే ఎలాంటి పన్ను కోత నిర్ణయాలను జీఎస్‌టీ మండలి తీసుకోలేదు. అయితే కంపెనీలకు మేలు చేసే అనేక నిర్ణయాలకు మాత్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.10,000 లోపు పన్ను బకాయిలకు ఇక పన్ను డిమాండ్ నోటీసులు జారీ చేయకూడదని నిర్ణయించింది. ప్రాసిక్యూషన్ పన్ను బకాయిల పరిమితినీ ప్రస్తుత రూ.కోటి నుంచి రూ.5 కోట్లకు పెంచేందుకు ఆమోదం తెలిపింది. అలాగే జీఎస్‌టీ అధికారులు చేసే అరెస్టుల అధికారాలకు చెక్ పెడుతూ జీఎస్‌టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఐటీసీ విస్తరణ: ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పరిమితిని మరింత విస్తృతం చేసేందుకు జీఎ?సటీ మండలి ఆమోదం తెలిపింది. ఉద్యోగుల ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై చెల్లించే ప్రీమియంపై ఐటీసీ క్లెయిమ్ చేసుకునేందుకు కంపెనీలను అనుమతించాలని నిర్ణయించింది. దీంతో కంపెనీలు తమ ఉద్యోగుల ఆరోగ్య, జీవిత బీమాలపై మరింతగా దృష్టి పెడతాయని భావిస్తున్నారు. టెలికాం టవర్ల ఏర్పా టు కోసం చేసే ఖర్చుల పైనా టెలికాం కంపెనీలకు ఇక ఐటీసీ లభించనుంది. కాలం తీరిన ఉత్పత్తుల నిల్వల రైటాఫ్ మీద కూడా కంపెనీలు ఐటీసీ క్లెయిమ్ చేసుకోవచ్చని నిర్మల సీతారామన్ చెప్పారు.

ఇరాన్ యుద్ధం త్వరలో ముగుస్తుంది: ట్రంప్

యుద్ధం ముగిస్తే చమురు ధరలు భారీగా తగ్గుతాయని వెల్లడి

ఇరాన్‌కు అణ్వాయుధాలు దక్కకుండా అడ్డుకుంటామని స్పష్టం

ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని ప్రకటన

శాన్ ఆంటోనియో, అక్టోబర్ 8 మీడియా టుడే


ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం త్వరలోనే ముగిసే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. యుద్ధం ముగిసిన వెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఇరాన్ అణ్వాయుధాన్ని పొందకుండా అడ్డుకోవడమే అమెరికా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

త్వరలో యుద్ధానికి ముగింపు

టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియోలో జరిగిన రిపబ్లికన్ పార్టీ ప్రచార సభలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణు కార్యక్రమం వల్ల ఏర్పడిన ముప్పును ఎదుర్కొనేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలను ఆయన సమర్థించారు. సైనిక చర్యలు త్వరలోనే ముగిసే అవకాశం ఉందన్న సంకేతాలు ఇచ్చారు. ఇరాన్‌తో యుద్ధం నుంచి త్వరలోనే బయటకు వస్తామని, అనంతరం చమురు ధరలు గణనీయంగా తగ్గుతాయని ట్రంప్ అన్నారు. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగినప్పటికీ, తాము ముందుగా ఊహించిన స్థాయిలో పెరగలేదని పేర్కొన్నారు.

అణ్వాయుధంపై స్పష్టత

అమెరికా గత ప్రభుత్వాలు ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడంలో విఫలమయ్యాయని ట్రంప్ విమర్శించారు. ఈ సమస్యను చాలా ఏళ్ల క్రితమే పరిష్కరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధం దక్కకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఇరాన్‌తో ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. తన ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ ఈ చర్చల్లో పాల్గొంటున్నారని చెప్పారు. అయితే యుద్ధాన్ని ముగించాలనే తొందరలో ఏదో ఒక ఒప్పందానికి అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్ స్పష్టం చేశారు.



బస్సులపై రష్యా దాడి..


33 మంది మృతి

క్రామటోర్స్క్‌లో రెండు ప్రయాణికుల బస్సులు ధ్వంసం

మరో 18 మందికి గాయాలు

ఘటనను ఖండించిన ఉక్రెయిన్ అధికారులు

క్రామటోర్స్క్, మీడియా టుడే



ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్న వేళ తూర్పు ఉక్రెయిన్‌లోని క్రామటోర్స్క్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న రెండు బస్సులను లక్ష్యంగా చేసుకుని గురువారం జరిగిన దాడిలో కనీసం 33 మంది మృతి చెందారు. మరో 18 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

గైడెడ్ బాంబుతో దాడి

రష్యా నియంత్రణలో లేని తూర్పు ఉక్రెయిన్‌లోని కీలక నగరాల్లో క్రామటోర్స్క్ ఒకటి. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంపై రష్యా దాడులు పెరిగాయని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులు రోడ్డుపై ఉన్న సమయంలో దాడి జరగడంతో అవి తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక దర్యాప్తులో గైడెడ్ బాంబును ఉపయోగించినట్లు తేలిందని అధికారులు తెలిపారు.

తీవ్రంగా ఖండించిన ఉక్రెయిన్

ప్రయాణికులతో ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకోవడాన్ని డొనెట్స్క్ ప్రాంత గవర్నర్ వాదిమ్ ఫిలాష్కిన్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడి ద్వారా సాధారణ పౌరులను రష్యా లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ కూడా ఘటనపై తీవ్రంగా స్పందించారు. కాగా, ఈ దాడికి ఒక రోజు ముందు ఉత్తర ఉక్రెయిన్‌లోని ప్రిలుకీ నగరంలోనూ రష్యా దాడి జరిగింది.

సీఈసీ రాజీనామా చేయాల్సిందే: ఇండీ కూటమి

- రాజ్‌ఘాట్ వద్ద గాంధీకి నివాళులర్పించిన ప్రతిపక్ష నేతలు

- ఓటర్ల జాబితా అంశంపై కేంద్రంపై విమర్శలు

- పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ స్పష్టం

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: మీడియా టుడే

ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఇండీ కూటమి నేతలు ఢిల్లీలో ఆందోళనలను కొనసాగించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఉభయ సభలకు చెందిన దాదాపు 300 మంది ఎంపీలు రాజ్‌ఘాట్‌కు చేరుకుని జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. గాంధీజీ ఆశీస్సులతో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని నేతలు ప్రకటించారు. కన్నాట్ ప్లేస్ ప్రాంతం నుంచి రాజ్‌ఘాట్ వరకు ర్యాలీగా చేరుకున్న ఇండీ కూటమి నేతలు కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన అంశంలో పారదర్శకత లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దేశంలో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతిపక్షాలు పోరాడుతున్నాయని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు సాధించిన ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలకు సంబంధించిన వివాదాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రతిపక్షాల నిరసన కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద, జంతర్ మంతర్ వద్ద తమ ఆందోళనలను అడ్డుకున్నారని విమర్శించారు. దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియపై ప్రతిపక్షాలు వరుసగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. కోట్ల సంఖ్యలో ఓట్లు తొలగించబడ్డాయనే ఆరోపణలను ఇండీ కూటమి నేతలు ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండాలని, ప్రతి అర్హుడైన పౌరుడి ఓటు హక్కు రక్షించబడాలని డిమాండ్ చేస్తున్నారు. రాజ్‌ఘాట్ కార్యక్రమం అనంతరం శుక్రవారం ఢిల్లీలో మరింత భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇండీ కూటమి నేతలు ప్రకటించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ అంశాలపై దేశవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాల వివాదం పరిష్కారమయ్యే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



తెలుగు రాష్ట్రాలకు చెందిన 25 మంది పురుషులు రష్యా సైన్యంలోకి ఎలా చిక్కుకున్నారు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 08:
ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఆశ చూపడంతో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కనీసం 25 మంది పురుషులు రష్యాకు వెళ్లారు. కానీ తమ బంధువులను రష్యన్ సైన్యంలో చేర్చుకున్నట్లు కుటుంబ సభ్యులకు తర్వాత తెలిసింది. రిక్రూట్‌మెంట్ (ఉద్యోగ నియామక) ప్రక్రియ ఎలా సాగింది?ఉద్యోగ ఎంపికల ప్రయాణం ఎలా జరిగింది అంటే

వారు పౌర ఉద్యోగాల (సివిల్ ఉద్యోగాల) ఆశతో రష్యాకు ప్రయాణమయ్యారు

వీరిలో చాలామంది గల్ఫ్ నుండి తిరిగి వచ్చి, భారతదేశానికి వచ్చాక ఉపాధి కోసం చూస్తున్నవారే. రిక్రూట్‌మెంట్ ఏజెంట్లు వారికి వంట, ఫ్యాక్టరీలు, ప్యాకింగ్ వంటి రంగాలలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పినట్లు సమాచారం.వీరిలో ఒకరు ఎల్లారెడ్డిపేట మండలం, నారాయణపూర్ గ్రామానికి చెందిన దొమ్మటి కిషన్. కిషన్ స్వదేశానికి తిరిగి రాకముందు దాదాపు 15 ఏళ్లపాటు బ్రాయిన్‌లో పనిచేశాడు.అతనికి రష్యాలో వంటవాడి ఉద్యోగం ఇస్తామని చెప్పి, వీసా ఖర్చుల కోసం ?2.5 లక్షలు చెల్లించారని అతని భార్య రక్షిత తెలిపారు. కుటుంబసభ్యులు తెలిపిన సమాచారం ప్రకారం, వారు భారతదేశం విడిచి వెళ్ళినప్పుడు సైన్యంలో చేరతారని ఊహించలేదు.రష్యాకు చేరుకున్న తర్వాత కిషన్ మరియు మరో ఇద్దరికి వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం వారిని రష్యా సైన్యంలోకి తీసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆ తర్వాత, ఆ వ్యక్తులను రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన ప్రాంతాలలో మోహరిస్తున్నారని వారి కుటుంబాలకు తెలిసింది.కిషన్ కుటుంబంతో పంచుకున్న ఒక ఫోటోలో, అతను మరియు ముక్కెర రాజ్‌కుమార్ ఉక్రెయిన్ సరిహద్దు సమీపంలో తుపాకులు పట్టుకుని కనిపించినట్లు సమాచారం.

బాధితుల కుటుంబాలు ఇప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతున్నాయి

ఇప్పటివరకు గుర్తించిన వారిలో దొమ్మటి కిషన్, ముక్కెర రాజ్‌కుమార్, వంగల కోటేశ్వరరావు, సుప్పన్ స్వామి, పోతరాజు విజయ్ కృష్ణ, గుజ్జు జగబంధు మరియు మాణిక్యాల నరేష్ ఉన్నారు.తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన సుమారు 25 మందిని గుర్తించినట్లు కుటుంబ సభ్యులు మరియు స్థానిక కార్యకర్తలు చెబుతున్నారు; అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనే మరికొంతమంది భారతీయులు చిక్కుకుని ఉండవచ్చని వారు ఆందోళన చెందుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధ ప్రాంతంలో బాంబు దాడుల వల్ల కిషన్ ప్రమాదంలో ఉన్నారని రక్షిత పేర్కొన్నారు, అలాగే అతన్ని తిరిగి రప్పించాలని విదేశీ వ్యవహారాల శాఖకు విజ్ఞప్తి చేశారు.“నా భర్తను భారతదేశానికి తిరిగి తీసుకురావాలి,” అని ఆమె అన్నారు.

రిక్రూట్‌మెంట్ ఏజెంట్‌పై పోలీసు కేసు

సిరిసిల్లకు చెందిన ‘ఆదిత్య మ్యాన్‌పవర్’ ఏజెంట్‌గా ఫిర్యాదులో పేర్కొన్న దర్శం శ్రీనివాస్‌పై ఎల్లారెడ్డిపేట పోలీసులు అక్టోబర్ 5న కేసు నమోదు చేశారు.భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 318(4) మరియు ఇమ్మిగ్రేషన్ చట్టంలోని సెక్షన్లు 16, 24 కింద ఈ కేసు నమోదైంది.పౌర ఉద్యోగం ఆశించి భారతదేశం విడిచిన వ్యక్తులు రష్యాలో సైనిక సేవలో ఎలా చేరారన్నదే ఆ కుటుంబాలను వేధిస్తున్న ప్రధాన ప్రశ్న.

మానసిక ఆరోగ్య దినోత్సవం -- 2026 సందర్భంగా అవగాహన కార్యక్రమం

గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు అక్టోబర్ 08

జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో “మానసిక ఆరోగ్య దినోత్సవం -- 2026” ను పురస్కరించుకొని నాల్సా (మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం) పథకం,2024కు అనుగుణంగా మానసిక ఆరోగ్యం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల హక్కులు,వారికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలపై అవగాహన కార్యక్రమం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గద్వాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జోగులాంబ గద్వాల కార్యదర్శి శ్రీమతి జి. నిష్కా పాత్రుడు ముఖ్య అతిథిగా, వక్తగా హాజరై, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యత, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల సమాజం చూపాల్సిన బాధ్యత, వారి హక్కులు వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు.మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు కూడా సమాన హక్కులు కలిగిన పౌరులేనని, వారి పట్ల వివక్ష చూపకుండా గౌరవంతో, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో ఉచిత న్యాయ సహాయం పొందేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని వివరించారు. అదేవిధంగాచూూూూ (మానసిక అనారోగ్యం, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తుల కోసం) పథకం, 2024 యొక్క ఉద్దేశ్యాలు, మానసిక అనారోగ్యంతో మేధోపరమైన వైకల్యాలతో బాధపడుతున్న వ్యక్తులకు న్యాయ సేవలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాలు న్యాయ అవగాహన కల్పించడం వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై ఉన్న అపోహలను తొలగించడం, మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన వైద్య సహాయం పొందడం, మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల సానుభూతి, గౌరవం సహకారంతో వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి



సూపరింటెండెంట్ డా. ఝాన్సీ,జూ రూరల్ మెడికల్ ఆఫీసర్ డా. వెంకట్ దాస్, డా. మాలకొండయ్య, సైకియాట్రిస్టులు ,డా. హేమలత,డా. ప్రదీప్ కుమార్ ,నర్సులు, ఆసుపత్రిలోని రోగులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వేటగాళ్ల నుంచి రక్షకులుగా మారుస్తున్న అటవీ శాఖ

అటవీ--వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట.- వన్యప్రాణుల రక్షణకు ప్రత్యేక చర్యలు -ఏటూరునాగారం FRO రెహమాన్



ములుగు జిల్లా ఏటూరునాగారం అక్టోబర్08(మీడియా టుడే)
అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు చురుకైన భాగస్వామ్యం కావాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ములుగు జిల్లా విస్తారమైన అటవీ ప్రాంతానికి ప్రసిద్ధి చెందిందని, జిల్లాలో సుమారు 87 శాతం మేర అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో ములుగును అడవుల జిల్లాగా పిలవడం సముచితమని అధికారులు తెలిపారు. అడవుల కారణంగానే ఈ ప్రాంతంలో ప్రకృతి సమతుల్యత, వర్షపాతం, సహజ సౌందర్యం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.అటవీ సంపద, సహజవనరులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిన ప్రాంతంగా ఏటూరునాగారం ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. గిరిజన కుంభమేళా, పర్యాటక ప్రాంతాలు వన్యప్రాణుల అభయారణ్యాలు, సహజ సౌందర్యం కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తున్నారని పేర్కొన్నారు.

అక్రమ అటవీ ఆక్రమణలపై చర్యలు

గత కొంతకాలంగా అటవీ ప్రాంతాల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను గుర్తించి అటవీశాఖ చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. సుమారు 20,050 హెక్టార్ల మేర నష్టపోయిన అటవీ భూములను తిరిగి అటవీశాఖ ఆధీనంలోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు వివరించారు.అటవీ భూముల సంరక్షణలో భాగంగా కందకాలు తవ్వడం, రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని, రానున్న కాలంలో సుమారు 650 హెక్టార్లలో అటవీకరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అడవులు క్రమంగా వెనక్కి వెళ్లకుండా వాటి విస్తీర్ణాన్ని పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

వేటగాళ్ల నుంచి రక్షకులుగా మార్పు

వన్యప్రాణులను వేటాడటం నేరమనే విషయంపై స్థానిక ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేటకు ఉపయోగించే పరికరాలు, పనిముట్లను స్వాధీనం చేసుకునే చర్యలతో పాటు వేటగాళ్లకు అవగాహన కల్పించి వారిని వన్యప్రాణుల సంరక్షకులుగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.గత సంవత్సరంతో పోలిస్తే వేటకు సంబంధించిన పరికరాలు గణనీయంగా తగ్గాయని, దీనికి ప్రజలు, మీడియా అందించిన సహకారం ప్రధాన కారణమని అధికారులు పేర్కొన్నారు. రానున్న వన్యప్రాణుల వారోత్సవాల నాటికి వేటకు సంబంధించిన పరికరాలు పూర్తిగా కనిపించని స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

అభయారణ్యాలు, అటవీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు.చెరువులు, కుంటలు, వాగులు, వంకల్లో వన్యప్రాణులకు అవసరమైన నీటి వనరుల సంరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అడవుల్లో ఆహారం, నీరు, సహజ వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు వన్యప్రాణుల రక్షణకు రహదారులపై ప్రత్యేక చర్యలువన్యప్రాణులు రహదారులు దాటే ప్రాంతాల్లో వాహన ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. వాహనదారులకు ముందుగానే వన్యప్రాణుల సంచారం గురించి తెలిసేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కమలాపురం రోడ్డు నుంచి పెద్ద వెంకటాపూర్ వరకు, అలాగే ఏటూరునాగారం అభయారణ్య పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు అవసరమైన చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు

.వన్యప్రాణులపై అవగాహన అవసరం

అడవుల్లో అనేక రకాల వన్యప్రాణులు, పక్షులు, అరుదైన జీవజాతులు ఉన్నాయని అధికారులు తెలిపారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం, ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పక్షులు, వన్యప్రాణులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు పక్షులు, వన్యప్రాణులు, ఔషధ మొక్కలు, సహజ వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు

.ప్రజలు, మీడియాకు కృతజ్ఞతలు

అటవీ సంరక్షణ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అందిస్తున్న సహకారం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. అటవీశాఖ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.అడవులు, వన్యప్రాణుల సంరక్షణ ఒక్క అటవీశాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు--అధికారులు--మీడియా– ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసినప్పుడే అటవీ సంపదను భవిష్యత్ తరాలకు అందించగలమని అధికారులు స్పష్టం చేశారూ.సమాజం రెడీగా ఉంటే చెప్పండి మేము ముందుంటా వాళ్ళు విసిరి బాణానికి మేము ముందు ఉంటాం. మా దేహం మొక్కలైనా పర్వాలేదు అడవి ని ముక్కలు కాకుండా ప్రజల సహకారం కావాలి.పూర్తిగా అడవి కాపాడుకుందాం అన్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

‘మీ ప్రమాణం’ యాప్ ద్వారా ఉద్యోగుల హాజరు నమోదు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి

ములుగు జిల్లా అక్టోబర్08(మీడియా టుడే)
ప్రభుత్వ ఉద్యోగుల సమయపాలన, పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన ‘మీ ప్రమాణం’ యాప్ ద్వారా అధికారులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి సూచించారు.గురువారం సమీక్షిత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ‘మీ ప్రమాణం’ యాప్ వినియోగంపై వివిధ శాఖల నోడల్ అధికారులు, ఉద్యోగులకు జిల్లా అదనపు కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్‌లో నమోదు, వినియోగించే విధానం, ముఖగుర్తింపు ద్వారా హాజరు నమోదు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా ప్రజలకు అందించేందుకు ఉద్యోగుల సమయపాలన కీలకమని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు యాప్ వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రెగ్యులర్, కాంట్రాక్టు, పొరుగు సేవల ఉద్యోగుల వివరాల నమోదును సంబంధిత శాఖల నోడల్ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఉద్యోగులు తమ చరవాణిలోని ‘మీ ప్రమాణం’ యాప్ ద్వారా ముఖగుర్తింపుతో హాజరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగి గుర్తింపుతో పాటు హాజరు నమోదు చేసే ప్రదేశాన్ని ధ్రువీకరించే సదుపాయం ఈ యాప్‌లో ఉందని వివరించారు. కార్యాలయానికి వచ్చినప్పుడు, విధులు ముగించుకుని వెళ్లేటప్పుడు నిర్దేశిత విధానం ప్రకారం హాజరు నమోదు చేయాలని సూచించారు.ముఖగుర్తింపు, కార్యాలయ స్థాన నిర్ధారణ ద్వారా ఇతరుల తరపున హాజరు నమోదు చేయడాన్ని నివారించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని తెలిపారు. శాఖాధిపతులు తమ పరిధిలోని ఉద్యోగుల హాజరు వివరాలను పర్యవేక్షించేందుకు, హాజరు నివేదికలను పరిశీలించేందుకు యాప్‌లో సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు కార్యాలయ వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలను సకాలంలో అందించాలని సూచించారు.యాప్‌లో ఉద్యోగుల పేర్లు, ఉద్యోగ గుర్తింపు సంఖ్యలు, శాఖ, హోదా, చరవాణి సంఖ్య తదితర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. నమోదు, ముఖగుర్తింపు, హాజరు నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత నోడల్



అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం ‘మీ ప్రమాణం’ యాప్ జిల్లా నోడల్ అధికారి, ఈడీఎం దేవేందర్‌ను సంప్రదించాలని తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన సాంకేతిక బృందం ప్రతినిధులు యాప్‌లో నమోదు చేసుకునే విధానం, ముఖగుర్తింపు ద్వారా హాజరు నమోదు, కార్యాలయ స్థాన నిర్ధారణ తదితర అంశాలను వివరించి ఉద్యోగుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఐటీడీఏ ఎస్‌డీసీ ప్రతాప్, ‘మీ ప్రమాణం’ యాప్ నోడల్ అధికారి ఈడీఎం దేవేందర్, హైదరాబాద్ సాంకేతిక బృందం ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్మా మండల నూతన కమిటీ ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08: రామన్నపేట,ప్రతినిధి



ట్రస్మా (తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రామన్నపేట మండల నూతన కమిటిని గురువారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకుర్ల వెంకటేశం సమక్షంలో జరిగిన సమావేశంలో మండల కమిటీ గౌరవ సలహాదారులు గా తిరుగుడు మల్లికార్జున్ (వివేకానంద స్కూల్), గౌరవాధ్యక్షులు గంగుల నరేందర్ రెడ్డి (క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్), కమిటి ప్రెసిడెంట్ జె ఎస్ మార్టిన్ (మదర్ థెరీసా స్కూల్), వర్కింగ్ ప్రెసిడెంట్ కనకాచారి (చైతన్య విద్యాలయం, ఇంద్రపాలనగరం), ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నాగరాజు (నాగార్జున స్కూల్), కోశాధికారి కె. శ్రీధర్ (పల్లవి స్కూల్) ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో, పూల మాలలతో సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మెరుగు మధు, జిల్లా నాయకులు మిర్యాల దుర్గా ప్రసాద్, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 08:
రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కాప్రా మున్సిపల్ ఆఫీస్ (కాప్రా సర్కిల్ ఆఫీస్)లో డీసీ నిత్యానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యమైన సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.డిప్యూటీ కమిషనర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాచారం డివిజన్ కి చెందిన అన్ని స్థాయిల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు మరియు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన సన్నాహకాలు, క్షేత్రస్థాయి సమన్వయం, ఓటర్లతో సంప్రదింపులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించారు.గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలు మరియు అభిప్రాయాలను తెలుసుకుని సంబంధిత అంశాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో అన్ని స్థాయిల పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

- సర్పంచ్‌లు ప్రతిపాదించిన ఇళ్లను ఫార్వర్డ్ చేయకపోవడంపై ఎంపీడీవోను నిలదీత


తామూర్ అక్టోబర్ 08 మీడియా టుడే
జిల్లా ప్రతినిధి



మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, దరఖాస్తుల ఫార్వర్డ్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో శ్రీధర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు సిఫారసు చేసిన అర్హులైన లబ్ధిదారుల దరఖాస్తులను ఎందుకు ముందుకు పంపడం లేదని ఎంపీడీవోను ప్రశ్నించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుండలిక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, పార్టీకి చెందిన సర్పంచ్‌లు గుర్తించిన అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుంటే, దరఖాస్తులు కార్యాలయ స్థాయిలో పెండింగ్‌లో ఉండటం సరికాదన్నారు. సర్పంచ్‌లు ప్రతిపాదించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన లబ్ధిదారుల వివరాలను వెంటనే ఉన్నతాధికారులకు ఫార్వర్డ్ చేయాలని కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హత ఉన్న ఒక్క లబ్ధిదారుడికి కూడా అన్యాయం జరగకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు.

సైదాపూర్ మండలంలో రాయికల్ గ్రామం క్షుద్ర పూజలు కలకలం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 8



సైదాపూర్ మండల కేంద్రంలోని రాయికల్ గ్రామంలో క్షుద్ర పూజలు జరిగిన ఘటన కలకలం రేపుతుంది టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో సైన్స్ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న కొన్ని మూడో నమ్మకాలు మాత్రం ప్రజలను వెంటాడుతూనే ఉన్నాయి. క్షుద్ర పూజలు పేరుతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి అవుతున్నారు ఇలాంటి సంఘటనలు నిత్యం ఎక్కడో ఒకచోట వెలుగులోకి వస్తున్నాయి. సైదాపూర్ మండల కేంద్రంలోని రాయికల్ గ్రామంలో చోటు చేసుకుంది. బుధవారం రాత్రి సమయంలో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. ఆ గ్రామానికి చెందిన ఈదులకంటి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి కిరాయికి ఉంటూ చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు ఉదయం నిద్రలేచి బయటకు రాగానే తన కాలుకు ఏదో తగలడంతో కిందకి చూడగా క్షుద్ర పూజలు ఆనవాలు ఉండడంతో అవకాయి స్థానికులకు పిలిచి చూపించగా అందరూ ఇదే విషయం గురించి చర్చించుకోగా గ్రామంలో కలకలం రేగింది. పసుపు,కుంకుమ, నిమ్మకాయలు, జీడిగింజలు, కోడి, కర్ర బొమ్మ, ఎర్రటి వస్త్రాలు, యంత్ర తంత్రాలతో చేసిన ఆనవాళ్లు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనల కు గురవుతున్నారు. అర్ధరాత్రి ఒకటి గంటల తర్వాత ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటనపై గ్రామస్తులు సమావేశమయ్యారు. ఎవరు చేసి ఉంటారు..? పోకిరిలు చేసి ఉంటారా అనీ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

16.90 లక్షలు వ్యయంతో సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ను ప్రారంభించిన ఎమ్మెల్యే

దివ్యాంగులకు నాణ్యతమైన పరీక్షలు నిర్వహించాలి

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు అక్టోబర్ 08



గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో 16.90 లక్షలు వ్యయంతో నిర్మాణం చేసిన సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిలుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు హాజరయ్యారు.ఎమ్మెల్యేకి ఆసుపత్రి సూపర్డెంట్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు16.90 లక్షలు వ్యయంతో నిర్మాణం చేసిన సదరం కేంద్రం విభాగం ప్రత్యేక భవనం ను ఎమ్మెల్యే గ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగిందిసదరం భవనం ఎమ్మెల్యే పరిశీలించరూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా ఆస్పత్రిలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా దివ్యాంగులకు భవనమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భవనంలో దివ్యాంగులు సదరం నిర్వహించినప్పుడు వెయిటింగ్ చేయడానికి వెయిటింగ్ హాలు అదేవిధంగా అన్ని రకాల సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయడం జరిగిందనరూ అర్హులైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ను నమోదు చేయాలి నిజమైన దివ్యాంగులకు సర్టిఫికెట్ను జారీ చేయాలని అధికారులకు సూచించారు. వైద్యులు సదరం భవనం నందు దివ్యాంగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందజేయాలని సూచించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కొరకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల విజయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ బాబర్, నాగులు యాదవ్, రామలింగేశ్వర కాంప్లే, ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షులు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, పూడూర్ కృష్ణ, ఇసాక్, సర్పంచ్ నాగేష్, నాయకులు గోవిందు, సుదర్శన్, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, కురుమన్న, ధర్మనాయుడు, మాల శ్రీనివాసులు, వీరేష్, చిరు, సురేష్ నాయక్, నాగార్జున్, డాక్టర్స్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల సవరణలో అక్రమాలపై ఇండియా కూటమి రాజ్‌భవన్ ముట్టడి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 08 న్యూస్

ఓట్ల సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తరలివెళ్తున్న టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డిలను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఓట్ల సవరణ ప్రక్రియపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం ఉండాలని డిమాండ్ చేశారు. రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పందుల వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

లోక్ భవన్ ముట్టడిలో డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 08 న్యూస్

: కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, 'ఇండియా' కూటమి, ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన లోక్ భవన్ ముట్టడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని కేంద్ర ఎన్నికల కమిషన్ తీరుపై కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం నిలబెట్టేలా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, కోఆర్డినేటర్ సచిన్ సావంత్, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. లోక్ భవన్ ముట్టడి సందర్భంగా పోలీసులు విధించిన ఆంక్షలు, అడ్డంకుల మధ్య కూడా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కొనసాగించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ పోరాటం కొనసాగుతుందని డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు.

గుడిబండ లో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై చెరువుల పరిశీలన

కోదాడ ,అక్టోబర్ 08 (మీడియా టుడే)-:



బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువుల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య ఆధ్వర్యంలో బుధవారం పరిశీలన నిర్వహించారు. గ్రామ కార్యదర్శి అవినాష్ రెడ్డి సారథ్యంలో ఉప సర్పంచ్ జయసింహారెడ్డి, వార్డు మెంబర్ వంశీతో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ నెల 10వ తేదీ నుంచి బతుకమ్మ పండుగ ప్రారంభం కానున్న నేపథ్యంలో మహిళలు చెరువుల వద్ద బతుకమ్మ ఆడడంతో పాటు అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేయనున్నందున అవసరమైన సౌకర్యాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. చెరువుల వద్ద లైటింగ్ సౌకర్యాలు, పారిశుద్ధ్య చర్యలు, పరిసరాల శుభ్రత తదితర ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించారు. పండుగ సందర్భంగా మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

ఉప్పల్ ట్రస్మాకు భూరెడ్డి సంజీవరెడ్డి సారథ్యం

- మండల అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకారం

- కరస్పాండెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 8:

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా భూరెడ్డి సంజీవరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రామంతాపూర్‌లోని శ్రీ సాయి హైస్కూల్‌లో రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. అనిల్‌కుమార్, కోశాధికారి కె. శ్రీకాంత్‌రెడ్డి, అధికార ప్రతినిధి లయన్ రామ్‌చందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఆంజనేయులు తదితరులు పాల్గొని సంజీవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్, చిలుకానగర్, నాచారం, మల్లాపూర్, నాగోల్, రామంతాపూర్ ప్రాంతాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల మధ్య ఐక్యతను బలోపేతం చేసి, కరస్పాండెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, పాఠశాలల అభివృద్ధికి సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.

ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి జన్మదినం సందర్భం గా రక్తదాన శిబిరం

32 మంది కాంగ్రెస్ కార్యకర్తల రక్తదానం



త్రిపురారం: అక్టోబర్ 8 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అలంపల్లి జానయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 32 మంది కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసి తమ అభిమానం చాటుకున్నారు. కార్యక్రమంలో ముడిమల్ల బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, అనంతరెడ్డి, నర్సి, గట్టు యాదగిరి, రంగారెడ్డి, నజీమ్, మారయ్య, రమేష్ రెడ్డి, డ్రిప్ వెంకటరెడ్డి, పోతనబోయిన శ్రీను, రాము, నాగేష్, వీరయ్య, బాలకృష్ణ, శ్యామ్‌సుందర్ రెడ్డి, పాండు నాయక్, ఉష, ఉస్సేన్, కిషన్, కొండ భాస్కర్, వేణు, రాజు, హన్మంత్, సతీష్, శివాజీ, గణేష్, పోతనబోయిన రవి, వి. సైదులు, జానకిరాములు, రామకృష్ణ, రవి, మహేష్, నాగయ్య, శ్రీను, రాంలింగం, మట్టయ్య, చంటి, కొండల్, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు సరిపడా కరెంటు ఇవ్వలేని ప్రభుత్వానికి పాలించే అర్హత ఎక్కడిది

మాటల్లో 24 గంటలు.. క్షేత్రస్థాయిలో విద్యుత్ కోతలా?

అధికారంలోకి రావడానికి 24 గంటల కరెంటు హామీలు... గద్దెనెక్కిన తర్వాత రైతుకు మొండి చెయ్యి

ప్రభుత్వ ప్రకటనలు ఒకలా.. రైతుల పరిస్థితి మరోలా! - వ్యవసాయ విద్యుత్‌పై నిర్లక్ష్యం వీడాలి.. రైతులకు న్యాయం చేయాలి

బి మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారు



చిలుకూరు, అక్టోబర్ 08 మీడియా టుడే

వ్యవసాయ విద్యుత్ సరఫరాపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నేపథ్యంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు ఈరోజు చిలుకూరు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని లాగ్‌బుక్‌లను, విద్యుత్ సరఫరాకు సంబంధించిన రికార్డులను పరిశీలించి నిరసన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలకు రోజుకు ఎన్ని గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నారు? విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారు? సరఫరాలో అంతరాయాలకు కారణాలేమిటి? అనే అంశాలపై విద్యుత్ శాఖ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టత అవసరమని ఆయన పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించడంలో విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుందని, సరైన సమయంలో కరెంటు అందకపోతే పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతులకు సరిపడా కరెంటు ఇవ్వలేని ప్రభుత్వం.. రైతుల సంక్షేమం గురించి ఎలా మాట్లాడుతుంది? అని ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరించడం సరికాదని, క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా పరిస్థితులు ఉండాలని బొల్లం మల్లయ్య యాదవ్ గారు అన్నారు. అధికారిక రికార్డుల్లో నమోదైన విద్యుత్ సరఫరా గంటలకు, రైతులు వాస్తవంగా పొందుతున్న విద్యుత్‌కు మధ్య వ్యత్యాసం ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ సరఫరా సమయాలు, కోతల వివరాలు, లో వోల్టేజీ సమస్యలు, తరచూ విద్యుత్ నిలిచిపోవడం వంటి అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాలని కోరారు. వ్యవసాయ మోటార్లకు సక్రమంగా విద్యుత్ అందకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటే, ఆ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంలో ప్రభుత్వం విఫలమైందనీ పేర్కొన్నారు. రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేయలేని పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రైతులకు పంటలు పొట్ట దశ కీలక సమయం కావున అవసరమైన సాగునీరు, విద్యుత్‌ను సక్రమంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత కావాలని, విద్యుత్ సరఫరా సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారు డిమాండ్ చేశారు.

వరంగల్ జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

టిబి ముక్త్ భారత్ కోసం యువత, ఎన్‌సీసీ క్యాడెట్లు భాగస్వాములు కావాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 8, మీడియా టుడే :

వైద్య, ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత అన్ని శాఖల అధికారులు సిబ్బంది వరంగల్ జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని, టిబి ముక్త్ భారత్ కోసం యువత, ఎన్‌సీసీ క్యాడెట్లు చురుకుగా భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్, ఆయుష్మాన్ కోసం జోష్ టీముల కార్యక్రమాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి (టిబి) బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి అని తెలిపారు. క్షయ వ్యాధి ప్రధానంగా గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని, ముఖ్యంగా చికిత్స పొందని క్షయ రోగులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు వెలువడే సూక్ష్మక్రిముల ద్వారా ఇతరులకు సంక్రమించే అవకాశం ఉంటుందన్నారు.. రెండు వారాలకు మించి తగ్గని దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, నీరసం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి కఫ పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి వైద్యుల సూచన మేరకు ఛాతీ ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారించుకోవాలని తెలిపారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్సను వైద్యుల సూచనల మేరకు పూర్తిగా తీసుకుంటే వ్యాధి నయం అవుతుందని పేర్కొన్నారు. డ్రగ్ రెసిస్టెంట్ టిబి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు అవసరమని కలెక్టర్ తెలిపారు. మందులను సక్రమంగా, నిర్దేశించిన కాలం పాటు తీసుకోకపోవడం వల్ల ఔషధ నిరోధకత ఏర్పడే ప్రమాదం ఉందని, డ్రగ్ రెసిస్టెంట్ టిబి ఉన్న రోగులు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ చికిత్సను పూర్తి చేయాలని సూచించారు. ఇలాంటి కేసుల నుంచి సంక్రమణ ఇతరులకు వ్యాపించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో టిబి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంలో జోష్ టీములు, ఎన్‌సీసీ క్యాడెట్లు, యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామాల్లో టిబి స్క్రీనింగ్ శిబిరాలను నిర్వహించి, అనుమానిత కేసులను గుర్తించి, అవసరమైన పరీక్షలు చేయించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి చికిత్స అందేలా చూడాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని టిబి రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎన్‌సీసీ క్యాడెట్లు, మై వాలంటీర్లు యువత, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రభావశీల వ్యక్తుల సహకారం తీసుకోవాలని సూచించారు.

టిబి ముక్త్ భారత్ గ్రామాల సర్పంచులకు సన్మానం

టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో టిబి రహిత గ్రామాలుగా గుర్తించబడిన గ్రామాల సర్పంచులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి శాలువాలతో సత్కరించి, టిబి ముక్త్ భారత్ గ్రామాల సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా చాపలబండ గ్రామ సర్పంచ్ ఆలేటి పశు, దేశాయిపల్లి సర్పంచ్ ఉత్తరేణి భాగ్యలక్ష్మి, చెన్నారం సర్పంచ్ సింధం లలిత, కాశిగూడెం సర్పంచ్ పటాన్ రాజాక్, లోహిత గ్రామ సర్పంచ్ బొమ్మ నాగేష్ మరియు నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్క అనిత తరపున ఎంపీడీవో వెంకట రమణ సర్టిఫికెట్లు అందుకున్నారు. అనంతరం టిబి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి, నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యా రాణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఐ. ప్రకాష్, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ సాజిదా అతహరి, డాక్టర్ అరుణ్ జోషి, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, టిబి రహిత గ్రామాల సర్పంచులు, వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ కమాండర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మై భారత్ వాలంటీర్లు, విద్యార్థులు, టిబి విభాగ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలి

రాజేష్ ముదిరాజ్

- పట్టభద్రుల ఆన్‌లైన్ దరఖాస్తులను త్వరగా పరిశీలించాలి



మీడియా టుడే, చిల్కానగర్, అక్టోబర్ 8:

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్ ఆధ్వర్యంలో ఆల్‌పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఆన్‌లైన్‌లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున, అధికారులు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని కోరారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు లభించేలా నమోదు ప్రక్రియను సులభతరం చేసి, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఇసుక లారీ బీభత్సం.. సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి

మరో వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులకు తీవ్ర గాయాలు



ములుగు జిల్లా తాడ్వాయి అక్టోబర్08(మీడియా టుడే)

ములుగు జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓవర్‌స్పీడ్‌తో వెళ్తున్న ఇసుక లారీ వరుసగా రెండు వాహనాలను ఢీకొట్టడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ప్రమాదంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. మరో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు రెవెన్యూ శాఖ ఉద్యోగులు తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. పస్రా-- తాడ్వాయి ప్రధాన రహదారిపై అటవీశాఖ చెక్‌పోస్ట్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. మొదట వేగంగా వచ్చిన ఇసుక లారీ సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న డీసీఎం వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న అనంతరం లారీ ఆగకుండా ముందుకు వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనలో డీసీఎంలో ప్రయాణిస్తున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. అనంతరం అదే ఇసుక లారీ కొద్దిదూరం వెళ్లి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు రెవెన్యూ శాఖ ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో కారు దెబ్బతినడంతో వారిని స్థానికులు, పోలీసులు బయటకు తీసి అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఒకే లారీ వరుసగా రెండు వాహనాలను ఢీకొట్టడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళన నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు గాయపడిన వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రాథమికంగా లారీ అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, లారీ వేగం, డ్రైవర్ నిర్లక్ష్యం తదితర అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఎర్రకుంట బస్తీ దవాఖానలో వైద్యుల జాడేది

పేదల కోసం ఏర్పాటు చేసిన దవాఖాన.. పేదలకే అందని వైద్యమా?


వైద్యుల కుర్చీ ఖాళీ.. రోగులకు మాత్రం నిరీక్షణే!


మందుల కొరత.. ఎక్స్‌పైరీ మందులపై స్థానికుల ఆందోళన

ఒకే నర్సుతో దవాఖాన నిర్వహణ.. సేవలపై ప్రశ్నలు!









మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 8:

పేదలకు ఇంటి ముంగిటే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల నిర్వహణపై ఎర్రకుంటలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉప్పల్ నియోజకవర్గం, నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట బస్తీ దవాఖానలో వైద్యులు అందుబాటులో ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వైద్యం కోసం వచ్చే రోగులు వైద్యుడి కోసం ఎదురుచూసి, చివరకు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని చెబుతున్నారు.

వైద్యుల కుర్చీ ఖాళీ.. రోగులు మాత్రం నిరీక్షణలో!

దవాఖానలో రోగుల కోసం అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, రిజిస్టర్లు ఉన్నప్పటికీ వైద్యుల కుర్చీ ఖాళీగా కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు. వైద్యుడి కోసం వేచి చూసిన రోగులు చివరకు ఇతర ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని వాపోతున్నారు. విధి వేళల్లో వైద్యుడు అందుబాటులో లేకపోతే ప్రభుత్వ బస్తీ దవాఖాన వల్ల పేదలకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

మందుల కొరత.. ఎక్స్‌పైరీ మందులపై ఆందోళన

దవాఖానలో రోగులకు అవసరమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు కొన్ని మందుల గడువు తేదీల విషయంలోనూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్స్‌పైరీ మందులు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటిని రోగులకు అందిస్తున్నారా? అనే అంశాలపై అధికారులు ప్రత్యేకంగా తనిఖీ చేయాలని కోరుతున్నారు. మందుల స్టాక్ రిజిస్టర్, బ్యాచ్ నంబర్లు, గడువు తేదీలను అధికారులు పరిశీలించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. రోగుల ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని అంటున్నారు.

ఒకే నర్సుతో దవాఖాన నిర్వహణ.. సేవలపై ప్రశ్నలు!

దవాఖానలో ప్రస్తుతం ఒకే నర్సుతో సేవలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోగుల నమోదు, పరీక్షలు, మందుల పంపిణీ తదితర సేవలను పరిమిత సిబ్బందితో ఎలా నిర్వహిస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైద్యుడు అందుబాటులో లేకపోవడం, సిబ్బంది కొరత ఉండటంతో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు ఎలా అందుతున్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

బోర్డులపై సేవలు.. క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమిటి?

దవాఖానలో వివిధ వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే బోర్డులపై పేర్కొన్న సేవలు వాస్తవంగా ప్రజలకు పూర్తిస్థాయిలో అందుతున్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దవాఖాన భవనం, బోర్డులు, పరికరాలు ఉండటం మాత్రమే కాకుండా విధి వేళల్లో వైద్యుడు, సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉండటమే ప్రభుత్వ వైద్య సేవలకు అసలు కొలమానం అని స్థానికులు పేర్కొంటున్నారు.

ఆకస్మిక తనిఖీ చేస్తే వాస్తవాలు వెలుగులోకి!

ఎర్రకుంట బస్తీ దవాఖానపై వస్తున్న ఆరోపణలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వైద్యుల హాజరు, సిబ్బంది హాజరు, మందుల స్టాక్, గడువు తేదీలు, రోగుల నమోదు వివరాలు, రోజువారీగా అందుతున్న వైద్య సేవలను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

పేదల వైద్య హక్కును కాపాడాలి

ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలు కేవలం భవనాలు, బోర్డులకే పరిమితం కాకుండా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే కేంద్రాలుగా పనిచేయాలని స్థానికులు కోరుతున్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన మందుల సరఫరా, స్టాక్ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఎర్రకుంట బస్తీ దవాఖానలో పరిస్థితిపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. పేదల కోసం ఏర్పాటు చేసిన దవాఖాన.. పేదలకే వైద్యం అందని పరిస్థితి తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

భోపాల్‌లో జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్ల సదస్సు

-ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 08 :

మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చే జైలు వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో మహిళా జైలు అధికారుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు. జైలు పరిపాలనలో సాంకేతికత భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలెప్ మెంట్ బ్యూరో లోని సెంట్రల్ అకాడమీ ఫర్ పోలీస్ ట్రైనింగ్ సిపి పిటి కేంద్రంలో జైలు పరిపాలనలో మహిళా ఆఫీసర్లు అనే అంశంపై 5వ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జైలు పరిపాలనలో మహిళా సిబ్బంది పాత్ర, సేవలు, వృత్తిపరమైన అభివృద్ధి, నాయకత్వం, జైలు పరిపాలనలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు, ఉత్తమ విధానాలు వంటి అంశాలపై కేంద్ర మంత్రి ప్రారంభోపన్యాసం చేశారు. ఈకార్యక్రమంలో బీపీఆర్డీ డైరెక్టర్ జనరల్ అలోక్ మిత్తల్, ఐజీ అండ్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ అండ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ జితేంద్ర సింగ్ మీనా, పలువురు మహిళా జైలు ఉన్నతాధికారులు, విద్యా రంగ ప్రతినిధులు, జైళ్ల, సంస్కరణ పరిపాలనలో పనిచేస్తున్న నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:ప్రజా పరిపాలనలో అత్యంత సవాళ్లతో కూడిన, సామాజికంగా ఎంతో ముఖ్యమైన రంగాల్లో పనిచేస్తున్న మహిళా అధికారుల కోసం ఇలాంటి జాతీయ వేదికను ఏర్పాటు చేసిన బీపీఆర్డీ అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. యూనిఫాం వెనుక ఉన్న మహిళలు ఉద్యోగ ఒత్తిడి, మానసిక ఆరోగ్యం, ఉత్తమ పద్ధతుల నుంచి సంస్థాగత మార్పుల వరకు, ఆదర్శ జైలు మాన్యువల్ మార్గదర్శకాల నుంచి ఆధునిక సంస్కరణాత్మక వ్యవస్థ వరకు, ఖైదీ తల్లులు వారి పిల్లలు నిర్బంధం నుంచి సంరక్షణ విషయంలో నిరంతర సహాయం వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, అమిత్ షా మార్గదర్శకత్వంలో జైలు సంస్కరణలకు కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. గత కొన్నేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జైళ్లను ఆధునీకరించడానికి, ఖైదీల పునరావాసం, సంస్కరణలకు సహాయం చేయడానికి అవసరమైన సహకారం అందిస్తున్నాం. అయితే, ప్రస్తుత జైలు చట్టాలు, నిబంధనలు, నియమాల్లో మార్పులు చేయడంలో ప్రధాన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. యూనిఫాం సేవల్లో మహిళల పాత్రలో గత కొన్నేళ్లుగా గణనీయమైన మార్పు వచ్చింది. మహిళలు కమాండర్లు, పరిపాలకులు, శిక్షకులు, దర్యాప్తు అధికారులు, కౌన్సిలర్లు, పాలసీ నిపుణులు, సంస్థాగత నాయకులుగా కీలక పాత్ర పోషిస్తున్నారు.జైలు పరిపాలనలో మహిళా అధికారుల పాత్ర ప్రత్యేకమైనది. జైలు వ్యవస్థ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం. జైలులో ఉన్న వ్యక్తుల మానవీయ, మానసిక, సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, క్రమశిక్షణను కాపాడటం జైలు వ్యవస్థ బాధ్యత. జైలు అధికారులు-సంరక్షకులుగా, నిర్వాహకులుగా, నాయకులుగా, మార్గదర్శకులుగా ఉంటూ మార్పును తీసుకువచ్చే వ్యక్తులుగా పనిచేయాలి. మహిళా ఖైదీల నిర్వహణ, వారితోపాటు జైలులో ఉండే పిల్లల సంరక్షణ, వారి భద్రత, కుటుంబ సభ్యులతో సంబంధాలను కొనసాగించడం, ఆరోగ్య సేవలు, మానసిక ఆరోగ్య సహాయం, వృత్తి శిక్షణ, పునరావాసం,విడుదలకు సిద్ధం చేయడం వంటి అంశాల్లో మహిళా అధికారుల పాత్ర ఎంతో కీలకమైనది. బీపీఆర్డీ జాతీయ స్థాయిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. దీని పరిధి కేవలం పోలీసింగ్‌కు మాత్రమే పరిమితం కాదు. ఇందులో సంస్కరణాత్మక పరిపాలన, పరిశోధన, శిక్షణ, సామర్థ్య నిర్మాణం, ఉత్తమ పద్ధతులను విస్తరించాయి. బీపీఆర్డీ క్షేత్రస్థాయి అనుభవాలు, పరిశోధన ఫలితాలు, విధాన రూపకల్పన మధ్య ఒక వారధిగా పనిచేయగలదు. ఆధునిక జైలు వ్యవస్థలో మహిళా ఖైదీల అవసరాలు, పరిస్థితులు వేర్వేరుగా ఉండవచ్చని మనం అర్థం చేసుకోవాలి. అందుకే వారికి ఆరోగ్య సేవలు, ప్రసూతి మరియు ప్రజనన ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు, పిల్లల సంరక్షణ, భద్రత, వ్యక్తిగత గోప్యత, విద్య, వృత్తి నైపుణ్యాలు, సమాజంలో తిరిగి కలిసే అవకాశం వంటి అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు అవసరం కావచ్చు. అందువల్ల, జైలు పరిపాలనలో మహిళల ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకునే విధానం ఉండాలి.

రాహుల్ గాంధీపై దాడికి నిరసనగా బ్లాక్ డే ర్యాలీ

త్రిపురారం: అక్టోబర్ 8 మీడియా టుడే
(నల్గొండ జిల్లా బ్యూరో)

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీలపై ఢిల్లీ పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ పిలుపు మేరకు త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ డే ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని అన్నారు. సీఈసీ ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తొలగించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేసి నిరుపేదల ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దేశ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని, అందుకే వారిపై కుట్రపూరితంగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య, బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, కాసిరెడ్డి నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 08 న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రశాంతి హిల్స్ డివిజన్-58 పరిధిలోని హుడా కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన రేషన్ లబ్ధిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్-58 యూత్ అధ్యక్షులు వరికుప్పల శివ, తెలంగాణ స్టేట్ సెక్రటరీ చరణ్ రెడ్డి సామిడి, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ధరావత్ స్వామి నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టెక్నోల్ కృష్ణ, రాష్ట్ర నాయకులు లక్ష్మాచారి, గడివేముల కృష్ణ, నిమ్మల వెంకటేష్, గుడేటి నరసింహ, లోకేష్ చెర్రీతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు పై బిఆర్ఎస్ నాయకులకు అవగాహన సదస్సు



త్రిపురారం అక్టోబర్ 8 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండల కేంద్రంలోని అనుముల సుశీల నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్సీ ఓటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్నవారు ఎన్నికల విధానం, ఓటు నమోదు, బ్యాలెట్ పద్ధతి మరియు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునే విధానంపై అవగాహన పొందేలా చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా త్రిపురారం మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సమావేశంలో మాట్లాడారు. అనంతరం మండల బీఆర్ఎస్ నాయకులతో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీగా సన్నాహాలు

ఓటర్లతో విస్తృతంగా సంప్రదింపులు జరపాలి -- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచన

మీడియా టుడే, కాప్రా, అక్టోబర్ 8:

రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నిత్యానంద ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహకాలు, క్షేత్రస్థాయి సమన్వయం, ఓటర్లతో సంప్రదింపులు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నాయకులతో చర్చించారు. నాచారం డివిజన్‌కు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచించారు.సమావేశంలో పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.

డ్రీమ్ వ్యూ కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం- బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 08, (మీడియా టుడే ప్రతినిధి)

వసంత్‌నగర్ డివిజన్‌లోని డ్రీమ్ వ్యూ కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీవాసులు సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కిల్లారు శ్రీనివాస బాబు, కాలనీ ప్రెసిడెంట్ తాకినేని రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మాకినేని వినోద్ కుమార్, రామారావు, కోటారి వెంకట్, కొల్లి సత్యనారాయణ, సురేష్, రాంబాబు, రాజు, వెంకటేష్, జానారెడ్డి, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు చలపతి, రాజు, రవీంద్ర, వర్మ, చందు తదితరులతో పాటు జీహెచ్ఎంసీ డీజీఎం త్రినాథరావు, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ మమత పాల్గొన్నారు.డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకున్న బండి రమేష్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షీటీం పట్ల అవగాహన కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08: రామన్నపేట,ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో షీ టీమ్ పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, అశోక్ పాల్గొని మహిళల భద్రత,మహిళలపై వేధింపులను నివారించడం,అత్యవసర పరిస్థితుల్లో షీ టీమ్‌ను సంప్రదించే విధానం, అందుబాటులో ఉన్న సహాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్.రత్న మంజుల మాట్లాడుతూ షీ టీమ్ మహిళలను చైతన్య పరచడానికి,సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించడానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఎం. అనిత,జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ జె. చిన్నబాబు,డాక్టర్ జి. సునీత,ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.లక్ష్మీ నీలిమతో పాటు అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



ళితాసూర్ ఠి, అక్టోబర్ 8:మీడియా టుడే

వాసవి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలను అందంగా అలంకరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ ముక్కెరవర్ నర్స య్య మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవదూత్ వార్ లక్ష్మణ్ , ఉపాధ్యాయులు కదం యోగిరాజ్ దిగంబర్ ,పుష్పశ్రీ మమతా దివ్య అఖిల,నవనీత, నీరజ,అరీబా ,శ్రీలత ,కృష్ణవేణి, నక్షత్ర, ప్రియాంక,అశ్విని , విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. చివరగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ ఆడి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు .

రాహులీ గాంధీ అరెస్టుకు నిరసనగా మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ నిరసన కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రంలో సుభాష్ సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బిక్షం రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ పూస బాలకిషన్,అబ్రహం కుమార్,గుత్తా నర్సిరెడ్డి, , వనం చంద్రశేఖర్,ఎండీ అక్రమ్, అంజిరెడ్డి, ఎండీ నాసర్,శంబాల వెంకన్న, కోట సుధాకర్,బొడ్డు సురేందర్‌రావు, అయ్యాడపు నర్సిరెడ్డి, లింగారెడ్డి,ఇనాయత్ బేగ్, జూనీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో వరుసగా " Canon". వర్క్‌షాప్‌లు

-ఫోటోగ్రాఫర్లకు ఉచిత శిక్షణతో పాటు కెమెరా సర్వీసింగ్



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 08 :

తెలంగాణలో ఫోటోగ్రాఫర్లకు ఆధునిక కెమెరా టెక్నాలజీపై అవగాహన కల్పించేందుకు ప్రముఖ జూమ్‌చీ సంస్థ తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో వరుసగా వర్క్‌షాప్‌లు నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌లకు పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా, కెమెరా టెక్నాలజీ, సూతన ఫీచర్లపై ఉచిత శిక్షణ, జూమ్‌చీ కెమెరాలకు ఫర్మ్‌వేర్ అప్డేట్స్ , అధునాతన కెమెరాలకు ఉచిత సర్వీసింగ్ అందించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు జూమ్‌చీ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవీందర్ మాట్లాడుతూ, నగరాలతో పాటు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల ఫోటోగ్రాఫర్లకు కూడా ఆధునిక సాంకేతిక శిక్షణ అందించేందుకు అసోసియేషన్ చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని జూమ్‌చీ వర్క్‌షాప్‌లు నిర్వహించేందుకు కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.

తెలంగాణ జర్నలిస్టుల జేఏసి జిల్లా ఉపాధ్యక్షుడిగా నడిగోటి కృష్ణ నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08:రామన్నపేట,ప్రతినిధి

తెలంగాణ జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజెజెఏసి)యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన ప్రజాసాక్షి దినపత్రిక విలేఖరి నడిగోటి కృష్ణ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్టు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుంగ చాందిని ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా నియమితులైన నడిగోటి కృష్ణ తక్షణమే బాధ్యతలు చేపట్టి జేఏసీ నియమ నిబంధనలను పాటిస్తూ క్రమశిక్షణతో పని చేయాలని సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు,సమస్యల పరిష్కారం కోసం జేఏసీ ఆశయాలకు అనుగుణంగా యూనియన్లు,క్లబ్లు, అసోసియేషన్లు అన్ని వర్గాల జర్నలిస్టు మిత్రులను కలుపుకొని నిరంతరాయంగా కృషి చేస్తూ జేఏసీ ఆశయాలు నెరవేరేవరకు నాకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నా వంతు సహకారం అందిస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జర్నలిస్ట్ మిత్రులకి ధన్యవాదాలు తెలిపారు.

కిట్స్ మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



కోదాడ, అక్టోబర్ 08
(మీడియా టుడే)-:

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఐన బ్రైట్లిన్ మేనేజ్మెంట్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు.బ్రైట్లిన్ మేనేజ్మెంట్ సొల్యూషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ బి. సంపత్ మరియు మానవ వనరుల అధికారి కే. భరత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థి నులు 29 మంది విద్యార్థి నులు ఎంపిక అయ్యారు. ఎంపిక అయిన వారికి విద్యార్థి నులకు వార్షిక వేతనం 3,00,000/- రూపాయలు ఉంటుందని కంపెనీ మానవ వనరుల అధికారులు కే. భరత్ మరియు మేనేజర్ బి. సంపత్ తెలిపారు. ప్రాంగణ ఎంపికలకు ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ,టీపీవో పుష్పలత, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు.

ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08:రామన్నపేట,ప్రతినిధి

గురువారం రోజు రామన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ వెంకటరమణ అధ్యక్షతన పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ఎంఆర్ఓ లాల్ బహదూర్ ముఖ్య అతిథి రావడం జరిగినది.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణీలకు 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించడం జరిగినది. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఎసిడిపి ఓ పొరిజాత,మెడికల్ హెచ్ ఈ ఓ గోపాల్, సూపర్ వైజర్లు ,పోషణ్ అభియాన్ బీసీ,అంగన్వాడీ టీచర్లు మరియు గర్భిణీలు పాల్గొన్నారు.

జీవామృతం తయారీపై విద్యార్థులకు అవగాహన

జీవామృతంతో భూసారం పెరుగుతుంది



కోదాడ, అక్టోబర్ 08 (మీడియా టుడే)-:

గురువారం నాడు కోదాడ పట్టణంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సి జి ఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, వై ఈ ఎల్ పి యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం సారధ్యంలో "జీవామృతం ".తయారీ విధానం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల సాగులో జీవామృతం వాడితే భూసారం పెరుగుతుందని " సిరి ఫౌండేషన్" వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య (గోపి) తెలిపారు. ప్రకృతి వ్యవసాయం , కిచెన్ గార్డెన్ ,బడి తోట పెంపకం గురించి సూచనలు సలహాలు, జీవామృతం తయారీ, దాని వాడకం, ఉపయోగాలు గురించి వివరించినారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనిక వ్యవసాయంతో నేలలో సారం పూర్తిగా తగ్గిందని మళ్లీ నేల పునర్జీవం కావాలంటే జీవామృతం వాడాలన్నారు. ఇది చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్నదని తక్కువ పెట్టుబడి సరిపోతుంది అన్నారు. జీవామృతం తయారీకి కావలసిన పదార్థాలు 200 లీటర్ల నీళ్లు, 5 లీటర్ల ఆవు మూత్రం, 3 కిలోల ఆవు పేడ, 2 కిలోల పాత బెల్లం, 2 కిలోల పప్పుల పిండి, పిడికెడు పుట్ట మట్టి సరిపోతుందన్నారు. మొత్తం ఒక డ్రమ్ములో కలిపి, రెండు నుండి మూడు రోజుల పాటు ఊరనియాలన్నారు. ప్రతిరోజు ఉదయం రెండు నిమిషాలు సాయంత్రం రెండు నిమిషాలు కర్రతో సవ్య దిశలో కలియ తిప్పాలన్నారు. అనంతరం తయారైన జీవామృతాన్ని నీటి ద్వారా నేలకు పారించాలన్నారు. పంటల పై కూడా నేరుగా పిచికారి చేయవచ్చు అన్నారు. దీంతో పంట రోగ నిరోధక శక్తి పెంచుకుతుందన్నారు. ఇతర కూరగాయలు, పండ్ల మొక్కలు కూడా రోగ నిరోధక శక్తిని పెంచుకుంటాయిన్నారు.మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు కూడా తమకున్న వ్యవసాయ భూమిలో ఆర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వ్యవసాయ భూమి లేని వారు ఇంటి ఆవరణలో కూరగాయలు పెంచుకోవాలి అన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు, పాఠశాల సివిఆర్ ,వై ఈ ఎల్ పి, కిచెన్ గార్డెన్ టీం ఉపాధ్యాయులు బడుగుల సైదులు, ఎం. చిన్నప్ప , వి. శ్రీనివాసరావు ,యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ

మిర్యాలగూడ, అక్టోబర్ 8 (మీడియా టుడే):

ఢిల్లీలో నిర్వహించిన సేవ్ డెమోక్రసీ -- ఓట్ బచావో -- దేశ్ బచావో కార్యక్రమంలో భాగంగా, ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన ర్యాలీలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మోడీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కు అత్యంత కీలకమని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతత్వం ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, సభ్యులు పెద్ద సంఖ్యలో



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

దొడ్డా సురేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



చిలుకూరు అక్టోబర్ 08 (మీడియా టుడే-:):

చిలుకూరు మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దొడ్డ సురేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. తొలుత చిలుకూరులోని బాపూజీ గ్రంథాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో దొడ్డా సురేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దొడ్డ సురేష్ పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకులు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. దొడ్డా సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం దొడ్డా సురేష్ నివాసానికి వెళ్లిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. దొడ్డ సురేష్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయనతో ఉన్న అనుబంధాన్ని, పార్టీ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు .దొడ్డ సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని బొల్లం మల్లయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బట్టు శివాజీ నాయక్,పిఏసిఎస్ చైర్మన్ అలసగాని జనార్ధన్,గ్రామ శాఖ అధ్యక్షుడు బోల్లంకోండ నాగయ్య, మాజీ మైనార్టీ అధ్యక్షులు షేక్ పాషా, వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షులు బెల్లంకొండ సైదులు ,షాకిర్ పాషా,అంబాల వెంకటి, లింగరాజు, బాషబోయిన నర్సయ్య,సిద్దెల ప్రభాకర్, మాదారపు .శ్రీను, ముక్క.రాములు, ఎస్ఎఫ్ సి చైర్మన్ రఫి,రాములు, మేకపోతుల శ్రీను,అల్లి ఉపేందర్,గుండు శ్రీను,యాలాద్రి ,పిల్లుట్ల .సైదులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్

పట్టభద్రుల ఓట్ల నమోదును వేగవంతం చేయాలి..లింగాల కమల్‌రాజ్

మీడియా టుడే ఎర్రుపాలెం:

ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీలిచ్చినకాంగ్రెస్ ప్రభుత్వం నిండా మోసం చేసిందని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆక్షేపించారు. ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు వాటి అమలుపై నోరు మెదపడం లేదని విమర్శించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత, ఉద్యోగులు, పట్టభద్రులు కాంగ్రెస్ పాలనపై తమ వైఖరిని వెళ్లడినుచున్నారు.గురువారం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమల్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూనిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, ఇతర హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో స్పష్టత లేదనివిమర్శించారు .ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న యువతకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని నిలదీశారు.నిరుద్యోగ పట్టభద్రులు ఉద్యోగ నోటిఫికేషన్లపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. పీఆర్సీ, డీఏలు, ఉద్యోగుల ఇతర సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్నారని దుయ్య బట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని కమల్‌రాజ్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును కూడా ప్రజల ముందు ఉంచి చర్చించాలన్నారు.ఎన్నికల ముందు ఒక మాటఅధికారం వచ్చాక మరో మాట అన్న తీరును ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు అత్యంత కీలకమని పేర్కొన్నారు . గ్రామాల్లో అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించాలని బూత్ ఏజెంట్లను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని



చెప్పారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,తోట శ్రీనివాసరావు, సర్పంచ్ వేల్పుల బెంజిమెన్, నాయకులు గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లికార్జునరెడ్డి,బొర్ర నరసింహారావు, శ్రీపాలశెట్టి తిరుపతిరావు, గద్దల శ్రీనివాసరావు, కోట లోకేష్, షేక్ హుస్సేన్, రామకృష్ణ, కోటశ్రీని వాసరావు,సంక్రాంతి కృష్ణారావు ,ఉమామహేశ్వరెడ్డి, నరేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

టీబీ రహిత భారత్ లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం కీలకశీ

భూపాలపల్లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్08

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 08- 2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సూచించారు. గురువారం ఐడీఓసీలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీబీ రహిత గ్రామ పంచాయతీల సన్మానం, జోష్ బృందాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అధిక ముప్పు ఉన్న గ్రామాలను గుర్తించి మొబైల్ ఎక్స్‌రే వాహనాల ద్వారా విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీబీ నిర్ధారణ అయిన వారికి నాలుగు నెలల పాటు ఉచిత వైద్యం, మందులు అందిస్తున్నామని చెప్పారు. బాధితులతో సన్నిహితంగా ఉండే వారికి వ్యాధి సోకకుండా మూడు నెలల పాటు ముందస్తు రక్షణ మందులను కూడా ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు.టీబీ బాధితులు చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి నెలా రూ. 1,000 చొప్పున పోషణ భత్యం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామాల్లో టీబీ కేసులను తొలిదశలోనే గుర్తించడంతో పాటు ప్రజల్లో వ్యాధిపై అవగాహన పెంచేందుకు మై భారత్ వాలంటీర్లతో కలిసి జాయింట్ స్క్వాడ్, జోష్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. టీబీని తొలిదశలో గుర్తించి, వైద్యుల సూచనల మేరకు పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం చేసుకోవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం టీబీ రహిత గ్రామాలుగా ఎంపికైన 12 గ్రామ పంచాయతీల సర్పంచులను శాసనసభ్యులు , అధికారులు శాలువాలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, వైద్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలి

గీతం విద్యార్థులకు సూచించిన టీసీఎల్ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 7 :

ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను విద్యార్థులు పెంపొందించుకోవాలని, సాంకేతి కతను ఆలోచనాత్మకంగా ఉపయో గించాలని హైదరాబాదులోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టీసీఎస్ ఐయాన్ నాణ్యత (క్వాలిటీ), విశ్లేషణ (అనలిటిక్స్) విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికత, మానసిక ఆరోగ్యం' అనే అంశంపై గురువారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆరోగ్యానికి సంబంధించిన- మేధోపరమైన, పర్యావరణ, సామాజిక, భావోద్వేగ, ఆర్థిక, ఆధ్యాత్మిక, వృత్తిపరమైన, శారీరక వంటి ఎనిమిది అంశాల మధ్య సమతుల్యతను పాటించాలని ఆమె స్పష్టీకరించారు. మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ కెల్కర్ నొక్కి చెబుతూ, టెక్నాలజీ ఒక విలువైన వనరుగానూ, అదే సమయంలో ఒత్తిడికి కారణమయ్యే అంశంగానూ ఎలా ఉండగలదో వివరించారు. మానసిక ఆరోగ్య సమాచారం, ఆన్ లైన్ కౌన్సెలింగ్, తోటివారి మద్దతు, అభ్యాస వనరులు, సంపూర్ణ శ్రేయస్సు ద్వారా సాంకేతికత వల్ల కలిగే సానుకూల ప్రభావాలను ఆమె చర్చించారు. అదే సమయంలో, అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా వాడకం, సాంకేతిక పరికరాలను ఎక్కువగా ఉపయోగించడం (డిజిటల్ ఓవర్ లోడ్), సైబర్ బెదిరింపులు, సామాజిక పోలిక, నిద్రకు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యా షెడ్యూల్స్ ఒత్తిడి (డిమాండింగ్ అకడమిక్ షెడ్యూల్స్), ఎక్కువ సేపు స్క్రీన్ చూడటం, సరిపోని నిద్ర కారణంగా ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థులు ముఖ్యంగా ఒత్తిడి, తీవ్రమైన మానసిక అలసట (బర్న్ అవుట్)కు గురయ్యే అవకాశం ఉందని కెల్కర్ చెప్పారు. భవిష్యత్ సాంకేతిక నిపుణులుగా విద్యార్థులు తమ డిజిటల్ శ్రేయస్సుకు బాధ్యత వహించాలని, అభ్యాసం, ఉత్పాదకత, సృజనాత్మకత, స్థితిస్థాపకతను పెంపొందించడానికి సాంకేతికతను ప్రయోజనకరంగా ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. డిజిటల్ అలవాట్లు, డిజిటల్ డిటాక్స్, మానసిక ఆరోగ్యానికి సాంకేతికత ఏవిధంగా మరింత తోడ్పడగలదు అనే అంశాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని డాక్టర్ కెల్కర్ సూచించారు. గీతం మహిళా సాధికారత సెల్ ఛైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి పర్వేకర్, సభ్యుల

అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ నేతకు బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శ

జానీమియా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న

మాజీ ఎమ్మెల్యే.. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా



చిలుకూరు, అక్టోబర్ 8 మీడియా టుడే

చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీమియా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.జానీమియా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, ప్రస్తుతం తీసుకుంటున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పార్టీ కార్యకర్తలు, నాయకుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణం కోసం అఖిలపక్ష సమావేశం



చిలుకూరు,అక్టోబర్ 8 మీడియా టుడే

చిలుకూరు మండలంలో ని జెర్రిపోతుల గూడెం గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం అఖిలపక్ష సమావేశాన్ని గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు గ్రామంలో ప్రభుత్వ భూమిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేసుకోవాలని తీర్మానం చేశారు తీర్మానంలో భాగంగా సబ్ స్టేషన్ నిర్మాణం కోసం తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసి సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు సబ్ స్టేషన్ నిర్మాణం చేసినట్లయితే గ్రామం, గ్రామపరిసర ప్రాంత రైతులకు విద్యుత్ సమస్య తొలగిపోతుందన్నారు ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రెమిడల రాజు,రావులపెంట శ్రీనివాస్ అఖిలపక్ష నాయకులు మద్ది సుదర్శన్ రెడ్డి, అనంతు వెంకటయ్య,కోట నాగయ్య, ఉద్దండ నారాయణ, అనంతు నాగయ్య,రామ్ శెట్టి కోటయ్య, గండు నర్సయ్య వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిబి ముక్త్ భారత్ లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



మంథని ,అక్టోబర్ 08 (మీడియా టుడే):

పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో డీఎంహెచ్వో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టీబి ముక్త్ భారత్ కార్యక్రమానికి మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 18 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని టీబి వ్యాధి పట్ల అవగాహన, దాని నివారణకు చేపట్టవలసిన చర్యలను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా వరలక్ష్మి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సి.హెచ్. పరిషయ్య , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ , కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్నాటి కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, రామకృష్ణ, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, సందీప్ అభినందించారు.

ప్రభుత్వ బడులకు మహర్దశ

శివారు వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో షూ, బెల్ట్ పంపిణీ

విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు -ప్రైవేట్ కు దీటుగా సర్కారీ స్కూళ్లు విద్యార్థుల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం

ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి

విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగండి ఉప సర్పంచ్ పుట్ట మానస ప్రకాష్



మార్కుక్ అక్టోబర్ 08మీడియా టూ డే

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఉచిత షూ, బెల్ట్ ల పంపిణీ కార్యక్రమం మార్కుక్ మండలంలో శివారు వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఘనంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ఉప సర్పంచ్ పుట్ట మానస ప్రకాష్ పాలకవర్గ సభ్యులు హాజరై వారి సమక్షంలో విద్యార్థినీ విద్యార్థులకు కొత్త షూ బెల్ట్ లను అందజేశారు. విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేందుకే ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని ఈ తెలిపారు.ఉప సర్పంచ్ పుట్ట మానస ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అందులో భాగంగానే ఉచిత యూనిఫాం, పుస్తకాలతో పాటు ఇప్పుడు షూ, బెల్ట్ లను కూడా అందిస్తోందన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాలక వర్గ సభ్యులు బచ్చల శ్రీనివాస్,పుట్ట యాదమ్మ సత్యనారాయణ,మద్ది మమత దస్తగిరి,దర్శనాల అనిల్,గంగాధర్, కుమార్ రాజు నాగరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మధు, ముత్తయ్య విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో పండంటి పాపకు జన్మనిచ్చిన మహిళ

సకాలంలో స్పందించి ప్రసవం చేయించిన

108 సిబ్బందికి కుటుంబ సభ్యుల అభినందనలు



నర్సంపేట అక్టోబర్ 8,మీడియాటుడే న్యూస్

పురిటి నొప్పులతో బాధపడుతున్న 36 ఏళ్ల రుషిదేవికి 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో వైద్య సహాయం అందించడంతో అంబులెన్స్‌లోనే పండంటి పాపకు జన్మనిచ్చింది.బీహార్‌కు చెందిన రుషిదేవి ఎలుగూరి మార్కెట్ సమీపంలో మిర్చి వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమెకు రెండో కాన్పు కావడంతో పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది ఈ ఎం టి కె. నాగరాజు, పైలట్ పి. అమర్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు తీవ్రం కావడంతో సిబ్బంది ప్రసవం చేయించారు.రుషిదేవి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సకాలంలో స్పందించి ప్రసవం చేయించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

గీతంలో ఎన్.సి.సి. ర్యాంక్ ప్రదానోత్సవం



పటాన్ చెరు ప్రతినిధి,
మీడియా టుడే, అక్టోబర్ 8 :

నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా వివిధ ర్యాంకులకు పదోన్నతి పొందిన క్యాడెట్లను గీతం ఎన్.సి.సి. హైదరాబాద్ 33 (టి) బెటాలియన్, సంగారెడ్డి గురువారం నిర్వహించిన ర్యాంక్ ప్రదానోత్సవంలో సత్కరించింది. ఈ వేడుకలో క్యాడెట్లు లాన్స్ కార్పోరల్, కార్పోరల్, సార్జంట్, కంపెనీ సార్జెంట్ మేజర్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ సార్జెంట్, జూనియర్ అండర్ ఆఫీసర్, సీనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులకు పదోన్నతి పొందారు. కొత్తగా పదోన్నతి పొందిన క్యాడెట్లను అభినందించి, వారి బాధ్యతలను గర్వం, నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వర్తించాలని ప్రోత్సహించారు. ఎన్.సి.సి. ర్యాంకులు విశ్వాసం, బాధ్యత, నాయకత్వం, సేవకు ప్రతీకలని నిర్వాహకులు ప్రకటించారు. క్యాడెట్లు ఆదర్శంగా నిలిచి తమ తోటి క్యాడెట్లకు స్ఫూర్తినివ్వాలని సూచించారు. కొత్తగా పదోన్నతి పొందిన క్యాడెట్లు తమ కొత్త పాత్రలు, బాధ్యతలలో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ చేసిన కరతాళ ధ్వనులతో ఈ వేడుక ముగిసింది. పదోన్నతి పొందిన క్యాడెట్లు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ విలువలను నిలబెడతారని, వారి ఆదర్శప్రాయమైన ప్రవర్తన, నిబద్ధత ద్వారా గీతంకు గర్వకారణంగా నిలుస్తారని గీతం ఎన్.సి.సి. యూనిట్ విశ్వాసం వ్యక్తపరిచింది.

పోషకాహార భద్రతతోనే ఆరోగ్య సమాజం

మహిళల్లో పోషకాహారంపై అవగాహన పెంపొందించాలి


గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 7 :

మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, సమతుల్య ఆహారంపై అవగాహన పెంపొందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్--పోషణ మాసం వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, మహిళలకు అందిస్తున్న పోషకాహార సేవలు, ఆరోగ్య కార్యక్రమాలను ఆమె పరిశీలించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన కుటుంబానికి మహిళల ఆరోగ్యం పునాది వంటిదని అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోషకాహార లోపం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, అందువల్ల చిన్నారులకు చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటిలో పోషకాహారంపై అవగాహన పెరిగితేనే సమాజంలో ఆరోగ్యకరమైన మార్పు సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. పోషణ్ అభియాన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను ఆమె అభినందించారు. పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై గ్రామాలు, కాలనీల్లో మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ జయరాం నాయక్, ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్, రామ్మోహన్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):

అచ్చంపేట అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు లోని చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధి పనులను గురువారం కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు. చెంచుల సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, కళలు, ఆధారాలను ప్రతిబింబించేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాంకేతికలతో పాటు సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించే విధంగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ మరియు స్థానిక మండల అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిద్దాపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్, ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

విద్యార్థులకు అందుతున్న భోజనం, విద్యాబోధన, మౌలిక వసతులపై ఆరా

సిద్దాపూర్ గ్రామ శివారులో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు స్థల పరిశీలన

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని సిద్దాపూర్ గ్రామంలో గురువారం ప్రభుత్వ బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని ఛాబ్రాతో కలిసి పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, ఉపాధ్యాయుల బోధన తీరు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ సకాలంలో భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయంపై అధికారులు ఆరా తీశారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, భోజన ఏర్పాట్లు, పాఠశాలలోఅమలవుతున్న నిర్వహణ విధానాల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండటం వారి ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో ముఖ్యమని ఈ తనిఖీ ప్రాధాన్యతను తెలియజేసింది.అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను ఏ విధంగా బోధిస్తున్నారనే విషయాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన స్థాయి, తరగతుల నిర్వహణ, బోధనకు సంబంధించిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలలో విద్యను సక్రమంగా అభ్యసించేందుకు అన కూలమైన వాతావరణం ఉందా అనే అంశాన్ని పరిశీలించారు .పాఠశాలకు కొంతమంది విద్యార్థులు తరచుగా గైర్హాజరవుతున్నట్లు గుర్తించిన అధికారులు, అందుకు గల కారణాలను సంబంధితఉ పాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను గుర్తించడం ద్వారా వారి చదువుకు ఆటంకం కలగకుండా చూడాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పరిశీలించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చదువులో రాణించేలా ఉపాధ్యాయులు తగిన శ్రద్ధ తీసుకోవాల్సిన ప్రాధాన్యతను గుర్తించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతుల గురించి కలెక్టర్, ఎమ్మెల్యే నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న సదుపా యాలు, రోజువారీ అవసరాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం ద్వారా పాఠశాల నిర్వహణలో ఉన్న అంశాలను సమీక్షించేందుకు అధికారులు ప్రయత్నించారు పాఠశాల తనిఖీ అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సబ్ కలెక్టర్ సలోని ఛాబ్రా సిద్దాపూర్ గ్రామ శివారులో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు క్రీడా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రాంగణం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని క్షేత్రస్థాయిలోపరిశీలించారు.క్రీడా ప్రాంగణం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు వ్యాయామం, క్రీడల్లో పాల్గొనేందుకు అవసరమైన వసతులు కల్పించే అవకాశం ఉంటుంది. యువత శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకునేందుకు ఇలాంటి సదుపాయాలు ఉపయోగప డతాయని తెలిపారు.సిద్దాపూర్ గ్రామంలో ఒకవైపు గిరిజన ఆశ్రమ పాఠశాల పనితీరునుపరిశీలించడంతో పాటు, మరోవైపు తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టడం ద్వారా విద్య, క్రీడలకు సంబంధించిన అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం, యువతకు క్రీడా సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన అంశాలుగా నిలుస్తాయి.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాదు అక్టోబర్ 08 (మీడియా టుడే ప్రతినిధి):

సిరికొండ మండలం పెద్దవాల్గోట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించారు. పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థినులు విష కీటకాల బారినపడితే ఎవరు బాధ్యులని నిలదీశారు. వెంటనే పరిసరాలను శుభ్రం చేయించాలని, దోమలు వృద్ధి చెందకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ విధానంలో అమలు చేస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. పలువురు సిబ్బంది అటెండెన్స్ నమోదు వివరాలలో తేడాలు ఉన్నట్లు గమనించిన కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హాజరులో లోపాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణాల పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులను ప్రశ్నించారు. కస్తూర్బా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, తక్షణమే పనులు చేపట్టి నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నాసిరకం బియ్యం, సరుకులు కేటాయిస్తే వెంటనే మండల అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఆర్.ఓ ప్లాంట్ నిరుపయోగంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్, మరమ్మత్తులు చేయించాలని, వీలుపడని పక్షంలో కొత్త ప్లాంట్ కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. పాఠశాల ఆవరణ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, తాను వారం పది రోజుల తర్వాత మళ్లీ పాఠశాలను సందర్శిస్తానని, ఆలోగా అన్ని లోటుపాట్లను చక్కదిద్దుకోవాలని సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లను క్రమం తప్పకుండా సందర్శిస్తూ నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించాలని మండల అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ ఆరీఫ్ అహ్మద్, ఎంఈఓ రమేష్, కెజీబీవీ స్పెషల్ ఆఫీసర్ షేక్ పర్వీన్ తదితరులు ఉన్నారు.

సాకి చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలకు భారీ ఏర్పాట్లు

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు.. సినీ, జానపద కళాకారులతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 7 :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పటాన్చెరు నియోజకవర్గంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై అక్టోబర్ 18న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను సైబరాబాద్ మునిసిపల్ అధికారులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా పటాన్ చెరు , జెపి కాలనీ డివిజన్లో పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన వేలాది మంది మహిళలు సాకి చెరువు కట్టకు తరలి వస్తారని.. అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళలు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక లైటింగ్, విశాలమైన పార్కింగ్, ఆకర్షణీయమైన వేదిక, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే ఘాట్ వద్ద భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా గజ ఈతగాళ్లను ప్రత్యేకంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకల్లో సినీ, జానపద కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు పెద్ద సంఖ్యలో సాకి చెరువు కట్టకు తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా, సురక్షితంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు. సాకి చెరువుతోపాటు బండలగూడ, రామచంద్రాపురం, అమీన్ పూర్, బీరంగూడ, తెల్లాపూర్, ముత్తంగి, బొల్లారం పరిధిలోని బతుకమ్మ ఘాట్లను సైతం సద్దుల బతుకమ్మ పండుగకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ కృష్ణవేణి, ఏఈలు లావణ్య, ఫైజన్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్, నక్కలగండి రిజర్వాయర్ పనులపై క్షేత్రస్థాయి పరిశీలన

ముంపు బాధితుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

నిర్వాసితులకు మెరుగైన పునరావాస సౌకర్యాలు కల్పించే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉంది.

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్.



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్, నక్కలగండి రిజర్వాయర్ పనులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మన్నెవారిపల్లి సమీపంలోని ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నక్కలగండి రిజర్వాయర్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రాజెక్టు నిర్మాణ పురోగతి, ముంపు ప్రాంతాలు, భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పరిహారం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నక్కలగండి రిజర్వాయర్ ముంపు పరిధిలోని మర్లపాడు తండా, కేశతాండలోని రీ-లోకేటెడ్ (ఆర్ అండ్ ఆర్) స్థలాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ పరిశీలించారు. పునరావాస ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, రహదారులు తదితర సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముంపునకు గురవుతున్న మర్లపాడు తండా గ్రామస్తులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పునరావాసం, పరిహారం, భూములు, మౌలిక వసతులు తదితర అంశాలపై గ్రామస్తులు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ నక్కలగండి రిజర్వాయర్ ముంపు ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పునరావాసం, పరిహారం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ముంపు బాధితుల సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పునరావాస ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నక్కలగండి రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ముంపునకు గురవుతున్న కుటుంబాల ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.నిర్వాసితులకు న్యాయబద్ధమైన పరిహారంతో పాటు, వారి భవిష్యత్ జీవనానికి ఉపయోగపడే విధంగా మెరుగైన పునరావాస సౌకర్యాలు కల్పించేలా చర్యలు ప్రభుత్వం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఎస్ఎల్‌బీసీ అవుట్‌లెట్ టన్నెల్, నక్కలగండి రిజర్వాయర్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనులు ముందుకుసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రైతాంగానికి, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో ఇటీవల మృతి చెందిన మేడిపూరి రాజేశ్వర్ కుటుంబాన్ని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పరామర్శించారు.ఈ సందర్భంగా రాజేశ్వర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి బాధలో తాము భాగస్వాములమని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదుల్ గారు, బల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల మల్ల రాంప్రసాద్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ నారాముల కాశన్న, మోహన్ గౌడ్,హుస్సేన్, వివిధవార్డు మెంబర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని కోరుకున్నారు

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమరాబాద్ మండల పరిధిలో గల పాతాళ గంగ లోని శ్రీశైలం ఎడమ గట్టు ఎస్ ఎల్ బి సి సొరంగం పనులను టీపీఎస్సీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటలతో కలిసి పరిశీలించారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలోని షియర్ జోన్‌ను దాటిన తవ్వకాలు ఐదారు నెలల్లో సుమారు 700 మీటర్ల పురోగతిఅదనపు యంత్రాలు, జర్మనీ నుంచి వచ్చే లోకోమోటివ్‌తో పనుల వేగం పెంపు.2028 జూన్ నాటికి నీటి సరఫరా లక్ష్యం.కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం.2028 జూన్ నాటికి నీటిని అందించేందుకు పక్కా కార్యాచరణ రూపొందించి, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.మొత్తం 43.968 కిలోమీటర్ల ప్రధాన సొరంగం పనులు సుమారు 79 శాతం పూర్తయ్యాయని, మరో 9.1 కిమీల మేర తవ్వకాలు మిగిలున్నాయని అధికారులు వివరించారు.త్వరలోనే పనులు పూర్తి చేసి త్రాగు సాగునీటి నీటిని వినియోగించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఇంజనీర్లు, పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ / ఎలివేటెడ్ కారిడార్ పనుల కోసం ప్రాథమిక స్థల పరిశీలన మరియు సర్వే ప్రక్రియ



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):

అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో ప్రతిపాదిత హైదరాబాద్ బ్యాంగుళూర్ బుల్లెట్ ట్రైన్ (హై స్పీడ్ ట్రైన్ కారిడార్ మరియు దానికి సంబంధించిన సబ్ స్టేషన్/ ఎలివేటెడ్ కారిడార్ పనుల కోసం ప్రాథమిక స్థల పరిశీలన మరియు సర్వే ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అచ్చంపేట డివిజన్ సబ్ కలెక్టర్/ ఆర్డీవో తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం పరిశీలించారు.హైదరాబాద్ (శంషాబాద్) నుంచి ప్రారంభమై ఫ్యూచర్ సిటీ, అమంగల్, మన్ననూర్, శ్రీశైలం మీదుగా బెంగళూరుకు ఈ బుల్లెట్ రైలు మార్గం ప్రతిపాదించబడింది. అచ్చంపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామం వద్ద నుంచే దాదాపు 54.9 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ రోడ్/రైల్ కారిడార్ ప్రారంభమై శ్రీశైలం పాతాళగంగ వరకు వెళుతుంది.పర్యావరణ రక్షణ నల్లమల అటవీ ప్రాంతం మరియు వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ మార్గంలో ప్రత్యేక ఎలివేటెడ్ వయాడక్ట్‌లు మరియు కృష్ణానదిపై ప్రత్యేక సస్పెన్షన్ బ్రిడ్జిని నిర్మించనున్నారు..ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిపై దుష్ప్రచారం తగదు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్8(మీడియా టుడే)



శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిని ఏమాత్రం ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు కలెక్టరేట్ వద్ద సమావేశం ముగించుకొని బయలుదేరుతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం గురించి మహిళల స్పందనను తెలుసుకోవడానికి ఆయన బస్సు ఎక్కారని తన కూతురు లాంటి అమ్మాయితో చేయి పట్టుకొని ఆప్యాయతతో మాట్లాడితే సంస్కారం లేని నాయకులు ఎమ్మెల్యే పైన సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని అన్నారు దమ్ముంటే అభివృద్ధిపై ప్రశ్నించాలని రాజకీయ విమర్శ చేస్తే హుందాగా ఉండాలని ఇట్లా ఆడపిల్లల గౌరవాలకు భంగం కలిగించేలా ఉండొద్దని హితవు పలికారు ప్రతీ మహిళను తన తల్లిలా చెల్లిలా పలకరించే రంగారెడ్డి తన రాజకీయ జీవితంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి గౌరవిస్తారని అన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే తట్టుకోలేని బిఆర్ఎస్ నాయకులు కుళ్ళుతో విమర్శించడానికి ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఇలాంటి వారిని క్షమించి వదిలేస్తే సమాజానికి మంచిదికాదని మరోసారి ఆడపిల్లల గౌరవానికి భంగం కలిగేలా సోషల్ మీడియాలో వక్రీకరణలు చేయకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు

సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో శంకుస్థాపన

జిల్లా కలెక్టర్ గారితో కలిసి పరిశీలన చేసిన ఎమ్మెల్యే

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో నిర్మించనున్న విద్యుత్తు సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని జిల్లా కలెక్టర్ తో కలసి గురువారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు .గ్రామంలోని పురుగు ల గుట్ట ప్రాంతంలో సబ్‌స్టే షన్ ప్రతిపాదిత స్థలాన్ని సబ్‌స్టేషన్ ని ర్మాణం పూర్తయితే మన్ననూ రు పరిసర గ్రామంలో నాణ్య మైన విద్యుత్తు సరఫరా సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్/ ఆర్డీవో , తాసిల్దార్ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తండాలో తీరనున్న డ్రైనేజీ, తాగునీటి కష్టాలు

యాచారం, అక్టోబర్ 8(మీడియా టుడే)



మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని బొల్లిగుట్ట తండా అభివృద్ధికి మరో అడుగు పడింది. దశాబ్దాలుగా తండా ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది.రూ.15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్, స్థానిక వార్డు సభ్యులు గోవర్ధన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బొల్లిగుట్ట తండా అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో తండాలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ఇబ్బందులు పడ్డారని, అలాగే తాగునీటి పైప్ లైన్ పాతబడి లీకేజీలు ఏర్పడ్డాయని తెలిపారు. ఇప్పుడు నూతనంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మించడంతో పాటు, కొత్త వాటర్ పైప్ లైన్ వేయడం ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందని పేర్కొన్నారు.గ్రామంలోని ప్రతి తండా, ప్రతి వార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని, నిధుల కొరత లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

నల్లమల్ల అటవీ ప్రాంతంలో వివిధ రంగుల్లో కనువిందు చేస్తున్న నవరంగ్ పిట్టలు



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 8):

నాగర్ కర్నూలు జిల్లా నల్లమల్ల అడవి ప్రాంతంలో పచ్చని చెట్ల మధ్య ప్రకృతి సోయగాలతో నిలవైన అడవి ప్రాంతంలో వివిధ రంగుల్లో నవరంగ్ పిట్టలు మధురమైన గానంతో కనువిందు చేస్తున్నాయి. నల్లమల జీవో వైవిధ్యానికి మరో ఆభరణంగా నిలుస్తున్నాయి. ఈ పక్షులు. నవరంగ్ పిట్టలు చిన్న శరీరశీ ఆకుపచ్చని రెక్కలు నీలం రంగులో తోక, పసుపు బంగారం రంగు పోలిన పొట్ట నలుపు తెలుపు రంగులతో తల భాగం ఇలా వివిధ రంగులను శరీర ఆకృతిని పోలి ఉంటాయి. అందుకే వాటిని నవరంగ్ పిట్టలు అంటారు. అచ్చంపేట పట్టణంలోని జర్నలిస్టు గారి ఇంట్లో అది రావడం జరిగింది గమనించిన జర్నలిస్ట్ జహంగీర్ దానిని సురక్షితంగా బంధించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి అప్పగించారు. ఇవి కంటికి కనిపించడం అరుదుగా ఉంటుందని చెట్ల పైన ఉండి వాటి కూతతోనే గుర్తుపట్టగలమని ఇవి చెట్లపై, ఆకుల మధ్య, పొదల మధ్య, ఆహారాన్ని వెతుక్కుంటూ ఉంటాయని, కీటకాలు, పురుగులను, ఆహారంగా తీసుకుంటాయని, దట్టమైన పొదల్లో దాగి ఉండే వీటిని గుర్తించడం కష్టమని అటవీశాఖ అధికారులు తెలిపారు. అయితే తెల్లవారుజామున- సాయంకాలం వేళల్లో వీటి కూతలను బట్టి గుర్తించవచ్చని పక్షుల ప్రేమికులు అంటున్నారు. భారత ఉపఖండంలో విస్తృతంగా కనిపించే ఈ పక్షి హిమాలయ పాద ప్రాంతాలు మధ్య భారతదేశం పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు, దక్షిణ భారతదేశంలోని అడవులు వంటి ప్రాంతాల్లో ఉంటాయని ముఖ్యంగా అడవులు, పొదలు, తేమతో కూడిన సహజ వాతావరణం ఉన్న ప్రాంతాల్లో దీని కి అనుకూలమైన నివాసాలని అంటున్నారు అధికారులు తెలంగాణలోని అటవీ ప్రాంతంలోనూ నవరంగా పెట్టను చూడవచ్చు నల్లమల అడవి ప్రాంతం వంటి విస్తారమైన సహజ ఆవాసాలు ఇలాంటి పక్షులకు ఆహారం,ఆశ్రయం కల్పిస్తున్నాయి. నల్లమల జీవవైద్యానికి ఇవి మరో గుర్తు అని నల్లమల అటవీ ప్రాంతం అంటే కేవలం పులులు, చిరుతలు, జింకలు, ఎలుగుబంటలకే కాకుండా వందలాది పక్షి జాతులకు కూడా నిలయంగా ఉందని, వాటిలో నవరంగ్ పిట్ట ప్రత్యక్షమైందని తెలిపారు. అడవి నేలపై జీవించే ఈ పక్షి ఉనికి సహజమైన అటవీ వాతావరణం పొదలు ఆకులు పొరలు కీటక జీవవైద్యం వంటి అంశాలతో ముడిపడి ఉంటుందన్నారు.

అడవుల పరిరక్షణకు పక్షులే ప్రకృతి సందేశం:-

అడవిలో వివిధ రంగుల పక్షులు స్వేచ్ఛగా సంచరిస్తూ ఉదయం సాయంత్రం వాటి కూతలు వినిపిస్తున్నాయి. అంటే అక్కడి ప్రకృతి ఇంకా జీవంతోనే ఉందని సంకేతం. నవరంగ్ పిట్ట వంటి పక్షుల నివాసాలను కాపాడటం అంటే కేవలం ఒక పక్షజాతిని రక్షించడం కాదని మొత్తం అటవీ జీవ వనాన్ని పరిరక్షించడం అని, పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణ నల్లమల అందాలను ఆస్వాదించే ప్రకృతి ప్రేమికులు పక్షి పరిశీలకులకు నవరంగ్ పిట్ట దర్శనం మరపురాని అనుభూతి కలిగిస్తుంది. అయితే పక్షుల సహజ జీవనానికి ఆటంకం కలగకుండా దూరం నుంచి పరిశీలించడం, గట్టిగా శబ్దాలు చేయకపోవడం, వాటి నివాస ప్రాంతాలను చెదరగొట్టకపోవడం, ఎంతో అవసరం, పచ్చని నలమల ఒడిలో ప్రకృతి అద్దిన రంగుల హరివిల్లు ఇదే నవరంగ్ పిట్ట నల్లమల జీవవైద్యంలో దాని స్థానం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది.

అర్హత కలిగి నా ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలి

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్--ఇండియా కూటమి పాదయాత్ర, జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్


భూపాలపల్లి/ మీడియా టుడే అక్టోబర్ 08



జయశంకర్ భూపాలపల్లి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాకు సంబంధించిన ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8లో తీసుకొచ్చిన మార్పులను తక్షణమే సవరించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.భూపాలపల్లి పట్టణంలోని హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్), టీజేఎస్ తదితర ఇండియా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా తరలివచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని అన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా ఎన్నికల వ్యవస్థ పనిచేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు, తొలగింపుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8కు సంబంధించిన మార్పులపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు.ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌అయిత ప్రకాష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని అన్నారు. అర్హులైన ఒక్కరి ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రం దేవేందర్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి మల్లేష్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పారదర్శకత, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ ప్రజాస్వామ్యానికి ప్రాథమిక అవసరాలని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు అన్ని ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు అయితే రాజిరెడ్డి, ఓరం సమ్మన్న, వెంకీ యాదవ్, లక్ష్మి, పరమేశ్వరి, ముత్యాల రాజయ్య, చంద్రన్న, కౌన్సిలర్లు బొడ్డు అశోక్, సహదేవుడు, అరుణ్ రావు, రాజు, రాధ, శారద, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్, భాస్కర్ రావు, కృష్ణారెడ్డి, అనిల్, పున్నం రవి, ఎండి రఫీ, ఓం ప్రకాష్, ట్రేడ్ యూనియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శ్రీదేవి, మాలతి, ఏక్ రవి, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రాజేందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, పని రజనీకాంత్, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్, అఖిల్, ప్రేమ్ రాజు, కార్తీక్, ఆలయ కమిటీ చైర్మన్ సమయ పద్మక్క, కోమల, పుష్ప, వికాస్, ఏఐఎస్ఎఫ్ జోసఫ్, సీపీఎం నాయకులు రమేష్, సీపీఐ నాయకులు శ్రీకాంత్, పవన్, రాజేందర్, మునికుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.ఓటు హక్కు మన హక్కు ప్రజాస్వామ్య పరిరక్షణ మన బాధ్యత" అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.

బాలికల సర్వతోముఖ అభివృద్ధికి స్నేహ సంఘాలు తోడ్పాటు కావాలి

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,అక్టోబర్ 08

దేశానికి నిజమైన సంపద యువతేనని, యువత సన్మార్గంలో నడిచినప్పుడే దేశ భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ అన్నారు. గీసుకొండ మండలంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సి పాల్ శోభాదేవి అధ్యక్షతన నిర్వహిం చిన కార్యక్ర మంలో విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. యువతను మంచి మార్గంలో నడిపిస్తూ,దేశానికి అవసరమైన మానవ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత పౌర సమాజంపై ఉందన్నారు .గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో గతంలో స్నేహ పైలట్ ప్రాజెక్టు ద్వారా కిషోర బాలికల సాధికారత కోసం చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావడంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్నేహ సంఘాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన చదువుతున్న, చదువు మానేసిన, చదువుకోని బాలికల రక్షణ, సంరక్షణ, పౌష్టికాహారం, విద్య, సాధికారత, ఆరోగ్యం వంటి అంశాలపై స్నేహ సంఘాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.అలాగే మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ముప్పు,చట్టాల వినియోగం, అత్యవసర సహాయ టోల్‌ఫ్రీ నంబర్లు తదితర అంశాలపై స్నేహ సమావేశాల్లో బాలికలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఈశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాకర్, రాజేందర్, మహేందర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలంటే నేడు ధర్నా


అచ్చంపేట (అక్టోబర్ 8)వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలంటే నేడు ధర్నా

అచ్చంపేట (అక్టోబర్ 8) జన సూర్య శ్రీ



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట మున్సిపాలిటీలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలంటు ఇంద్రనగర్, మహేంద్ర నగరు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలలో తిరిగి ఉపాధి కూలీలపై గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. నేడు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాసా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ ఎస్ మల్లేష్ మాట్లాడుతూ గతంలో అచ్చంపేట పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించినారు ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా నియమించినారని,2015 లో మున్సిపాలిటీ అయిన తర్వాత ఉపాధి పనులను తీసివేయడం జరిగిందని ఇప్పుడు ఉపాధి హామీ పనులను పునరుద్ధరించి కూలీలకు పని కల్పించాలని కొత్తగా తెచ్చినటువంటి వి బి జి రాంజీ బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పెంటమ్మ, చెన్నమ్మ, పార్వతమ్మ, కూలీలు పాల్గొన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట మున్సిపాలిటీలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలంటు ఇంద్రనగర్, మహేంద్ర నగరు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలలో తిరిగి ఉపాధి కూలీలపై గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. నేడు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యాసా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ ఎస్ మల్లేష్ మాట్లాడుతూ గతంలో అచ్చంపేట పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించినారు ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా నియమించినారని,2015 లో మున్సిపాలిటీ అయిన తర్వాత ఉపాధి పనులను తీసివేయడం జరిగిందని ఇప్పుడు ఉపాధి హామీ పనులను పునరుద్ధరించి కూలీలకు పని కల్పించాలని కొత్తగా తెచ్చినటువంటి వి బి జి రాంజీ బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేడు పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని కూలీలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పెంటమ్మ, చెన్నమ్మ, పార్వతమ్మ, కూలీలు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశం



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 08)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశంని బిజెపి సీనియర్ నాయకులు మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎంపీ డీకే అరుణమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ రిజర్వాయర్ల కెపాసిటీ పెంచి.జేబులు నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడి గొంగళి అక్కడే వేసి పోతారు. మూడేళ్లలో తట్టెడు మట్టి ఎందుకు తీయలేదు.అని ప్రశ్నించారు రెండేళ్లలో పూర్తి చేస్తారా..?కాంగ్రెస్ నేతలకు కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారు.దీనిని ప్రజా ప్రభుత్వం అంటారా..?నాడు మంత్రిగా ఉనప్పుడు అర్హులందరికీ ఇండ్లు ఇచ్చాం పార్టీలు చూడలేదు అని గుర్తు చేశారు మున్సిపాలిటీ లో టాక్స్ లు ఎదేచ్ఛగా కోట్లు వసూలు చేసి.. లక్షల లెక్కలు మాత్రమే చూపుతున్నారు. అధికారులు పాలకులు సిబ్బంది కలిసి జేబులు నింపుకుంటున్నారు.ఇలాగే సాగితే. గద్వాల్ ను నాలుగు రోజులలో అమ్మేస్తారు.రాత్రికి రాత్రి మంత్రులు ఎమ్మెల్యేలు కర్ణాటక వెళ్లి డ్రామా చేశారు.వర్షాలతో వచ్చిన నీళ్లను.కర్ణాటక ప్రభుత్వం విడుదల చేసిన నీళ్లుగా అబద్ధపు ప్రచారం చేసి ప్రజలను రైతులను మోసం చేశారు.కర్ణాటక ప్రభుత్వం తెలంగాణకి చుక్క నీరు విడుదల చేయలేదు.నీటి కోసం రైతులు ఆందోళన చేస్తే కేసులు నమోదు చేస్తున్నారు.డబ్బులతో ఓట్లు కొనుగోలు చేసి గద్వాల్ లో నాడు ఎ=నా గెలిచింది ఎమ్మెల్యేలు, సంపాదించుకునేందుకు అయ్యామని అనుకుంటున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. బీజేపీ ప్రతి ఒక్కరి గుండెల్లో ఉంది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్కోబే, జిల్లా ఉపాధ్యక్షుడు బలిగేరా నల్లా రెడ్డి,జిల్లా కోశాధికారి మీర్జాపురం రామచంద్రరెడ్డి గద్వాల పోతీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అక్కల రమాదేవి, బిజెపిఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,ఓబీసీ మోర్చా దాస్,మండల అధ్యక్షుడు గట్టు సురేష్,కౌన్సిలర్లు శాలన్న,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు

కీసర పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో ఏం జరుగుతుంది

అక్రమార్జన ధ్యేయంగా కొంతమంది పనిచేస్తున్నారా?



మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 08

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోజుకొక భూ వివాదం కేసు వెలుగులోకి రావడంతో ప్రజలు ఆశ్చర్యాన్నికి గురి అవుతున్నారు. ఈ ప్రాంతాలలో ప్లాట్లు కొనాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందని, రూపాయి రూపాయి కూడ బెట్టి చిన్న స్థలం కొంటే ఏమి జరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కొంతమంది ఇలాంటి అక్రమార్జనులతో రాజభోగాలు అనుభవిస్తున్నారా? ప్రభుత్వ అధికారుల నుండి వీరికి సహాయ సహకారాలు అందుతున్నాయా? ఇలాంటి అనేక అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో సామాన్యుడి పని కావాలంటే పదిసార్లు ప్రదక్షిణ చేయాల్సిందేనని, భరీదైన కార్లలో వచ్చి మామూలు ముట్టు చెబితే క్షణాల్లో ఏ పనైనా పూర్తవుతుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జరిగే ఈ అవినీతి కార్యకలాపాలలో ప్రభుత్వ అధికారుల ప్రమేయం ఎంతవరకు ఉందో మొదటగా నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి అవినీతి కార్యకలాపాలు కొనసాగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి, సామాన్య ప్రజలు మోసపోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

జీవో 25ను వెంటనే సవరించాలి

ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు

పెండింగ్ బిల్లులు చెల్లించి పీఆర్సీ ప్రకటించాలి

-- తపస్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 8

కొత్తపల్లి: ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు డిమాండ్ చేశారు.కొత్తపల్లి మండలంలో నిర్వహించిన తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి, 53 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని ప్రకటించాలని కోరారు.జీవో 25ను సవరించి ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, డీఎస్సీ--2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఆదర్శ/గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలను 010 పద్దు కింద చెల్లించి ప్రభుత్వంలో విలీనం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయినులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.తపస్ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి, రేకుర్తి, లక్ష్మీపూర్, మల్కాపూర్, ఆసిఫ్‌నగర్, నాగుల మల్యాల, తమిళ కాలనీ, ఎల్లందల్, కమాన్‌పూర్, చింతకుంట గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కమిటీ బాధ్యులు కే. హరిచరణ్, కొత్తపల్లి మండల అధ్యక్షుడు కూరెల్ల మహేందర్, ప్రధాన కార్యదర్శి బొద్దుల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జి. కృష్ణమూర్తితో పాటు పలువురు తపస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాములపర్తి పీఎం శ్రీ పాఠశాలలో యూనిఫాంల నాణ్యత పరిశీలన

విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేసిన సెర్ప్ డైరెక్టర్ రజిత




మార్కుక్ అక్టోబర్ 08 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని పాములపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సెర్ప్ డైరెక్టర్ రజిత గురువారం సందర్శించారు. విద్యార్థులకు అందించిన యూనిఫాంల వస్త్ర నాణ్యత కుట్టు పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా రజిత విద్యార్థులతో నేరుగా మాట్లాడి యూనిఫాంలు సౌకర్యంగా ఉన్నాయా కుట్టు ఎలా ఉంది వస్త్ర నాణ్యత ఎలా ఉందనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.యూనిఫాంల నాణ్యత కుట్టు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. యూనిఫాంల కుట్టు పనులు చేపట్టిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు తగిన సూచనలు అందించారు.విస్తృతంలో యూనిఫాంల కుట్టు ఎలా ఉండాలి ఎలాంటి మెరుగుదలలు అవసరమనే అంశాలపై విద్యార్థులు అధికారుల అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ సుధీర్, డీపీఎం వాసు, విద్యాసాగర్, ఏపీఎం యాదగిరి , మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతిసైదా, సీసీ పద్మలత , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించిన డి.ఎస్.పి

గణపురం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు



భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 08

గణపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ సంపత్ రావు జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా భూపాలపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావు వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం గణపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

దళితుల పేదల భూములపై దళిత పైరవీకారుల పెత్తనమా

జమ్మిచేడు శివారులో సర్వే నంబర్ 322లోని 28 గుంటల భూమిలో 13 గుంటల వాటాపై వివాదం

గ్రామపెద్దల సమక్షంలో తీర్మానం.. అమలులో మాత్రం తీరని అన్యాయం?

13 గుంటల వాటాలో 7 గుంటలే దక్కాయని కుటుంబ సభ్యుల ఆరోపణ



గ్రామపెద్దల సమక్షంలో జరిగిన తీర్మానం, పట్టా పత్రాలు, ఇతర భూ రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 08)

గద్వాల పట్టణంలోని జమ్మిచేడు శివారులోని సర్వే నంబర్ 322లో ఉన్న 28 గుంటల భూమి వాటాల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. మహారాణి అదిలక్ష్మీ దేవమ్మకు సంబంధించిన ఈ భూమిలో బతుకమ్మ, బొజ్జన్న కుటుంబాలకు చెందిన అన్నదమ్ములకు వాటాలు ఉన్నట్లు సంబంధిత కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. అయితే పేద, దళిత కుటుంబాలకు చెందాల్సిన భూమి వాటాల విషయంలోనే కొందరు మధ్యవర్తుల జోక్యం పెరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.2008లో గ్రామపెద్దల సమక్షంలో జరిగిన చర్చల్లో పట్టా ఉన్న వారితో పాటు పట్టా లేని కుటుంబ సభ్యులు, ముఖ్యంగా దివ్యాంగులు ఉన్న కుటుంబాలకు కూడా న్యాయం జరిగేలా వాటాలు కేటాయించాలని నిర్ణయించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. పట్టా లేని వారికి వారి వాటా ప్రకారం 13 గుంటల భూమి కేటాయించాలని అప్పట్లో తీర్మానం చేసినట్లు పేర్కొంటున్నారు.

తీర్మానం కాగితాలకే పరిమితమైందా?

గ్రామపెద్దల సమక్షంలో తీర్మానం జరిగినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అది పూర్తిస్థాయిలో అమలు కాలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమకు రావాల్సిన 13 గుంటల వాటాలో కేవలం 7 గుంటల భూమినే చూపించి మిగిలిన వాటాపై స్పష్టత ఇవ్వలేదని వాపోతున్నారు.ఇదే సమయంలో దళిత కుటుంబానికి చెందిన భూమి వ్యవహారంలో కొందరు దళిత పైరవీకారులు జోక్యం చేసుకుని తమ పెత్తనం చలాయిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. తమ కుటుంబంలో పట్టా లేని వారు, దివ్యాంగులు ఉన్నప్పటికీ వారి పరిస్థితిని పట్టించుకోకుండా, వారి హక్కులను చిన్నచూపు చూస్తూ వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేదల హక్కులపై పైరవీకారుల పెత్తనమా?

దళిత కుటుంబాలకు చెందాల్సిన భూమిలో వారి హక్కుల పరిరక్షణకు నిలబడాల్సిన వారే మధ్యవర్తులుగా మారి వ్యవహారాన్ని ప్రభావితం చేస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పేద దళిత కుటుంబాలకు న్యాయం చేయాల్సిన చోటవారిపైనే పెత్తనం చలాయించే పరిస్థితి ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. తమకు రావాల్సిన 13 గుంటల వాటాలో 7 గుంటలే దక్కాయని, మిగిలిన భూమిపై తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. 2008లో

అధికారుల విచారణతోనే అసలు విషయం తేలేనా?

భూమి హక్కులు, వాటాల పంపకం, గతంలో జరిగిన తీర్మానం, ప్రస్తుతం భూమిపై ఉన్న పరిస్థితిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. రికార్డులను పరిశీలించి, వాస్తవ హక్కుదారులను గుర్తించి, పేద దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. తీర్మానం ఏమిటి? వాస్తవంగా ఎంత భూమి ఎవరి వాటా? ప్రస్తుతం 7 గుంటలే ఎందుకు దక్కాయి? మిగిలిన 6 గుంటల పరిస్థితి ఏమిటి? అనే ప్రశ్నలకు అధికారుల విచారణతో స్పష్టత రావాల్సి ఉంది.

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి

మండల విద్యాధి కారి వెంకటరాములు -బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి

మండల అధ్యక్షులు గుర్రాల నర్సింలు సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్



మర్కుక్ అక్టోబర్ 08మీడియా టూ డే

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత షూస్, బెల్ట్, సాక్సుల పంపిణీ కార్యక్రమం మార్కుక్ మండలం దామరకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వెంకట రాములు మండల అధ్యక్షులు గుర్రాల నర్సింలు సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ హాజరయ్యారు.ప్రధానోపాధ్యాయులు తో కలిసి విద్యార్థులకు షూస్ బెల్ట్ సాక్సులను అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట రాములుమాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపడుతోందని, యూనిఫాం, పుస్తకాలతో పాటు ఇప్పుడు షూ, బెల్ట్, సాక్సులు కూడా అందిస్తూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దు తోందన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఇచ్చిన వస్తువులను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.మండల అధ్యక్షులు గుర్రాల నర్సింలు సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి విజయ రమేష్,వార్డు సభ్యులు రాజబోయిన రమేష్, బక్కల సంజీవ,బక్కల ప్రభు,ఎండి లతీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి గౌడ్, ఉపాధ్యక్షులు పిట్టల రమేష్,యూత్ అధ్యక్షులు రాజబోయిన ఐలేని,ఉపాధ్యక్షులు లింగా అఖిల్, ఎంఈఓ వెంకట్రాములు, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు, ప్రైమరీ, హైస్కూల్ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలి

ఐలు దేశ వ్యాప్త నిరసనలకు పిలుపు

ఐలు జాతీయ అధ్యక్షుడు బికాష్ రంజన్ భట్టాచార్య నివాసంపై దాడిని తీవ్రంగా ఖండించండి

మామిడి వెంకటరెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే ,సెప్టెంబర్ 08:రామన్నపేట,ప్రతినిధి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జాతీయ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య వారి కోల్‌కతాలోని నివాసంపై ఈరోజు తెల్లవారుజామున దుండగులు దాడి చేసి, కిటికీ అద్దాలను పగులగొట్టి,సీసీటీవీ కెమెరాను ధ్వంసం చేయడాన్ని మామిడి వెంకటరెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,ప్రధాన ఎన్నికల కమిషనర్ (సి ఈ సి) నిరంకుశ చర్యలకు,ూ×= ప్రక్రియకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న భట్టాచార్యను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఈ దాడి జరిగిందని అన్నారు.బీజేపీ--ఆర్ఎస్ఎస్ మద్దతు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దుండగుల ఈ చర్యను ఖండిస్తూ,దాడికి పాల్పడిన వారిని, ప్రేరేపించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని వివిధ కోర్టుల వద్ద న్యాయవాదులపై జరుగుతున్న వరుస దాడులు న్యాయవాద వృత్తి స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్య హక్కులకు తీవ్ర ముప్పుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేసింది.దాడులపై నిష్పాక్షిక విచారణ జరిపి, బాధ్యులను శిక్షించాలని, న్యాయవాదులకు తగిన భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఐలు కమిటీలు, న్యాయవాదులు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో బోల్లెపల్లి కుమార్ భువనగిరి జిల్లా అధ్యక్షులు,మోహన్ జగత్ నేహాల్,సీసా శ్రీనివాస్, శ్రీహరి,రాజశేఖర్ రెడ్డి, కిషన్,భాస్కరరెడ్డి, ఐలయ్య, మల్లేష్,హమీద్ తదితరులు పాల్గొన్నారు

టేకుమట్ల మండలంలో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకోని ఆర్థికారులు

టేకుమట్ల బెల్టు షాపులను నియంత్రించడంలో ఎక్సైజ్ అధికారుల విఫలం - వైన్ షాపుల దందా అరికట్టాలి


అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో మునిగిపోతూ నిర్లక్ష్యంగా ఎక్స్ంజ - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ



భూపాలపల్లి/ టేకుమట్ల మీడియా టుడే అక్టోబర్ 08

ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు మాదుగుల వీరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రామచందర్ మాదిగహాజరై మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి రెండు వైన్ షాపులకు ఒక షాప్ కు మాత్రమే సిట్టింగ్ ఉన్నది ఇంకో షాపు విచ్చలవిడిగా గ్రామాలలో ఉన్నటువంటి బెల్టు షాపులకు అధిక రేట్లకు మందు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు ఒక గ్రామానికి 5 6 బెల్ట్ షాపులు ఉన్నాయి మంచినీళ్ల కంటే మందు విపరీతంగా దొరుకుతుంది గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి యువకులు మద్యానికి బానిసై జీవితం మధ్యలోనే ముగిసి పోతుంది. అనే విధంగా విచ్చలవిడిగా నడుస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకుండా మామూళ్ల మత్తులో మునిగిపోతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉన్నారు తక్షణమే ఎక్సైజ్ సిఐని ఎస్ఐ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. అన్ని గ్రామాల్లో నడుస్తున్నటువంటి బెల్టు షాపుల్లో మద్యం ప్రియులకు అధికరేట్లకు బెల్ట్ షాపులు మద్యం ప్రియులను మోసం చేస్తున్నారు వారి జేబులను గుల్ల చేస్తా ఉన్నారు వాళ్ళ సంసారాలు రోడ్డుపడతాయి భార్య భర్తల గొడవలు విపరీతంగా పెరిగి పోతున్నాయి వీటిని అన్నింటిని కట్టడి చేయాల్సిన వారు పట్టించుకున్న పాపాన పోవడం లేదు వైన్ షాప్ దగ్గర విచ్చలవిడిగా మద్యం ప్రియులు వెహికిల్స్ పెట్టడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది తక్షణమే స్పందించి బెల్ట్ షాపును రద్దుచేసి వైన్ షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం లేకపోతే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ మండల కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం శంకర్ మాదిగ, గ్రామశాఖ అధ్యక్షులు మాడుగుల సదానందం, ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో "ప్రపంచ దృష్టి దినోత్సవం "



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 08 :

సమాజంలోని నిరుపేద మరియు అణగారిన వర్గాలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలను అందించాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, కరీంనగర్ లయన్స్ క్లబ్ వారు రేకుర్తిలోని డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మైదం శివకాంత్ పటేల్, కార్యదర్శి బట్టు వినోద్ పటేల్, మరియు కోశాధికారి మేతుకు కె. చైతన్య పాల్గొన్నారు. కంటి ఆసుపత్రి ఛైర్మన్ ప్రకాష్ హోల్లా, కోల అన్నారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది చింతల ప్రభాకర్, రాజు పాల్గొని, నివారించదగిన దృష్టి నష్టాన్ని అరికట్టడానికి క్రమం తప్పని కంటి పరీక్షలు, కంటి వ్యాధులను ముందుగానే గుర్తించడం మరియు సకాలంలో చికిత్స తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.డాక్టర్ భాస్కర్ మాడేకర్ ఛారిటబుల్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ లయన్స్ క్లబ్ యొక్క ఒక శాశ్వత ప్రాజెక్ట్. ఇది ఏడాది పొడవునా నిరుపేద ప్రజలకు సేవ చేయడానికి అంకితమై ఉంది. ఈ ఆసుపత్రి, సమాజంలోని అర్హులైన సభ్యులకు కంటి పరీక్షలు మరియు చికిత్సతో సహా ఉచిత కంటి సంరక్షణ సేవలను అందిస్తుంది.క్లబ్ సభ్యులు వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది యొక్క అంకితభావంతో కూడిన సేవలను ప్రశంసించారు . మరియు కంటి సంరక్షణ సేవలను బలోపేతం చేయడానికి, ప్రజలలో కంటి ఆరోగ్యంపై మరింత అవగాహన కల్పించడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువగా బీజేపీ

కోదాడలో జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'



కోదాడ, అక్టోబర్ 08 (మీడియా టుడే)-:

కోదాడ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్' లో భాగంగా కోదాడలో పలు సేవా కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదాన శిబిరంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఆజాద్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.ప్రజా సంక్షేమం, సేవా భావం, దేశ అభివృద్ధి లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనార్దన్ రావు, ఏపూరి సత్యరాజు, కొదుమూరి ప్రవీణ్, రానా బోత్ వెంకటరెడ్డి , గుమ్మడవెల్లి సోమయ్య, బాణాల సాయి శర్మ, విడతల శంకర్, బుర్ర నవీన్, శ్రీ చైతన్య యాజమాన్యం కోడూరు అనిల్ కుమార్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

నానో ఎరువులతో తక్కువ సాగు ఖర్చులు

- అధిక దిగుబడులు - ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,గీసుగొండ,అక్టోబర్ 08

రైతులు సాంప్రదాయ బస్తా ఎరువుల వినియోగాన్ని తగ్గించి ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ద్రవ రూప నానో యూరియా, నానో డీఏపీని వినియోగించాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల సూచించారు.గీసుగొండ మండలం శాయంపేట హవేలి గ్రామంలో నిర్వహించిన ఆత్మ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో వర్ధన్నపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. నర్సింగంతో కలిసి ఆమె పాల్గొని రైతులకు నానో ఎరువుల వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.సాంప్రదాయ ఎరువులతో పోలిస్తే నానో ఎరువులను తక్కువ పరిమాణంలో ఉపయోగించి పంటలకు అవసరమైన పోషకాలను అందించవచ్చని తెలిపారు.నానో యూరియా,నానో డీఏపీని ఆకులపై పిచికారీ చేయడం ద్వారా పంటలకు పోషకాలు అందుతాయని వివరించారు.వీటి వినియోగంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు ఎరువుల రవాణా సులభతరం అవుతుందని తెలిపారు.ప్రతి లీటరు నీటికి 2 నుంచి 4 మిల్లీలీటర్ల నానో యూరియా లేదా నానో డీఏపీని కలిపి పంటలపై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంట, దశ,మోతాదును అనుసరించి నానో ఎరువులను వినియోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సహాయ వ్యవసాయ సంచాలకులు జి. నర్సింగం,గీసుగొండ మండల వ్యవసాయ అధికారి పి. హరిప్రసాద్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. కావ్య,గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య, దాడి శివ,ఇఫ్కో ప్రతినిధి రాజు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

డి. ఏ జీవోలు విడుదల చేయడం పట్ల హర్షం

నడిగూడెం, అక్టోబర్ 08. మీడియా టుడే;



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రానికి చెందిన చెందిన, సుదీర్ఘకాలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం నందు రాత్రి కాపలాదారుగా పనిచేసిన రిటైర్డ్ నైట్ వాచ్ మెన్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఉపాధ్యక్షులు, శ్రీ తూము వెంకటేశ్వరరావు గారి జన్మదినం సందర్భంగా వారి గృహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాతో సన్మానించి, స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు డి ఏ మంజూరు చేస్తూ జీవోలు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పి ఆర్ సి కూడా వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ జాయింట్ సెక్రెటరీ గుండు అనంత రాములు, మండల శాఖ ఆర్గనైజింగ్ సెక్రెటరీ దున్న అంజయ్య, సీనియర్ సభ్యులు రణబోతు అప్పిరెడ్డి, రిటైర్డ్ విఆర్ఓ దున్న వెంకటేశ్వర్లు మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఓటు చోరీ ఆరోపణలపై పోరాటం చేస్తున్న రాహుల్, ప్రియాంక గాంధీలపై పోలీసుల చర్యలకు నిరసనగా బ్లాక్ డే

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:

ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి నేతలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నికొనసాగుతున్నాయి.అందులో ాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ ఘటనకు నిరసనగా, ఎఐసిసి పిలుపు మేరకు అక్టోబర్ 8వ తేదీని 'బ్లాక్ డే'గా పాటిస్తూ దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

ఓటు చోరీ ఆరోపణలపై పోరాటం చేస్తున్న రాహుల్, ప్రియాంక గాంధీలపై పోలీసుల చర్యలకు నిరసనగా బ్లాక్ డే



ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:

ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమి నేతలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్,ఆలేరు పిఏసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి ఆలేరు మున్సిపల్,వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు గంధమాల అశోక్, కట్టగముల సాగర్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్ మల్లెల సరిత-శ్రీకాంత్,జట్ట నీరజ సిద్ధులు,పిఏసిఎస్ డైరెక్టర్ మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సందుల సురేష్, దూసరి మురళి,ఎండీ సలీం, కూళ్ల నరసింహులు,తాళ్లపల్లి మహేష్,దూదల రాజశేఖర్, ఎండీ.గౌస్, చింతకింది సిద్ధులు, సుక్క రామస్వామి, మండల పట్టణ కార్యకర్తలతో కలిసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఈ ఘటనకు నిరసనగా ఎఐసిసి పిలుపు మేరకు అక్టోబర్ 8వ తేదీని'బ్లాక్ డే'గా పాటిస్తూ దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

పరిశ్రమకు కొత్త టెక్నాలజీని సృష్టించే నిపుణులు అవసరం

ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్ డీన్ ప్రొఫెసర్ పి.వి.సుధ



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 8

హైదరాబాద్ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, మారుతున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ ఇన్ఫర్మాటిక్స్ డీన్ ప్రొఫెసర్ పి.వి.సుధ,పిలుపునిచ్చారు.అవంతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ఛైర్మన్ ఎం.శ్రీనివాస్ రావు అధ్యక్షతన గురువారం నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో ఘనంగా జరిగాయి. కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ 'ఆరంభ్ -- 2026' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సుధ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఛాట్‌జీపీటీ, క్లౌడ్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలను కేవలం అసైన్‌మెంట్ల కోసం మాత్రమే కాకుండా, లోతైన పరిశోధనలు మరియు కోడింగ్ పరిజ్ఞానం పెంచుకోవడానికి ఉపయోగించాలని సూచించారు. "పరిశ్రమకు కేవలం టూల్స్ వాడటం తెలిసిన వారు కాదు, కొత్త టెక్నాలజీని సృష్టించే నిపుణులు అవసరం" అని ఆమె స్పష్టం చేశారు. ఓయూ ఎంసీఏ సిలబస్‌ను ఇంజనీరింగ్‌కు సమానంగా, పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా రూపకల్పన చేశామని తెలిపారు. రోజూ పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా పునశ్చరణ చేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, మార్కుల కంటే సబ్జెక్ట్ పరిజ్ఞానమే ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. కళాశాల ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 1992లో కేవలం 9 మంది విద్యార్థులతో ప్రారంభమైన తమ విద్యాసంస్థలు, నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని 20 కాలేజీల ద్వారా 20,000 మంది విద్యార్థులకు విద్యనందిస్తున్నాయని తెలిపారు. గడిచిన 30 ఏళ్లలో లక్షలాది మందికి నాణ్యమైన విద్యనందించామని, రాబోయే రోజుల్లో అవంతి విద్యాసంస్థలను యూనివర్సిటీ స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలోనే ఎంసీఏ, ఎంబీఏ కోర్సులను ప్రవేశపెట్టిన నాలుగో ప్రైవేట్ సంస్థగా అవంతికి సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు, టి.ఎస్. స్మృతి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ ఎం.ప్రియాంక, డాక్టర్ వై.జయప్రద, డాక్టర్ స్వాతి, డాక్టర్ ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ ప్రయోజనాలను కాంక్షిస్తూ విప్లవ కర కార్మికోద్యమంలో పాల్గొన్న కామ్రేడ్ మేకల రాములు

ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి - జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ ఐ కె ఎం ఎస్ బేజాడి కుమార్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:

కార్మిక వర్గ ప్రయోజనాలే ముఖ్యమని భావించి,విప్లవ కర కార్మికోద్యమంలో పాల్గొన్న కామ్రేడ్ మేకల రాములు చివరి వరకు కార్మికుల కోసమే ఆలోచిస్తూ ముందుకేసాగాడని అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏ ఐ కె ఎం ఎస్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి బెజాడి కుమార్ అన్నారు.అక్టోబర్ 8 గురువారం నాడు యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటి సభ్యుడు అమరుడు కామ్రేడ్ మేకల రాములు పదవ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ముందుగా రాములు స్మారక స్థూపం వద్ద ఎర్ర జండాను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకుడు మేకల వెంకటేష్ ఎగురవేశాడు.అనంతరం కామ్రేడ్ మేకల రాములు చిత్ర పటానికి పూలమాలలతో వేసి రెండు నిమిషములు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు.ఆ తర్వాత జరిగిన సంతాప సభలో భిక్షపతి, కుమార్ మాట్లాడుతూ,కామ్రేడ్ మేకల రాములు కటిక పేదరికంలో మగ్గుతున్నప్పటికి మనిషిని మనిషి దోపిడీ చేసే విధానంను తీవ్రంగా వ్యతిరేకించాడని,అసమానతలతో, అసౌకర్యాలతో జీవించే కార్మికులు,కష్ట జీవులు మెరుగైన జీవితం గడపాలని, సగర్వంగా తలెత్తుకు జీవించే నూతన సమాజం నిర్మాణం కోసం సాగిన పోరాటంలో తన వంతు కర్తవ్యాన్ని పోషించాడని అన్నారు. సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ధర్మారెడ్డిగూడెం సర్పంచ్ కొల్లూరి రాజయ్య మాట్లాడుతూ,కేంద్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ మోడీ ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పేరుతో అర్హులైన ఓటరులను ఉద్దేశ్య పూర్వకంగా కేంద్రానికి తలొగ్గిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన అదికరాలను ఉపయోగించి అర్హులైన ఓటర్ లను ఓటర్ లిస్టు నుండి ఇప్పటికే 13 లక్షల కోట్ల మందిని అక్రమంగా, అన్యాయంగా తొలగించారని, స్వతంత్రంగా ఉండాల్సిన ఎన్నికల కమిషనర్ కేంద్ర బీ జే పీ



మోడీ ప్రభుత్వానికి లొంగిపోయి ప్రజలకు వ్యతిరేకంగా, బీ జే పీ కి అనుకూలంగా వ్యవహరించడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. తొలగించిన ఓటర్ లను వెంటనే ఓటరు జాబితా లో చేర్చాలని,ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ

సేవా సంకల్పంలో భాగంగా ఆత్మకూరు(ఎం)లో మొక్కలు నాటిన బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ కార్యక్రమాల్లో భాగంగా గురువారం రోజు ఆత్మకూరు (ఎం) మండలంలోని రైతు వేదిక కార్యాలయం వద్ద ఐదుగురు రైతులతో కలిసి ఐదు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఐదుగురు రైతులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి పథకాల ద్వారా రైతులకు వివిధ రకాలుగా ప్రయోజనం కలుగుతోందన్నారు.రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, వ్యవసాయ రంగానికి మద్దతుగా పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ రైతులు, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి నరేంద్ర మోదీకి రైతులు కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ప్రధాన కార్యదర్శి కోరే లక్ష్మణ్ మండల ఉపాధ్యక్షులు పరకాల రాంబాబు జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగం సత్తిరెడ్డి బూతు అధ్యక్షులు లోడు వెంకటయ్య యాస యాస వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ యాస శ్రీనివాస్ రెడ్డి ఉప్పలయ్య బీజేవైఎం నాయకులు భాష బోయిన లింగయ్య యాదవ్ బొజ్జ పవన్ పొన్నగని సూర్య బండారు సాయి రైతులు తదితరులు పాల్గొన్నారు.

సేవా సంకల్పంలో విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని పీఎం శ్రీ పాఠశాలలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు షీల్డులు, బహుమతులు అందజేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 ఏళ్లుగా అందిస్తున్న నిస్వార్థ సేవలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో 'సేవా చిత్రలేఖనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారి చిత్రకారులు తమ సృజనాత్మకతతో ప్రధాని దేశభక్తి, సేవాభావం, దేశ అభివృద్ధి వంటి అంశాలను చిత్రాల రూపంలో అద్భుతంగా ఆవిష్కరించారు.ప్రధానమంత్రి 25 ఏళ్ల ప్రజాసేవపై వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి -- గుంటోజు అమూల్య,రెండో బహుమతి -- చెలగొల్ల సాక్షిత,ప్రధానమంత్రి చిత్రలేఖనం పోటీలో మొదటి బహుమతి -- మాతంగి భవ్య శ్రీ, రెండో బహుమతి -- కొసన అవంతిక,విజేతలకు అందజేసిన షీల్డులను బీజేపీ జిల్లా కోశాధికారి బుజ్జా సోమనర్సయ్య సమకూర్చారు. అనంతరం విద్యార్థులందరికీ పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 2001 సంవత్సరం నుంచి ప్రజాజీవితంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ 25 ఏళ్లుగా దేశ సేవకు అంకితమయ్యారని అన్నారు. దేశ సేవ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కార్యక్రమాలను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించుకుని, భవిష్యత్తులో తమకు నచ్చిన రంగంలో రాణిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన నిరుపేదలకు అందాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా రేషన్ కార్డును సరెండర్ చేసిన బాసని రాములును అభినందించారు. అలాగే ఉత్తమ తెలుగు



ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన ఉపాధ్యాయులు బాసని రాములును ఈ సందర్భంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బీజేపీ జిల్లా నాయకులు నాగం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కామల గణేష్, ఆళ్ల శివప్రసాద్, అలాగే మహేష్, నరేష్, అజయ్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలు మేకలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలి

మందల వద్దకు పశువైద్యులు వెళ్లాలి

జీఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు డిమాండ్



ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:

శ్రీనివాసపురంలో ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గొర్రెలు మేకలకు మందల వద్ద ఉచిత వైద్య సేవలు అందించాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆలేరు పశు వైద్యశాల ముందు జీఎంపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ జీవాలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి అవసరమైన అన్ని రకాల మందులు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.శ్రీనివాసపురం గ్రామంలో పదేండ్ల కింద గొర్రెల పెంపకందారులు సంఘం రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తున్నారని,గొర్రెలకు వ్యాధులు సోకిన సమయంలో ప్రైవేట్ మందుల షాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం పశువైద్యులు మందల వద్దకు వెళ్లి,ప్రతి గొర్రెల మందను పరిశీలించేలా చర్యలు చేపట్టాలని కోరారు.గొర్రెలకు వ్యాధి నిర్ధారణ,టీకాలు, డీవార్మింగ్,మందులు తదితర సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు.గొర్రెల పెంపకందారుల ప్రధాన జీవనోపాధిని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించి,మందల వద్ద ఉచిత పశువైద్య సేవలు అందించాలని జీఎంపిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు.అనంతరం వెటర్నరీ డాక్టర్ చైతన్యకు వినతిపత్రం అందజేశారు. సొసైటీ ఉపాధ్యక్షులు వడ్ల నాగయ్య, కోశాధికారి పోతారం కనకయ్య, చౌదబోయిన మహేష్,గాదె అంజయ్య, ప్రసాద్,రాములు, ముకుందం, అయిలమ్మ పాల్గొన్నారు.

శ్రీ హరిహర త్రిశక్తి అలయంకు 55 కిలోల కంచు గంటను బహుకరణ

కంచుగంటను బహుకరించిన కసిరబోయిన అరుణ లింగయ్య యాదవ్ దంపతులు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 08



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ విద్యా పురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతీ లు ముగ్గురమ్మలు వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో నిత్యం నైవేద్యం సమర్పణ సమయంలో వినియోగించుటకు గాను త్రిశక్తి అమ్మవారలకు 55 కిలోల గంటను అరూర్ గ్రామానికి చెందిన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త, యాదవ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరబోయిన లింగయ్య యాదవ్ అరుణ దంపతులు ఆలయ నిర్వాహకులు అర్చకులకు అందజేశారు. త్రిశక్తి అమ్మవారల సేవలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని కసిరబోయిన లింగయ్య యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఇటువంటి ప్రాచీన ఆగమన సంప్రదాయాలను కాపాడటం వల్ల దేవాలయాలు పూర్వ వైభవం సంతరించుకుంటాయని అభిప్రాయపడ్డారు. అమ్మవారుల అనుగ్రహంతో ఈ గంటానాదాన్ని అమ్మవారు నైవేద్య సమయంలో విన్న భక్తులకు సర్వ మంగళాలు కలుగుతాయని ఆలయ అర్చకులు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ నిర్వాహకులు ఆలయ అర్చకులు దాతలు, చిరంజీవి మణినందన్, కుమారి రిషికి తదితరులు పాల్గొన్నారు.

ఆరె పాండు కుమార్తె వస్త్ర అలంకరణ పాల్గొన్న హరిశంకర్ గౌడ్, బైరి విశ్వనాథం గౌడ్


ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో ఆత్మీయ సోదరులు,యువ నాయకులు ఆరె పాండు (రాఘావాపురం గ్రామానికి చెందిన)కుమార్తె సహస్ర, కుమారుడు శ్రీహన్ ల నూతన పట్టు వస్త్రాలంకారణ మహోత్సవం కార్యక్రమంలో ఆత్మీయులతో, నాయకులతో కలిసి హాజరై చిన్నారులను ఆశిర్వదించిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, మిట్టపెల్లి పాండుగౌడ్, దిడిగం సంతోష్ గుప్తా, ఎర్ర బాలరాజు, ధర్మ. ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) 4వివో సాధారణ నెలవారీ సమావేశం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం ఆత్మకూరు 4 వివో సాధారణ నెలవారీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సెర్ప్ నిర్వహిస్తున్న అన్ని సెర్ప్ కార్యకలాపాలపై సమీక్షా నిర్వహించడం జరిగింది. సమావేశంకు హాజరైన జిల్లా ఏపీఎం రమణ మాట్లాడుతూ ప్రతి మహిళ విద్యావంతులు అయ్యేలా తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రోగ్రామ్ టాస్ ను ఉపయోగించు కోవాలని,స్నేహ ఎస్‌హెచ్‌జి సభ్యులకు దసరా సెలవుల్లో పోషణ అభియాన్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి మహిళ కూడా లోకోస్ లో , ఈకెవైసి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏపీఎం రమణ, సీసీ హరిబాబు, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎస్ కే గౌసియ, గ్రామ సంఘం ఓబీ, మహిళ సంఘాల ప్రతినిధులు,వివోఏ శిరీష పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/ మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో సీనియర్ నాయకుడు ఆరె రాములు మనుమడు మనుమరాలు సహస్ర, శ్రీహన్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారుల వెజిటేబుల్ ఫెస్టివల్ సందడి కూరగాయలతో సృజనాత్మక ప్రదర్శన

తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఘనంగా వెజిటేబుల్ ఫెస్టివల్ ఆకట్టుకున్న యూకేజీ విద్యార్థుల ప్రతిభ

ఆరోగ్య అవగాహనతో కూడిన ఆహ్లాదం చిన్నారులకు బహుమతులు అందజేసిన ప్రధానోపాధ్యాయులు వెంకటేశం

మూర్మూక్ అక్టోబర్ 08మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్మూక్ మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్లో యూకేజీ విద్యార్థుల కోసం వెజిటేబుల్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.సంధ్యారాణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు రంగురంగుల కూరగాయలతో విభిన్న ఆకృతులను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. కూరగాయల ప్రాధాన్యత పోషక విలువలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ఫెస్టివల్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేశం మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంధ్యారాణిని ఆయన అభినందించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఓంకార్,రాధాకృష్ణ,తుమ్మ కుమార్,సుజాత,భూపతి రెడ్డి, సంతోష్ కుమారి,రమ్య, కృష్ణవేణి, పద్మజ,అనుష, రేణుక,ధనలక్ష్మి,సంధ్య,స్వప్న, డి.మౌనిక,ఆర్.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ధర్మం విజయానికి ప్రతీకగా శరన్నవరాత్రులు

అక్టోబర్ 11 నుంచి 19 వరకు అమ్మవారి నవదుర్గల వైభవం

అమ్మ ఆరాధనతో ఆధ్యాత్మిక చైతన్యం: రామకోటి రామరాజు

గజ్వేల్ అక్టోబర్ 08 మీడియా టుడే



శరన్నవరాత్రులు కేవలం పండుగ మాత్రమే కాదని అవి భారతీయ ఆత్మగౌరవానికి సనాతన ధర్మ వైభవానికి ప్రతీక అని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. గురువారం గజ్వేల్ లోని రామకోటి కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అధర్మంపై ధర్మం చెడుపై మంచి సాధించిన తిరుగులేని విజయానికి ప్రతీకే శరన్నవరాత్రులు అన్నారు. అక్టోబర్ 11 నుంచి 19 వరకు తొమ్మిది రోజుల పాటు జగన్మాత దుర్గాదేవి నవదుర్గల రూపంలో వివిధ ప్రత్యేక అలంకరణల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారి నిష్టతో కూడిన ఆరాధనతో ప్రతి భక్తుడిలో ఆధ్యాత్మిక చైతన్యం అనంతమైన ధైర్యం,ధర్మంపై చెదరని విశ్వాసం జాగృతమవుతుందన్నారు. సమాజంలో భక్తి ధర్మం సేవా తత్వం మరింతగా విస్తరించాలంటే ప్రతి ఒక్కరూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి అని ఆయన పిలుపునిచ్చారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా భూ రిసర్వేను నిర్వహించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 08

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే లో భాగంగా గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ఘట్ కేసర్ మండలం మాదారం మరియు కీసర మండలం నర్సంపల్లి గ్రామాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పర్యవేక్షించారు. పాసుబుక్కులోని భూ ఆధార్ నంబర్ తో ఆన్ లైన్ లో లోకేషన్ గుర్తించడం జరుగుతుందని ఆయా మండల తహసీల్దార్లు అదనపు కలెక్టర్ కు వివరించారు. అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి, భూ సర్వే జరుగుతున్న రైతులతో మాట్లాడి సర్వేయర్లకు సూచనలు అందించారు. ఈ పర్యటనలో ఆర్ డి ఓ వెంకటరెడ్డి, ఘట్కేసర్ తాహసిల్దారు చంద్రశేఖర్, కీసర తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్న భారత ఎన్నికల సంఘం ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ వెంటనే తొలగించాలి

ప్రజా సంఘాల కన్వీనర్ దేవి రెడ్డి విజయ్, స్పర్శ భాస్కర్ చిర్రా రవి ప్రత్యామ్నాయ పౌర సమూహం, ప్రతిపక్షాల నేతృత్వంలో భారీ నిరసన ర్యాలీ..



రావుల శ్రీనివాస్ మీడియా టుడే ఖమ్మం అక్టోబర్ 08:

'సర్'ప్రక్రియ పేరిట సుమారు 13 కోట్ల భారతీయుల పేర్లు ఓటర్ లిస్టులలో గల్లంతు కావడం, కొత్త ఓట్ల చేర్పుకై ఫారం 6 లోని దుసాధ్యమైన నిబంధనలు విధించడం ఓటర్ల లిస్టును అధికారపక్షం కనుసన్ననలో పెట్టిన ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా అన్యాయంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ.. ఖమ్మం పౌర సమూహం, ప్రతిపక్షాలు హెవీలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ.. నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్, జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ నగర పార్టీ అధ్యక్షులు దీపక్ చౌదరి, మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, కల్వకుంట్ల గోపాలరావు, తూములూరి నరసింహారావు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు భాగం హేమంతరావు జిల్లా కార్యదర్శి దండి సురేష్ పౌర సంఘం నాయకులు దేవి రెడ్డి విజయ్, స్పర్శ భాస్కర్, చిర్రా రవి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అవునూరి మధు మాస్ లైన్ నాయకులు ఆవుల అశోక్, ఆమ్ ఆద్మీ పార్టీ తదితర నాయకులు ప్రసంగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డ ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలి, ఇప్పటివరకు జరిగిన తప్పులకు బాధ్యులను నిర్ధారించి, క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

భైంసా అక్టోబర్ 08 మీడియా టుడే జిల్లా ప్రతినిధి జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల భైంసాలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక విభాగం, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా భైంసా మున్సిపల్ చైర్‌పర్సన్, కళాశాల పూర్వ విద్యార్థిని తూమొల్ల దత్తాత్రి హాజరయ్యారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు పండుగలోని మంచి విలువలను స్వీకరించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.కౌన్సిలర్ రాధిక, తాలోడ్ శ్రీనివాస్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. డాక్టర్ కల్పన, ఏ. రాజు, డాక్టర్ జె. ఓంప్రకాశ్, డాక్టర్ నాగేష్, మనోజ్ పాపిన్వార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడి, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కళాశాల ప్రాంగణం పూల పరిమళం, బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.



కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా నూతన కమిటీకి నియామక పత్రాల అందజేత.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 8):

నాగర్ కర్నూలు జిల్లా బిజెపి కిషన్ మోర్చా నూతన కమిటీకి గురువారం భారతీయ జనతా పార్టీ నాగర్‌కర్నూల్ జిల్లా కిసాన్ మోర్చా నూతన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ భరత్ ప్రసాద్ పోతుగంటి, జిల్లా అధ్యక్షులు శ్రీ నరేంద్రరావు, బీసీ కమిషన్ మాజీ సభ్యులు తలోజు ఆచారి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నాగేంద్ర గౌడ్ , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీ లోచనారాయణ రెడ్డి, సోలంకి శ్రీనివాస్, పాల్గొని నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్ గారు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అత్యంత కీలకమని, రైతుల సంక్షేమం కోసం కిసాన్ మోర్చా నాయకులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు.నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి, రైతాంగ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

పోలీస్ శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం మరింత విస్తృతం చేయాలి

నిజామాబాదు అక్టోబర్ 08 (మీడియా టుడే ప్రతినిధి):

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీస్ శాఖకు అనుసంధానం చేసి , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా పోలీసింగ్‌ను మరింత వేగవంతంగా , పారదర్శకంగా , సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలపై నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , ప్రొఫెసర్లు , ఫ్యాకల్టీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఏ విధంగా అనుసంధానం చేయాలి , పోలీసింగ్‌లో ఏఐ ఆధారిత సాంకేతికతను ఏయే రంగాల్లో వినియోగించుకోవచ్చు అనే అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా నేరాల విశ్లేషణ , నేరాల నివారణ , క్రైమ్ డేటా విశ్లేషణ , అనుమానాస్పద కార్యకలాపాల గుర్తింపు , ట్రాఫిక్ నిర్వహణ , సీసీటీవీ ఫుటేజీ విశ్లేషణ , సైబర్ నేరాల దర్యాప్తు , సోషల్ మీడియా మానిటరింగ్ , ప్రజలకు పోలీస్ సేవలను మరింత వేగంగా అందించడం వంటి అంశాల్లో ఏఐ సాంకేతికతను వినియోగించుకునే అవకాశాలపై సమీక్షించారు. అదేవిధంగా పోలీస్ సిబ్బందికి అవసరమైన శిక్షణ , సాంకేతిక నైపుణ్యాల పెంపు , కళాశాలల్లో అందుబాటులో ఉన్న సాంకేతిక నిపుణుల సహకారంతో పోలీస్ శాఖకు ఉపయోగపడే ఏఐ ఆధారిత పరిష్కారాలు , సాఫ్ట్‌వేర్‌లు , అప్లికేషన్ల అభివృద్ధి వంటి అంశాలపై కూడా చర్చించారు. విద్యాసంస్థలు , సాంకేతిక నిపుణులు , పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేస్తే ప్రజా భద్రతకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు , భవిష్యత్ పోలీసింగ్‌ను సాంకేతికత ఆధారితంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని అదనపు డీసీపీ అడ్మిన్ శుభం ప్రకాష్ పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో , పోలీస్ శాఖ కూడా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని నేర నియంత్రణ , దర్యాప్తు ,



ప్రజా భద్రత , పోలీస్ సేవలలో మరింత సమర్థవంతమైన ఫలితాలు సాధించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సమావేశంలో నవ్య భారతి జాయింట్ సెక్రెటరీ డాక్టర్ శిరీష్ , విజయ రూరల్ ఇంజనీరింగ్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.స్వప్న , ఫ్యాకల్టీ సుజాత, నవ్య, లక్ష్మి , కాకతీయ కాలేజీ కిడ్స్ అధికారులు శ్రీ డి.వేణుగోపాల్ , శ్రీ పి. నాగార్జున , క్షత్రియ ఇంజనీరింగ్ కాలేజ్ నుండి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ సి.ఓ.డి లక్ష్మణ్ , సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చెట్టుకు ఉరివేసుకొని యువకుడు మృతి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 08



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుల్లగూడెం గ్రామ శివారులో గల నోముల రామచంద్రం వ్యవసాయ భూమిలో ఉన్న వేప చెట్టుకు గురువారం ఉదయం 6 గంటల సమయంలో జంగిటి కర్ణాకర్, వయస్సు 25 సంవత్సరాలు, ఏదుల్లగూడెం గ్రామం, వలిగొండ మండలం, స్వస్థలం వసంతపురం గ్రామం రాజాపేట మండలం అను వ్యక్తి చున్నీతో ఉరివేసుకొని మృతి చెందాడని ఫిర్యాదు దారుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారుని ఫిర్యాదు మేరకు మృతుని వివరాలు జంగిటి కరుణాకర్ ఇంటర్ వరకు చదివి అనంతరం చదువు మానేసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని గత కొంతకాలంగా మద్యానికి బానిసై తరచుగా మద్యం సేవించేవాడని మద్యం సేవించవద్దని కుటుంబ సభ్యులు పలుమార్లు మందలించినప్పటికీ వినేవాడు కాదని మృతుడి తండ్రి జంగిటి బిక్షపతి తెలిపారు. స్థానిక పోలీసులకు తెలిపారు. రెండు రోజుల క్రితం మద్యం సేవించడానికి డబ్బులు అడగగా తండ్రి డబ్బులు లేవని మందలించడంతో తన సెల్‌ఫోన్‌ను విక్రయించి మద్యం సేవించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కొత్త సెల్‌ఫోన్ కొనుగోలు చేయడానికి డబ్బులు అడగగా కుటుంబ సభ్యులు డబ్బులు లేవని చెప్పడంతో మనస్తాపానికి గురై పై విధంగా చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. ఇట్టి సంఘటనపై మృతిని తండ్రి ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

అస్తిత్వానికి కలంబట్టిన రచయిత శ్రీ శ్రీ కుమార్

శ్రీ శ్రీ కుమార్ సంస్మరణ సభలో జూలూరు.

కోదాడ, అక్టోబర్ 08 (మీడియా టుడే)-:



కోదాడ గర్వంగా గుర్తుంచుకోతగిన ప్రగతిశీల రచయిత శ్రీ శ్రీకుమార్ (శ్రీరామ కవచం శ్రీనివాస కుమార్) ను ఈ నేల మరువదని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. శ్రీ శ్రీ కుమార్ వృత్తికి అంకితమైన అధ్యాపకుడు, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడేందుకు కలంబట్టిన రచయితని కొనియాడారు.గురువారం కోదాడలో శ్రీ శ్రీ కుమార్ సంస్మరణ సభ అధ్యాపకులు, స్నేహితులు, మిత్రుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జూలూరు మాట్లాడుతూ పుట్టుక నీది, చావు నీది, బతకంతా దేశానిది అని చాటి నిలిచిన వాళ్లని రేపటి తరం గుర్తుంచుకుంటుందని తెలిపారు. శ్రీశ్రీ కుమార్ మంచి అనువాదకుడని ప్రపంచానికి పరిచయమయ్యే సమయంలో ఈ లోకాన్ని విడిచి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యం లోనే అతి పెద్ద దీర్ఘ కవిత ను శ్రీ శ్రీ కుమార్ ఆంగ్లం లోకి అనువదించారని, అది త్వరలో వెలుగులోకి రాబోతుందన్నారు.శ్రీ శ్రీ కుమార్ రాసిన రచనలన్నింటినీ పుస్తకాలుగా తేవటమే ఆయనకు ఇచ్చే నివాళి అవుతుందని జూలూరు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంస్కృత ఉపాధ్యాయులు చక్రవర్తి అధ్యక్షత వహించగా శ్రీ శ్రీ కుమార్ తండ్రి శ్రీ రామ కవచం వెంకటేశ్వర్లు, తెలుగు అకాడమీ డైరెక్టర్ బట్టు రమేష్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ అందే సత్యం,గురుకులాల మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ అప్పారావు, గిరిజన ఉపాధ్యాయ సంఘాల మాజీ నాయకులు రవిచంద్ర, కే లోజు రమేష్ ,పసుపులేటి విద్యాసాగర్, రాయపూడి చిన్ని, సవితా సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ప్రిన్సిపల్ శంకర్ , పాకనాటి రాఘవరెడ్డితదితరులు మాట్లాడారు.

కేపీహెచ్‌బీలో అనుటెక్స్ నూతన షోరూం ప్రారంభం

సినీ నటి నిధి అగర్వాల్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం

ఆకట్టుకుంటున్న ప్రత్యేక ఆఫర్లు



కూకట్ పల్లి, అక్టోబర్ 08 (మీడియా టుడే ప్రతినిధి)

కుటుంబ ఫ్యాషన్ రంగంలో విశ్వసనీయ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన అనుటెక్స్ కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్--1లో నూతన షోరూంను ఘనంగా ప్రారంభించింది. ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు అభిమానులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, 1970లో ప్రారంభమైన అనుటెక్స్ గత ఐదు దశాబ్దాలకు పైగా నాణ్యత, విశ్వసనీయత, అందుబాటు ధరలతో వినియోగదారుల ఆదరణ పొందుతూ వస్తోందన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా సంప్రదాయ, ఆధునిక, పండుగల ప్రత్యేక కలెక్షన్లు, రోజువారీ వినియోగ దుస్తులు తదితర విభాగాల్లో విస్తృత శ్రేణి వస్త్రాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రస్తుతం కేపీహెచ్‌బీతో పాటు కొత్తపేట, అల్వాల్, మల్కాజిగిరి, ఉప్పల్, ఏఎస్ రావునగర్, ఆర్‌సీ పురం, సుచిత్ర ప్రాంతాల్లో అనుటెక్స్ షోరూంలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని వెల్లడించారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల కోసం పలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. ఒక చీర కొనుగోలు చేస్తే అదే ధర గల మరో చీరను కేవలం రూ. 1కే అందించడంతో పాటు, రూ. 4,999 విలువైన కొనుగోలుపై ఉచిత వెండి నాణెం, రూ. 7,999 విలువైన కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం, రూ. 1,499కు పైగా కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. గత 56 ఏళ్లుగా తమపై విశ్వాసం ఉంచిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపిన సంస్థ యాజమాన్యం, కేపీహెచ్‌బీ నూతన షోరూంను సందర్శించి ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, నాగేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత షూస్,సాక్స్ పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 08:రామన్నపేట,ప్రతినిధి రామన్నపేట మండలం నీర్మెముల గ్రామ ఎం పి యు పి ఎస్ నీర్మెముల పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన ఉచిత షూస్, సాక్స్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు.పాఠశాల ప్రధానోపా ధ్యాయులు యన్.రవి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక జత షూస్ మరియు రెండు జతల సాక్స్ అందజేశారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఎ ఎ పి సి చైర్మన్ పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ కోతలపై రైతులతో కలిసి నిర్వహించు ధర్నాను విజవంతం చేయండి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు8/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో నేడు (తేదీ9-10-2026 శుక్రవారం రోజున)ఉదయం 9 గంటలకు వ్యవసాయ విద్యుత్ కోతలపై రైతులతో కలిసి నిర్వహించు ధర్నాలో మండల రైతాంగం మరియు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు,పార్టీ ముఖ్య నాయకులు, యువకులు, కార్యకర్తలు, రైతులు,అభిమానులు, మహిళలు, మహిళా రైతులు, వ్యవసాయం చేసే ప్రతి ఒక్కరు ఈ ధర్నాలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్

మార్కుక్ అక్టోబర్ 08మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన అర్కల బిక్షపతి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ భవాని బాలకిషన్,బిఆర్ఎస్ మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యకల కనకయ్య ముదిరాజ్, ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్,వార్డ్ మెంబర్ దండు కరుణాకర్ తో కలిసి గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాడ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు.

హుస్నాబాద్‌లో 'రావణవధ' కార్యక్రమం వద్దు...!

గాదెపాక రవిందర్‌అమున్సిపల్ కౌన్సిలర్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ పట్టణంలో దసరా సందర్భంగా హుస్నాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో రావణుడి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాన్ని నిషేధించాలని కౌన్సిలర్ గాదెపాక రవిందర్ కోరారు. పర్యావరణానికి విఘాతం కలిగించే బాణాసంచా వినియోగంతోపాటు ప్రజల మనోభావాలను దెబ్బతీసే కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు.హుస్నాబాద్ జనజాగృతి కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రావణుడిని అవమానించేలా దిష్టిబొమ్మ దహనం చేయడం సముచితం కాదన్నారు. రావణవధ సందర్భంగా పెద్దఎత్తున టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలను నిషేధించాలని కోరారు.

బాలగోపాల్‌కు నివాళి..

మానవ హక్కుల నేత డా. బాలగోపాల్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ.. హక్కులకు భంగం కలిగిన ప్రతిచోట బాలగోపాల్ పోరాడారని తెలిపారు. చుండూరు, కారంచేడు, గుజరాత్ ఘటనలతోపాటు బూటకపు ఎన్‌కౌంటర్లపై ఆయన గొంతు వినిపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనజాగృతి అధ్యక్షుడు ముక్కెర సంపత్‌కుమార్, బీఎస్పీ నాయకుడు బోయిని బాబు, ప్రజాసంఘాల నాయకులు మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, ఇల్లందుల లక్ష్మణ్‌గౌడ్, గడిపే చిన్నబాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ అజీమ్ జన్మదిన వేడుకలు




నడిగూడెం, అక్టోబర్ 08. మీడియా టుడే:

: కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు గుండు మహేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొని అబ్దుల్ అజీమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పగిళ్ల ఉపేందర్, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు

కరెంట్ కోతలతో వరి పంట ఎండుతోంది


అయిలేని మల్లికార్జున్ రెడ్డి - హుస్నాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం

వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో వరి పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి ఆరోపించారు. గురువారం హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో కరెంట్ కోతలతో నీరందక ఎండుతున్న వరి పొలాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. రైతులు భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటకు నీరందించేందుకు బావుల్లో నీరు ఉన్నా, విద్యుత్ కోతల కారణంగా పొలాలకు నీరు పారించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల సమయంలో 24 గంటల విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ప్రస్తుతం వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందడం లేదని విమర్శించారు. విద్యుత్ సరఫరాను మెరుగుపరచకుంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆలుమల్ల నర్సింహారెడ్డి, అయిలేని గాల్‌రెడ్డి, బత్తుల కొమురయ్య, గవ్వ హనుమంతరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండలంలో టిబి ముక్తు గ్రామాలుగా లింగరాజుపల్లి, మాందాపురం ఎంపిక



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి, మాందాపురం గ్రామాలను టిబి ఫ్రీ గ్రామాలుగా ఎంపిక చేసి అవార్డులు అందజేశారు. జిల్లాలో టిబి ఫ్రీ 46 గ్రామాలను ఎంపిక చేశారు. ఆ ఎంపిక చేసిన గ్రామాల్లో వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ మాందాపురం గ్రామానికి ఫ్రీ డిక్లేర్ సర్టిఫికెట్లను గురువారం రోజు కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన టిబి ముక్తు కార్యక్రమంలో సర్టిఫికెట్లను అందజేశారు లింగరాజు పల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ బొడిగె లింగస్వామికి సిల్వర్ మెడల్ సర్టిఫికెట్ అందజేశారు. అదేవిధంగా మాందాపురం గ్రామ సర్పంచ్ దంతూరి యాదమ్మ కు టిబి ఫ్రీ డిక్లేర్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వై. ప్రేమలత, లింగరాజు పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక, మాందాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి విద్యా విహార్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలు



జగిత్యాలమీడియా టుడే -ప్రతినిధి, అక్టోబర్ 08

జగిత్యాల పట్టణ కేంద్రంలోని జాగృతి విద్యా విహార్ హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జంగిలి తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు జంగిలి రమ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకం

నేరేడుచర్ల, అక్టోబర్ 08. మీడియా టుడే :

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం నియమితమైంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఐదవ పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ, సహకార శాఖ జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 687 ప్రకారం మార్కెట్ కమిటీ నూతన చైర్‌పర్సన్‌గా రంగినేని స్పందన, వైస్ చైర్మన్‌గా మునగాల భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు, పశుసంపద మార్కెట్ల చట్టం--1966లోని సంబంధిత నిబంధనల ప్రకారం నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి రెండేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ పాలకవర్గం కొనసాగనుంది. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రంగినేని స్పందన చైర్‌పర్సన్.1. మునగాల భాస్కర్ రెడ్డి -- వైస్ చైర్మన్2. సూరోజు రవీంద్ర చారి -- సభ్యుడు3. పొతురాజు జ్యోతి -- సభ్యురాలు4. బుర్రి వెంకటయ్య - సభ్యుడు5. రామావత్ వస్యా -- సభ్యుడు6. ధనావత్ సైదులు -- సభ్యుడు7. ఉట్మూరి సైదులు -- సభ్యుడు8. కర్నం రామ నర్సయ్య -- సభ్యుడు9. పల్లె కాశయ్య -- సభ్యుడు10. గడ్డం ప్రియాంక -- సభ్యురాలు11. కత్తి శ్రీనివాస్ రెడ్డి -- సభ్యుడు12. పోల విశ్వనాథం -- సభ్యుడు 13. రెబ్బె రమేష్ -- సభ్యుడుఅధికారిక సభ్యులు:1. జిల్లా మార్కెటింగ్ అధికారి, సూర్యాపేట. 2. సహాయ వ్యవసాయ సంచాలకులు, హుజూర్‌నగర్.3. మున్సిపల్ చైర్మన్, నేరేడుచర్ల. నూతన పాలకవర్గంలో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌తో పాటు 12 మంది ఇతర సభ్యులు, ముగ్గురు అధికారిక సభ్యులకు స్థానం కల్పించారు. వ్యవసాయ, సహకార శాఖ ఏపీసీ అండ్ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్ పేరుతో ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నూతన పాలకవర్గ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్‌ను తెలంగాణ అసాధారణ గెజిట్‌లో ప్రచురించాలని ప్రభుత్వం ఆదేశించింది. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకానికి సహకరించిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయడం ప్రధాన లక్ష్యాలుగా నూతన పాలకవర్గం పనిచేయనుంది.

స్వరూప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు భోజనం



మార్కుక్ అక్టోబర్ 08 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్వరూప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అరటి పండ్లు, స్వీట్లు, భోజనం అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని చేబర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో స్వరూప శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు అరటి పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థుల పట్ల ఆప్యాయత చూపిస్తూ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించిన స్వరూప శ్రీనివాస్ రెడ్డి ల కు చేబర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

రామాలయం ఈఓగా శరత్ చంద్ర బాధ్యతల స్వీకరణ

హుజూర్‌నగర్, అక్టోబర్ 08. మీడియా టుడే :



శ్రామాలయం ఈఓగా పదేళ్లపాటు సేవలందించిన గుజ్జుల కొండారెడ్డి బదిలీపై కల్లేపల్లి ఈఓగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టీలు, ప్రధాన అర్చకులు, సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. అనంతరం హుజూర్‌నగర్ శ్రీ రామాలయం నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించనున్న మరింగంటి శరత్ చంద్రకు ఆలయ ట్రస్టీలు, ప్రధాన అర్చకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించి అయనను అభినందించారు. ఈ సందర్భంగా పాత ఈఓ గుజ్జుల కొండారెడ్డి నుంచి నూతన ఈఓ మరింగంటి శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు స్థానాచార్యులు ముడుంబ రామకృష్ణమా చార్యులు, ముండుంబ జగన్నాథ చార్యులు శ్రీనివాస చార్యులు అర్చకులు భాస్కరాచార్యులు మురళి కృష్ణమాచార్యులు బూరుగడ్డ ఈవో లక్ష్మణరావు మరియు లింగగిరి ఈవో కొండారెడ్డి సిబ్బంది మొదలగున పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్‌పై నిర్లక్ష్యం వీడాలి

రైతులకు న్యాయం చేయాలి - పినపాకలో ఎండుతున్న వరి

- చేతికొచ్చిన పంట చేజారిపోతుందని అన్నదాత ఆవేదన..

- పినపాక మండలంలో 8 గంటలకే పరిమితమైన త్రీ ఫేస్.. ఎండుతున్న వరి చెలు

పినపాక , అక్టోబర్ 08 (మీడియా టుడే):



ఆరుగాలం కష్టించి, అప్పులు చేసి, మందుల ధరలు భరించి చేతికి అంది వచ్చిందనుకున్న పంట నేడు కళ్లముందే ఎండిపోతుంటే ఆ రైతన్న గుండె పగులుతుంది. పినపాక లో నేడు అదే పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం వరి అత్యంత కీలకమైన చిరు పొట్ట దశలో ఉంది. ఈ 15 రోజులు వరికి ప్రాణం పోసి రైతుకు అన్నం పెట్టే రోజులు. గింజ తాలు కాకుండా గట్టిపడాలంటే పొలంలో నీరు నిలవాలి. కానీ పినపాక రైతుకు ఆ నీరు అందడం లేదు. కారణం.. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.ప్రభుత్వం పేరుకు 12 గంటల ఉచిత త్రీ ఫేస్ కరెంటు ఇస్తున్నట్లు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలవుతున్నది 8 గంటలే. అది కూడా లో వోల్టేజ్ తో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. భూగర్భంలో నీళ్లున్నా.. మోటార్లు తిప్పడానికి కరెంటు లేక రైతు నిస్సహాయంగా చూస్తున్నాడు. ప్రకృతి ఈ ఏడాది కరుణించి వర్షాలు ఇచ్చినా, కరెంట్ అధికారుల వైఫల్యంతో రైతు ఓడిపోయే పరిస్థితి వచ్చింది.ఈ ఏడాది పెట్టుబడి రెండింతలు అయింది. విత్తనం, ఎరువులు, పురుగు మందుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇప్పుడు నీరు పెట్టలేక పంట ఎండిపోతే ఆ అప్పు తీర్చలేక బతుకు భారంగా మారుతుంది. అన్నదాత ఇంట్లో పస్తులే మిగులుతాయి.

- పినపాక రైతాంగం ఒక్కటే కోరుతోంది..

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సార్.. మీరు రైతు బిడ్డ.. మా కష్టం మీకు తెలుసు. ఈ కష్టకాలంలో మమ్మల్ని ఆదుకోండి. మాకు శాశ్వతంగా వద్దు, ఈ చిరు పొట్ట దశ దాటే వరకు.. ఈ 15 రోజులు మాత్రం 18 గంటల కరెంటు వచ్చేలా అధికారులపై ఒత్తిడి తీసుకురండి. మీరు చొరవ తీసుకుంటేనే మా పంట నిలుస్తుంది, మా కుటుంబాలు నిలబడతాయి."అధికారులు వెంటనే స్పందించి, త్రీ ఫేస్ కరెంటును పూర్తి స్థాయిలో ఇవ్వకపోతే చేతికంది వచ్చిన వేల ఎకరాల వరి పంట నష్టపోవడం ఖాయం. ఇప్పటికైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జోక్యం చేసుకొని రైతు కన్నీళ్లు తుడవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలి

భైంసా అక్టోబర్ 09 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే భోంస్లే నారాయణ్ రావు పటేల్ గురువారం ఏఐసీసీ సెక్రటరీ, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి సచిన్ సావంత్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు విస్తృతంగా వివరించాలని చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక అనారోగ్యాన్ని అధిగమించాలి

10న వరల్డ్ మెంటల్ హెల్త్ డే- పముఖ సైకాలజిస్ట్ లక్ష్మీ తాళ్లూరి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : మానసిక అనారోగ్యాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడం కోసం కృషి చేస్తున్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ లక్ష్మీ తాళ్లూరిపేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 10న శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం లోని జెడ్పీ సమావేశం మందిరంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డేను నిర్వహిస్తున్నట్లుతెలిపారు. గురువారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ తాళ్లూరి మాట్లాడుతూ వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా వంద పోస్టర్లతో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, దీనిని మమత ఆసుపత్రికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ ఎస్.మంజుల ప్రారంభించనున్నారని తెలిపారు. ఇంకా కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రీజనల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్, ఖమ్మం రీజియన్ శ్రీరామోజు రమేష్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సతీష్ బాబు, జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఏ.శ్రీధర్, ప్రముఖ సైకాలజిస్ట్, సన్‌షైన్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టి.సృజన్ కుమార్, పిజి కాలేజీ ప్రిన్సిపాల్, సైకాలజీ యోగాథెరఫి డాక్టర్ టి.గోపి, సైకాలజిస్ట్ ఏ.నాగరాజు, ఎన్‌సిఎస్‌సి కో ఆర్డినేటర్, ఏపిఏఐ ఖమ్మం ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు హాజరు కానున్నట్లు తెలిపారు. సమాజంలో ఎన్నో అమానుష, అసాంఘిక సంఘటనలు జరగడానికి కారణం మానసికంగా ఆరోగ్యంగా లేకపోవడమన్నారు. విలువలతో కూడిన వ్యక్తులతో కలిసి పని చేయడం వల్ల చాలా విషయాలు నేర్చుకోవచ్చనన్నారు. విద్యార్థి దశ నుండే వారి మెదళ్లలో చదువుతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించడం చాలా అవసరమన్నారు. ఎన్నో రకైమెన మానసిక ఒత్తిళ్లు ఉదాహరణకు స్ట్రెస్, కోపం, ఎన్నో రకాల ఫోబియాలను అధిగమించడం ఈ కార్యకమం ముఖ్య ఉద్దేశమన్నారు. దీన్ని విజయువంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ కోఆర్డినేటర్ దాసరోజు శ్రీనివాస్, డాక్టర్ పవన్,డాక్టర్ రచన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



డా. శ్రీవాణి చౌదరికి సతీష్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

- ఉప్పల్ ప్రెస్ క్లబ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 08:

తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి జన్మదినం సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హెడ్, నేషనల్ సెక్రటరీ డా. దేవరకొండ సత్యనారాయణ (సతీష్) హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల కోసం డా. శ్రీవాణి చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మానవ హక్కుల పరిరక్షణలో ఆమె మరింత ముందుకు సాగుతూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సుదీర్ఘ ఆయుష్షు కలగాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు కూడా డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవా రంగంలో ఆమె చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు.

షోరూమ్‌ల చుట్టూ మీడియా సందడి

ప్రజా సమస్యలపై ప్రశ్నలెక్కడ

రూ.500 కోసం గంటల తరబడి ఎదురుచూపులు.. జర్నలిజం విలువలపై చర్చ

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం వద్దే మీడియా ప్రతినిధుల నిరీక్షణ

కవరేజీకి సమయం ఉంది.. ప్రజా సమస్యలకు సమయం లేదా?

విలేకరి విలువ పారితోషికంలో కాదు.. ప్రజల తరపున వేసే ప్రశ్నలో ఉంది









మీడియా టుడే, మేడ్చల్ బ్యూరో
సురేష్ ఇడపాక:

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారులను ప్రశ్నించడం, బాధితుల గొంతుకగా నిలవడం జర్నలిజం ప్రధాన బాధ్యత. అయితే ఉప్పల్‌లో బుధవారం జరిగిన ఓ షోరూమ్ ప్రారంభోత్సవం వద్ద కనిపించిన దృశ్యాలు జర్నలిజం విలువలపై మరోసారి ఆత్మపరిశీలన చేయాల్సిన పరిస్థితిని కల్పించాయి. షోరూమ్‌కు వచ్చే వారికంటే మీడియా ప్రతినిధులే ఎక్కువగా కనిపించే పరిస్థితి ఏర్పడింది. వివిధ పత్రికలు, వార్తా ఛానళ్లు, చిన్న మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానళ్లకు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దాదాపు 200 మంది వరకు మీడియా ప్రతినిధులు హాజరైనట్లు కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

రూ.500 కోసం గంటల నిరీక్షణ?

ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు కొందరు మీడియా ప్రతినిధులు కార్యక్రమం వద్దే వేచి ఉన్న పరిస్థితి కనిపించింది. కార్యక్రమం అనంతరం అందే రూ.500 కోసం ఎదురుచూస్తున్నారనే చర్చ కూడా అక్కడ వినిపించింది. ఒక కార్యక్రమాన్ని వార్తా విలువతో కవర్ చేయడం తప్పు కాదు. అయితే ఒక చిన్న మొత్తానికి గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి ఏర్పడితే జర్నలిజం విలువలపై ఆలోచించాల్సిన అవసరం ఉందా? అన్నదే అసలు ప్రశ్న. రూ.500 కోసం గంటల సమయం కేటాయించగలిగితే.. అదే సమయంలో ఒక ప్రజా సమస్యపై ఎందుకు ప్రశ్నించకూడదన్న చర్చ ఇప్పుడు అవసరం.

ప్రజా సమస్యలకు సమయం ఎప్పుడు?

రోడ్లు అధ్వానంగా ఉంటే ఎవరు ప్రశ్నిస్తున్నారు? తాగునీటి సమస్య ఉంటే ఎవరు అధికారులను నిలదీస్తున్నారు? ప్రభుత్వ పథకాలు అర్హులకు అందకపోతే ఎవరు వెలుగులోకి తెస్తున్నారు? అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడితే ఎవరు సమాధానం అడుగుతున్నారు? ఒక కార్యక్రమం కోసం వందల మంది చేరగలిగితే.. ఒక ప్రజా సమస్య కోసం వంద ప్రశ్నలు ఎందుకు వినిపించకూడదన్నది జర్నలిజం రంగంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అంశం.

పెద్ద మీడియా.. చిన్న మీడియా.. బాధ్యత ఒక్కటే

పెద్ద పత్రికలో పనిచేసినా, చిన్న పత్రికలో పనిచేసినా, వార్తా ఛానల్‌లో ఉన్నా, యూట్యూబ్ వేదికగా పనిచేస్తున్నా జర్నలిస్టు బాధ్యత మాత్రం ఒక్కటే. ప్రజల పక్షాన నిలబడటం, అన్యాయాన్ని ప్రశ్నించడం, అధికారులను జవాబుదారీ చేయడం, బాధితుల గొంతుకగా నిలవడం. పత్రిక పేరు పెద్దదైతే బాధ్యత పెద్దదవుతుంది. సంస్థ చిన్నదైతే బాధ్యత చిన్నది కాదు. విలేకరి విలువ జేబులో కాదు.. ప్రశ్నలో! మెడలో ప్రెస్‌కార్డు ఉండటం మాత్రమే జర్నలిజం కాదు. కార్యక్రమాలకు హాజరుకావడం మాత్రమే వార్తా బాధ్యత కాదు. ప్రజా సమస్యపై మొదటి ప్రశ్న వేసే ధైర్యం, సమాధానం వచ్చే వరకు విషయాన్ని కొనసాగించే పట్టుదల, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలనే నిబద్ధతే జర్నలిస్టు అసలైన విలువ. విలేకరి అంటే ఎవరు ఎంత ఇస్తారో చూసేవాడు కాదు.. ఎవరు సమాధానం చెప్పాలో అడిగేవాడు. మీడియా సంస్థలు కూడా ఆలోచించాలి జర్నలిజం విలువలను కాపాడాల్సిన బాధ్యత ఒక్క జర్నలిస్టుదే కాదు. మీడియా సంస్థలు, సంపాదకులు, జర్నలిస్టు సంఘాలు కూడా ఈ అంశంపై ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఉంది. వార్తా కవరేజీకి, వ్యక్తిగత ప్రయోజనాలకు మధ్య స్పష్టమైన గీత ఉండాలి. తమ సంస్థ పేరుతో పనిచేసే ప్రతినిధులు ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం కలిగిస్తున్నారో మీడియా యాజమాన్యాలు కూడా గమనించాలి. ప్రజల నమ్మకమే జర్నలిస్టుకు అసలైన సంపద ఒక జర్నలిస్టుకు డబ్బు కంటే విలువైనది ప్రజల నమ్మకం. ఒక పేదవాడు తన సమస్యను చెప్పేందుకు జర్నలిస్టు వద్దకు వచ్చినప్పుడు "ఇది నాకు ఉపయోగమా?" అని కాకుండా.. "ఈ సమస్యను ఎలా వెలుగులోకి తీసుకురావాలి?" అని ఆలోచించే జర్నలిస్టులే సమాజానికి అవసరం. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్న ప్రజలు, సమస్యలతో అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు, కనీస సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల సమస్యలు కూడా మీడియా దృష్టికి రావాలి. జర్నలిజం కార్యక్రమాల చుట్టూ కాదు.. ప్రజల సమస్యల చుట్టూ తిరగాలి షోరూమ్ ప్రారంభోత్సవాలు, వ్యాపార కార్యక్రమాలు కూడా వార్తల్లో భాగమే. వాటిని కవర్ చేయడంలో తప్పు లేదు. అయితే ఒక కార్యక్రమం వద్ద మీడియా ప్రతినిధుల సంఖ్య అసాధారణంగా పెరిగి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే.. అది మొత్తం మీడియా వ్యవస్థ ప్రతిష్ఠకు నష్టం కలిగించే అంశంగా మారుతుంది. ఎన్నో సంవత్సరాలుగా నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులపై కూడా ఇలాంటి ఘటనలు అపోహలు కలిగించే ప్రమాదం ఉంది. ప్రచారం కోసం కాదు.. ప్రజల కోసం. డబ్బు కోసం కాదు.. ధర్మం కోసం. పదవి కోసం కాదు.. ప్రశ్న కోసం. పేరు కోసం కాదు.. ప్రజా న్యాయం కోసం. జర్నలిజం ఒక ఉద్యోగం మాత్రమే కాదు.. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకగా నిలిచే బాధ్యత. చివరగా ఒక్క ప్రశ్న.. షోరూమ్‌ల చుట్టూ ఇంతటి మీడియా సందడి ఉంటే.. ప్రజా సమస్యల చుట్టూ అదే స్థాయిలో ప్రశ్నలు ఎప్పుడు వినిపిస్తాయి? ఈ ప్రశ్నకు అధికారులు లేదా ప్రభుత్వాలు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ముందుగా జర్నలిజం రంగంలో ఉన్న ప్రతి ఒక్కరూ తమను తాము ప్రశ్నించుకోవాలి. డబ్బు కోసం కాదు.. ప్రజల కోసం జర్నలిజం నిలబడాలి. కార్యక్రమాల కోసం కాదు.. ప్రజా సమస్యల కోసం కలాలు కదలాలి. అప్పుడే విలేకరి గౌరవం పెరుగుతుంది.. జర్నలిజం విలువ నిలుస్తుంది. ఇదే ఫైనల్ కాపీగా ఉపయోగించవచ్చు.

గజ్వేల్‌లో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం

150 మందికి వైద్య సేవలు.. ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ



గజ్వేల్ అక్టోబర్ 8 మీడియా టూ డే

గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో గురువారం కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ బేగంపేట హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సుమారు 150 మందికి వైద్య సేవలు అందించారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కౌశిక్ శ్రీధర్ డాక్టర్ ప్రణీత్ రోగులను పరీక్షించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచనల మేరకు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు కిడ్నీ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కిడ్నీ ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. శిబిరంలో మార్కెటింగ్ టీమ్ సభ్యులు షేక్ మొయిన్, కాశమైన సందీప్ కుమార్, ఉదయ్, సుధీర్‌తో పాటు నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

ఇబ్రహీంపట్నం సీడీపీవో వినీతాదేవి



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 8(మీడియా టుడే):

ప్రతి ఒక్కరూ పోషకాహార వైవిధ్యాన్ని పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులు సూచన మేరకు ఇబ్రహీంపట్నం ప్రాజెక్ట్ స్థాయిలో సీడీపీవో వినీతాదేవి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినీతాదేవి మాట్లాడుతూ పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. పూర్వ ప్రాథమిక విద్య, పీఎంఎంవీవై పథకం, ఆరోగ్యం, చిన్నారుల ఇమ్యునైజేషన్ టీకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ సంప్రదాయ, పోషక విలువలున్న వంటకాలను ప్రదర్శించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంరక్షణపై సూచనలు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం కార్యక్రమం ముగింపులో అందరితో కలిసి "పోషణ ప్రతిజ్ఞ" చేయించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డాక్టర్ ప్రత్యూష, మెప్మా ప్రియాంక, ఎమ్మార్పీ కార్యాలయ ఆర్ఐ మాధవి, ఏపీఎం సాంబశివుడు, మంచాల, యాచారం, ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చలో లోక్ భవన్ - ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

సూర్యాపేట, అక్టోబర్ 08. మీడియా టుడే :



ఓటర్ల సవరణ ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలు, అవకతవకలను నిరసిస్తూ, ప్రజల ఓటు హక్కును పరిరక్షించాలనే డిమాండ్‌తో ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్ భవన్ వరకు నిర్వహించిన "చలో లోక్ భవన్" నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి వెంకన్న నాయక్ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ముదిరెడ్డి రమణ, యాట ఉపేందర్ పాల్గొన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, పూర్తిగా పారదర్శకంగా ఓటర్ల సవరణ ప్రక్రియను నిర్వహించాలి. ఈ అంశంపై సమాధానం చెప్పాల్సిన సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి ప్రియాంక గాంధీ, ఇండియా కూటమి ఎంపీలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య.

సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

సేంద్రీయ రైతు నరేష్ రెడ్డి ఆదర్శం - ప్రతి రైతు సేంద్రీయ బాటలో నడవాలి

సాఫ్ట్‌వేర్ దంపతుల వ్యవసాయ దీక్షకు సంతోషం వ్యక్తం చేసిన కలెక్టర్ హైమావతి - క్షీరసాగర్ లో పర్యటన

గజ్వేల్ అక్టోబర్ 08 మీడియా టూ డే




సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని రైతు నరేష్ రెడ్డి రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పూర్తిగా సేంద్రీయ పద్ధతిలో చేస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. క్షీరసాగర్ గ్రామానికి చెందిన నరేష్ రెడ్డి దంపతులు ఇరువురు సాఫ్ట్వేర్ ఉద్యోగులు వారికి వ్యవసాయం మీద ఉన్న మక్కువతో పూర్తిగా సేంద్రియ పద్ధతిలో రెండున్నర ఎకరాలలో రకరకాల వడ్లు, పండ్ల కూరగాయలు పండించడం జరుగుతుందని ప్రతి వారం సెలవు రోజున కుటుంబం తో ఇక్కడికి వస్తారని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్న వివిధ పంటలను ప్రకృతి ఆధారిత ఎరువుల వినియోగాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం పరిరక్షణతో పాటు నాణ్యమైన, ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించేందుకు రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందిస్తుందని ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయ చెయ్యాలని తెలిపారు. రైతు నరేష్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడుతూ చాలా బాగా వ్యవసాయం చేస్తున్నారని, సేంద్రీయ వ్యవసాయం చెయ్యాలనే వారికి మీరొక ఆదర్శంగా నిలుస్తారని అభినందించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ స్థానిక సర్పంచ్ బాలరెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులు ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కావాలి

- చట్టసభల్లో తెలంగాణ ఉద్యమకారుల గొంతుక వినిపించాలి

- ఎమ్మెల్సీ స్థానాలు ఉద్యమకారులకు కేటాయించాలి

మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 8:



డిగ్రీ అర్హత కలిగిన ప్రతి తెలంగాణ ఉద్యమకారుడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉద్యమకారుల గొంతుక శాసనమండలిలో వినిపించాలంటే కుటుంబ సభ్యులు కూడా అర్హత మేరకు ఓటర్లుగా నమోదు కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగాలు కీలకమని, అయినా రాజకీయ పార్టీలు వారిని విస్మరిస్తున్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల్లోని ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా ఐక్యమై హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. వార్డు సభ్యుడి నుంచి పార్లమెంటు వరకు ఉద్యమకారులకు 20 శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎర్రవల్లిలో అమరవీరుల కాలనీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్ యాదవ్, జోగు అంజయ్య, దుగ్గని శ్యామల, ఆర్.కె. భూపాల్, మంజూష, భాను ప్రకాష్ రెడ్డి, శ్యామల చంద్రశేఖర్, పద్మ తదితరులు పాల్గొన్నారు

ప్రధానమంత్రి మోదీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఎమ్మెల్యే కవ్వంపల్లికి సత్యనారాయణకు లేదు

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను కవ్వంపల్లి గాలికి వదిలేసిండు.

ప్రధాని మోదీ గురించి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయి.

బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ తీవ్ర హెచ్చరిక!




మానకొండూరు(మీడియా టుడే)సెప్టెంబర్ 08.

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, అసలు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రధాని మోదీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ విమర్శించారు. గురువారం రోజున మానకొండూరు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ. మాట్లాడారు.. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ దేశాన్ని ఎక్కడ ఉంచిందో ప్రతి ఒక్కరికి తెలిసిందని, గడిచిన 12 ఏళ్లలో మోదీ హయాం జరిగిన అభివృద్ధి ఏంటో దేశ ప్రజలకు, ప్రపంచానికి కూడా గ్రహించిందన్నారు. దేశాభివృద్ధి – క దేశ సంపదను కొందరికే ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారన్న కవంపల్లి వ్యాఖ్యలు ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. మోదీ హయాంలో పారదర్శక టెండర్లు, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేయడంతో విదేశీ పెట్టుబడులు పెరిగి, కోట్లాది ఉపాధి అవకాశాలు సృష్టించబడుతున్నాయన్నారు. ముఖ్యంగా అదానీ, అంబానీలు భారతీయ వ్యాపారస్తులని, చట్ట ప్రకారం ఈ దేశంలో బిజినెస్ చేసుకునే హక్కు వారికి ఉందని స్పష్టం చేశారు. గతంలో కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ , డిజిటల్ ఇండియా సంస్కరణలు మోదీ సర్కార్ హయాంలోనే ఏర్పాటయ్యా యన్నారు.. దేశాన్ని గ్లోబల్ ఎకానమీలో టాప్-5లోకి తీసుకువచ్చిన ఘనత ప్రధానికే దక్కుతుందన్నారు. రామాలయ నిర్మాణంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి అజ్ఞానంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కేంద్ర ప్రభుత్వం కాకుండా స్వయం ప్రతిపత్తి కలిగిన 'శ్రీ అయోధ్య రామ మందిరం నిర్మాణ ట్రస్ట్' ద్వారానే అయోధ్య రామాలయ నిర్మాణ బాధ్యతలు నిర్వర్తించిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ దేశం గురించి, దేశ ప్రధానమంత్రి గురించి మాట్లాడే ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం సమస్యల కోసం కృషి చేస్తే మంచిదన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ కు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి నీ కళ్ళు తెరిచి చూడాలని , మానకొండూరు హెడ్ క్వార్టర్ మీదుగా వెళ్తున్న సుమారు రూ. 4500 కోట్ల కరీంనగర్-వరంగల్ నేషనల్ హైవే నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసింది కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే అనే విషయాన్ని తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకం కింద రోడ్లు, డ్రైన్లు ఇతర అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయనే విషయం తెలవకుండా కవ్వంపల్లి సత్యనారాయణ అజ్ఞానంతో , అహంకారంతో మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. దేశం, రాష్ట్రం సంగతి పక్కన పెడితే.. దమ్ముంటే నీ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగిన అభివృద్ధిని తాము చూపించడానికి సిద్ధమని, ఎమ్మెల్యే తేదీ, సమయం చెప్పాలని ఆయన సవాల్ చేశారు. స్వయంగా డాక్టరై ఉండి నియోజకవర్గానికి ఒక హాస్పిటల్ కూడా కట్టించలేని అసమర్థుడివని, ఎన్నికల సమయంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టిస్తానని మోసం చేసిన కవ్వంపల్లిని నియోజకవర్గ ప్రజలు నిలదీయాలని కోరారు. మానకొండూరులో ఎమ్మెల్యే కవ్వంపల్లి అనుచరులు, పీఏల రాజ్యమే నడుస్తోందని మండిపడ్డారు. ఒకరు ఇసుక దందా, ఇంకొకరు మట్టి దందా, పైరవీలు, పోస్టింగ్ ల కోసం పనిచేసేటోళ్లను ఎమ్మెల్యే పెట్టుకున్నారని ఆరోపించారు.

ఎమ్మెల్యే బాధలు భరించలేక, పైసలు నష్టపోయి ఒక మాజీ సర్పంచ్ ఇటీవల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద ఆత్మహత్యాయత్నం చేసుకుంటూ.. తన చావుకు ఎమ్మెల్యే, ఆయన పీఏనే కారణమని బహిరంగంగా చెప్పారు. దేశం గురించి, ప్రధాని గురించి మాట్లాడే ముందు కవ్వంపల్లి తన నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని, ఇకముందు జాగ్రత్తగా మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, గన్నేరువరం మండల అధ్యక్షులు, తిప్పర్తి నికేష్, మండల ప్రధాన కార్యదర్శి బాషబోయిన ప్రదీప్ యాదవ్, సీనియర్ నాయకులు సొన్నాకుల శ్రీనివాస్, జిల్లెల్ల రాజమౌళి, మండల ఉపాధ్యక్షులు మర్రి ఆంజనేయులు, మీసా రమణయ్య, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండ్ర సురేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, అరెపెల్లి సునంద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చేయూత

మాజీ మంత్రి కొండా సురేఖ




పాలడుగుల నాగరాజు, మీడియా టుడే న్యూస్, వరంగల్, అక్టోబర్ 08

పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో చేయూతనిస్తున్నాయని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ 37వ డివిజన్‌కు చెందిన తొమ్మిది మంది కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.9,01,044 విలువైన చెక్కులను ఎమ్మెల్యే కొండా సురేఖ,మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కూడా ఈ పథకాలను కొనసాగిస్తూ పేదింటి పెళ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌తో పాటు స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రామప్ప పరిరక్షణకు చైతన్య ర్యాలీ

ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును నిలిపివేయాలి : మానవ హక్కుల వేదిక



వెంకటాపురం, అక్టోబర్ 8 (మీడియా టుడే):

రామప్ప చెరువు, ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయ పరిరక్షణ కోసం ఓపెన్ కాస్ట్ బొగ్గు తవ్వకాలను వ్యతిరేకిస్తూ మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించనున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్.వి తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలంపేటలోని రామప్ప చెరువుకు సమీపంలో సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో ప్రతిపాదిత ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రామప్ప చెరువుకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ప్రాజెక్టు ఉండటంతో చెరువు భద్రతపై ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో జరిగే పేలుళ్ల కారణంగా భూగర్భ పొరల్లో మార్పులు, పగుళ్లు ఏర్పడితే రామప్ప చెరువు భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని దిలీప్ తెలిపారు. అదే విధంగా సుమారు 800 ఏళ్ల చరిత్ర కలిగిన యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం సుమారు 4 వేల ఎకరాల భూమి సేకరణ జరిగే అవకాశం ఉండటంతో పెద్ద సంఖ్యలో రైతులు, స్థానికులు తమ భూములను కోల్పోయి నిరాశ్రయులయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల జీవనాధారాలను కాపాడేందుకు ప్రభుత్వం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుపై పునరాలోచించాలని కోరారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10, 2026 శనివారం ఉదయం 8 గంటలకు జంగాలపల్లి క్రాస్ నుంచి వెంకటాపురం మండల కేంద్రం వరకు చైతన్య ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ ప్రేమికులు, రైతులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది.

ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా గుర్తింపు పొందిన రాయికల్ వాసి

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 8:



రాయికల్ పట్టణానికి చెందిన డా. బొద్దుల రాజేందర్ కు ప్రపంచ టాప్ 2శాతం శాస్త్రవేత్తల జాబితాలో చోటు లబించింది. హైదరాబాద్ వోక్సెన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ గా రాజేందర్ విధులు నిర్వహిస్తున్నారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విడుదల చేసిన ప్రపంచంలోని టాప్ 2శాతం శాస్త్రవేత్తల జాబితాలో 2026 సంవత్సరానికి ఆయన స్థానం సంపాదించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విడుదల చేసిన వివరాల ప్రకారం డా. రాజేందర్ ఇంజినీరింగ్ మరియు వ్యూహాత్మక సాంకేతికతలు ప్రధాన విభాగంలోని ఎనర్జీ ఉపవిభాగంలో ప్రపంచవ్యాప్తంగా 6,616వ ర్యాంక్ సాధించారు. రాజేందర్ పరిశోధనలు ప్రధానంగా మెటీరియల్స్ సైన్స్, క్లీన్ ఎనర్జీ, బయోమాస్ వాలరైజేషన్, ఎనర్జీ స్టోరేజ్, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర సాంకేతికతలు వంటి రంగాలపై కేంద్రీకృతమై ఉన్నాయి. ఆయన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో శాస్త్రీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా గుర్తింపు పొందడంతో రాజేందర్ అంతర్జాతీయ పరిశోధనా రంగంలో తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారు. ఈ గుర్తింపు ఆయన స్వస్థలమైన రాయికల్‌తో పాటు వోక్సెన్ యూనివర్సిటీకి కూడా గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పట్టణ ప్రజలు రాజేందర్ ను అభినందించారు.

సన్మానం

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 8:



రాయికల్ పట్టణంలో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) మండల అధ్యక్షునిగా ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి ఎన్నికైనందుకు శివాజీ గోనేకాపు రెడ్డి సంఘం, సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల రంగంలో నూతన ఒరవడులు సృష్టించాలని, మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లాల సుధాకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, బోడుగం నరేందర్ రెడ్డి, బేతి సత్యం రెడ్డి, పటేల్ శివ రెడ్డి, బోడుగం తిరుపతి రెడ్డి, కొయ్యడి జైపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రాము రెడ్డి రంజిత్ రెడ్డి, గంగారెడ్డి, పాతురీ సురేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివరామకృష్ణ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 8:





రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సేవా సంఘం కమిటీని గురువారం గ్రామ పెద్దల సమక్షంలో ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా వెలుమల ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రొట్టె శ్రీనివాస్, కార్యదర్శిగా ఎల్లాల రమేష్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా చౌదరపు గంగాధర్, కోశాధికారిగా సిరికొండ రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాధా ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొప్పెల మహిపతి రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

పంట పొలాల పరిశీలన

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 8:



రాయికల్ మండలం ఆలూరు గ్రామంలోని పంట పొలాలు, కూరగాయలు, మామిడి తోటలను గురువారం పొలాస శాస్త్రవేత్తలు పరిశీలించారు. వరిలో అగ్గి తెగుల గురించి వివరించి టేబుకోనాజోలు ట్రైప్లాక్సిస్ట్రోబిన్ 80గ్రా ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. కూరగాయలు, మిర్చీలో కొమ్మవిరుపు తెగుల నివారణకు అజాక్సిస్ట్రోబిన్ డైఫెనకోనాజోలు 200మిలి త్రిప్స్ నివారణకు సైయంట్రానిలిప్రోలు 300మిలి ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. వాతావరణం ఎండ మంచు వలన వచ్చే సమస్యలు ముందు జాగ్రత్తలు కీటక శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి వివరించారు. మామిడిలో తేనెమంచు కారకాలకు నివారణకు ముందస్తు చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లాల స్వామి, పిఏసిఎస్ చైర్మన్ దీటి రాజారెడ్డి, రైతులు మెక్కొండ రాంరెడ్డి, ఎలిపెద్ది రాజు, నల్లాల తిరుపతి, సతీష్, మల్లారెడ్డి, పెద్ద మాదన్న, గంగవ్వ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11 నుండి గద్వాలలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 08)




గద్వాల పట్టణంలోని రాజ వీధిలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 11 నుండి 20 వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరు బిల కంటి రాము, ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీనివాసులు, కోశాధికారి పత్తి రత్నాకర్, సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన బుక్ లెట్ ను ఆర్యవైశ్య సంఘం నాయకులు విడుదల చేశారు. ఈనెల 11న శ్రీమూకాంబికా దేవి అలంకారం, 12న తిరుప్పావై ఆండాలు దేవి, 13న శైలపుత్రీ దేవి, 14న చంద్రగంటాదేవి, 15న లింగ దారి శక్తి దేవి, 16వ ధనలక్ష్మి దేవి, 17న సరస్వతీదేవి, 18న శృంఖలా దేవి, 19న దుర్గాదేవి, 20న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి నిజరూప దర్శనం లో భక్తులకు కనువిందు చేస్తారని తెలిపారు. అదేవిధంగా శుక్రవారం రోజు కోట్లాది రూపాయలతో ధనలక్ష్మి దేవి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందన్నారు ఈ సందర్భంగా ప్రతిరోజు కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మత్తులో డ్రైవింగ్ చేస్తే.. జైలుకే!

- ట్రాఫిక్ సిఐ సతీష్ - డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు కీలక తీర్పు

ఏడుగురికి ట్రాఫిక్ డ్యూటీ.. ఒకరికి జైలు

చేవెళ్ల, అక్టోబరు 8 (మీడియా టుడే)



మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సతీష్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కఠినంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సోమవారం నుంచి గురువారం వరకు నిర్వహించిన తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌కు సంబంధించి 32 కేసులు పరిష్కరించినట్లు ఇన్‌స్పెక్టర్ సతీష్ వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు ఏడుగురికి ట్రాఫిక్ డ్యూటీ విధించగా.. ఒకరికి జైలు శిక్ష పడినట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు వాహనంలో ఉన్నవారు, ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని సతీష్ హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానాతో పాటు కోర్టు ఆదేశాల మేరకు జైలు శిక్ష, ఇతర శిక్షలు పడే అవకాశం ఉందన్నారు.మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపొద్దని.. మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టొద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు

కామ్రేడ్ చెర్క జగన్నాధం ఆశయ సాధనకు పునరంకితమవుదాం : సిపిఎం



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 08

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ చెర్క జగన్నాధం ఆశయాలను సాదించేందుకు నిరంతరం కృషి చేస్తూ ఆయన ఆశయ సాధనకు పునరంకితం అవుదామని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. గురువారం రోజు చెర్క జగన్నాధం 29 వ వర్ధంతి సందర్భంగా గోకారం గ్రామంలో, వలిగొండ మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెర్క జగన్నాధం చిన్నతనంలోనే వామపక్ష భావాలకు ఆకర్షితుడై యువజన సంఘం నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి సిపిఎం పార్టీ నాయకుడిగా నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ గ్రామ సర్పంచ్ గా ఎదుగడాన్ని చూసి ఓర్చుకొని స్వార్థపర శక్తులు అభివృద్ధి వ్యతిరేకులు నక్సలైట్లతో చేతులు కలిపి వలిగొండ మండల కేంద్రంలో మధ్యాహ్నం పూట దారుణంగా హత్య చేయించారని అన్నారు. జగన్నాధాన్ని చంపినంత మాత్రాన సిపిఎం వెనక్కి పోలేదని మరింత ముందుకు పోతూ ప్రజలకు అంటిపెట్టుకొని అనేక ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. జగన్నాధం స్ఫూర్తితో ఆయన ఆశయ సాధనకు పోరాటాలను నిర్వహిస్తూ మరింత ముందుకు సాగుతామని జగన్నాధం కోరుకున్న దోపిడీ పీడనలేని వ్యవస్థను తీసుకురావడం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు జగన్నాధం ఆశయ మార్గంలో మండల వ్యాప్తంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, గోకారం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, సహాయ కార్యదర్శి నానంచర్ల రమేష్, నాయకులు పబ్బు నారాయణ, చెర్క వెంకటేశం, పబ్బు యాదగిరి, నారి రామస్వామి, కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, మద్దెల మారయ్య, వేముల నాగరాజు, ధ్యానబోయిన యాదగిరి, చేగూరి నగేష్, రాపోతు వెంకులు, రావుల ఈశ్వరయ్య, గుర్రం సత్తిరెడ్డి, మైసోళ్ళ నరేందర్, చెర్క బాలరాజు, ఎడవెల్లి రాములు, నారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై ఉక్కుపాదం.. ప్రజల భద్రతకు పటిష్ట పోలీసింగ్

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు.. బాధితులకు సత్వర న్యాయం

బీట్, పెట్రోలింగ్ బలోపేతం.. ప్రజలకు కనిపించేలా విజిబుల్ పోలీసింగ్

దేవి నవరాత్రులకు పటిష్ట భద్రత.. సైబర్, రోడ్డు ప్రమాదాలపై విస్తృత అవగాహన

గంజాయి, మట్కా, జూదం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు

మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అధికారులకు కీలక ఆదేశాలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 08)

జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, జిల్లాలో నేరాల నియంత్రణ,కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, బీట్ సిస్టమ్, పెట్రోలింగ్, జబ్బుచీ, ట్రాఫిక్ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా, బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు దర్యాప్తులో జాప్యం, విధుల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.నేరం జరిగిన తర్వాత స్పందించడమే కాకుండా.. నేరం జరగకుండా ముందే అడ్డుకోవడమే లక్ష్యంగా పోలీసింగ్ ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి గ్రామం, కాలనీలో బీట్ సిస్టమ్‌ను మరింత పటిష్టం చేసి స్థానిక సమస్యలు, అనుమా నాస్పద వ్యక్తుల కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. బీట్ సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని ఆదేశించారు.జబ్బుచీ పనితీరుపై సమీక్షిస్తూ పోలీస్ స్టేషన్లలో ఎలాంటి పనులు పెండింగ్‌లో ఉండకూడదని, కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ దర్యాప్తును మరింత వేగవంతం చేయాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించి, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేసి బాధితులకు అందించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై గ్రామస్థాయి వరకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా గంజాయి, మట్కా, జూదం, ఇసుక అక్రమ రవాణా, ్రణూ రైస్ అక్రమ తరలింపు వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రానున్న దేవి నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి మండపం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, మండపాలు, నిమజ్జన కార్యక్రమాలు, ట్రాఫిక్, ప్రజల రాకపోకలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. సంబంధిత శాఖలు, మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు .మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ చైల్డ్ అండ్ ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని,యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ గద్వాల వై. మొగిలయ్య, సీఐలు, ఎస్సైలు, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు

ఎల్లమ్మ చెరువు లింక్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు వేగవంతం

లేక్ వ్యూ బార్ -- హెచ్ఎంటీ శాతవాహన నగర్ మధ్య కొత్త రహదారిపై అధికారులతో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలన

కూకట్ పల్లి, అక్టోబర్ 08 (జీడియా టుడే ప్రతినిధి):

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఎల్లమ్మ చెరువు వద్ద ఉన్న మట్టి రోడ్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. నవోదయ కాలనీలోని లేక్ వ్యూ బార్ నుంచి హెచ్ఎంటీ శాతవాహన నగర్‌ను అనుసంధానించే లింక్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన అంశంపై పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హైడ్రా, సిఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఎల్లమ్మ చెరువు వద్ద సరైన రహదారి లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గుంతలతో నిండిన మట్టి రహదారి కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, వాహనదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని నూతన లింక్ రోడ్డు ఏర్పాటుకు అవసరమైన చర్యలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ అధికారులు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ లింక్ రోడ్డు అందుబాటులోకి వస్తే నవోదయ కాలనీ, హెచ్ఎంటీ శాతవాహన నగర్‌తో పాటు పరిసర కాలనీల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణ సమయం, ఇంధన వ్యయం కూడా ఆదా అవుతాయని పేర్కొన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని గాంధీ తెలిపారు. అవసరమైన చోట కొత్త లింక్ రోడ్లు, రోడ్ల విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్ రహిత వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని ప్రత్యామ్నాయ



రహదారులను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో హైడ్రా అధికారులు ఎస్పీ ఆనంద్, ఏసీపీ తిరుమల్, సీఐ ముజఫర్, ఇరిగేషన్ సీఈ దేవేందర్ రెడ్డి, డీఈ అర్చన, సిఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు శ్రీకాంతిని, ఏఈ యుగేందర్, డబ్ల్యూఐ రవి, టౌన్ ప్లానింగ్ టీపీఎస్ మచ్చేందర్, నాయకులు జిల్లా గణేష్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అక్తర్, పోతుల రాజేందర్, ఎండి ఇబ్రహీం, కాశీనాథ్ యాదవ్, మజర్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరసాగర్ లో భూ-భారతి పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆరా

రోజుకు 40 ఎకరాలు పూర్తి చేయాలని ఆదేశం - భూ వివాదాలకు శాశ్వత చెక్ పెట్టేందుకే రీ-సర్వే: కలెక్టర్ హైమావతి

రోవర్స్ తో అధునాతన సర్వే - హద్దులు సర్వే నంబర్ల గందరగోళానికి తెర రైతుల సహకారం తప్పనిసరి

రీ-సర్వేలో పారపాట్లకు తావులేదు - రికార్డులతో సరిపోల్చి పారదర్శకంగా నమోదు చేయాలి

గజ్వేల్ అక్టోబర్ 08మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీర సాగర్ గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూదేశానికి స్వాతంత్రపు పూర్వం చేసిన భూముల సర్వే మళ్ళీ ఇప్పుడు భూముల సర్వే చేయడం జరుగుతుందని పెరిగిన జనాభా ఆధారంగా భూ సమస్యలు ఎక్కువ మొత్తంలో పెరిగాయని దీనికి శాశ్వత పరిష్కారం అందించడం కోసం ప్రభుత్వం భూ-భారతి రీ-సర్వే చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ విస్తీర్ణం ఎంత ఇప్పటి వరకు ఎంత సర్వే జరిగిందనే విషయాలను అధికారులతో ఆరా తీశారు. సర్వే లైసెన్స్ సర్వేయర్ ఇద్దరు కలిసి అధునాతన సాంకేతిక 2 రోవర్స్ తో భూమూల రీ-సర్వే చేయడం జరుగుతుందని రోజు రోజుకు 30 నుండి 35 ఎకరాలు చేస్తున్నామని అధికారులు కలెక్టర్ కి తెలిపారు.రీ-సర్వే లో వేగం పెంచాలని ఉదయం 8 గంటలకు మొదలు పెట్టీ రోజు 40 ఎకరాల పైన సర్వే చేసేలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.భూ రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా ఖచ్చితత్వంతో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వే సమయంలో భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు, హద్దులు, పట్టా వివరాలు తదితర అంశాలను సంబంధిత రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని తెలిపారు.సర్వే లో ప్రతిదీ రెవెన్యూ రికార్డు లో పొందుపరచాలని తహసీల్దార్ ను ఆదేశించారు.భూ భారతి రీ-సర్వే కి రైతులు సహకరించాలని దీని ద్వారా హద్దులు సర్వే నెంబర్ బై నంబర్ ల సమస్య తలెత్తకుండా పగడ్బందిగా నిర్దేశించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్, స్థానిక సర్పంచ్ బాలరెడ్డి, ప్రజా ప్రతినిధులు,సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాలు అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీచేయనైనది.

పల్లె బాట కాదు పొలాల బాట పట్టండి అయ్యా మంత్రి



చిగురుమామిడి మండల రిపోర్టర్:
మీడియా టుడే , అక్టోబర్ 08

చిగురు మామిడి మండల కేంద్రంలో, భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ బేతి రాజు రెడ్డి హాజరై ధర్నా కార్యక్రమం లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో గద్దెనెక్కి ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇస్తానని మభ్యపెట్టి గద్దెనెక్కిన తర్వాత 24 గంటలు కరెంటు కాదు కదా ,కనీసం ఐదు గంటలు కూడా నాణ్యమైన కరెంటు ఇవ్వడం లేదు అని ధ్వజమెత్తారు ,అంజయ్య మాట్లాడుతూ ఆ రోజుల్లో కేసీఆర్ ముందే చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లైన్లో నిలబడే పరిస్థితి వస్తుందని చెప్పినారు అదే విధంగా డిఎపి బస్తా యూరియా బస్తా వేరే అన్ని రకాల ఎరువుల కొరకు క్యూ లైన్ లో నిలబడి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ,గత పది సంవత్సరాలు ఏ ఒక్క గంట అయినా కరెంటు ఆపలేదు, ప్రస్తుత గవర్నమెంటు మాత్రం ఏలీనొ ప్రభావం ఉన్నదని తెలిసినప్పటికిని, కరెంటు ఉత్పత్తికి సరైన నిలుపలు సమకూర్చకుండా రైతులను నడ్డి విరుస్తున్నారు ,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తగిన గుణపాఠం రైతులు చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓంటల కిషన్ రెడ్డి ,ఉపాధ్యక్షులు పెసర రాజేశం, సన్నిల వెంకటేశం, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాష ,మాజీ మండలాధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి ,ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి, వార్డ్ మెంబర్స్ యల్ల జనార్దన్ రెడ్డి,ముసుకుల కృష్ణారెడ్డి, మేకల బొందయ్య ,మూసాపూర్ శీను ,మాజీ ఎంపిటిసి కత్తుల రమేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి ,నాగేల్లి రాజిరెడ్డి, శ్యాంకుర సంపత్ రెడ్డి ,కాశ బోయిన రాజు, పరిపాటి రవీందర్ రెడ్డి ,నాయకులు మహంకాళి కొమురయ్య ,ముసుకుల సుధాకర్ రెడ్డి ,దోసపాటి కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి ,సాగర్ రెడ్డి, సందబోయిన వెంకన్న ,పెసరిమొగిలి, ఆకుల శ్రీనివాస్ ,యూత్ నాయకులు తాటికొండ సందీప్ రెడ్డి, రమేష్ ,నిలిగొండ దశరథం ,శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.